ఆదివారం
15•12•2019
కరీంనగర్
• వెల. రూ. 8.00
• సంపుటి 9 • సంచిక 170
• పేజీలు : 14 + 16 + 32 పేజీల ఆదివారం అనుబంధం

# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం • మన పత్రిక

PUBLISHED FROM KARIMNAGAR I HYDERABAD I WARANGAL I KHAMMAM I NALGONDA I MAHABUBNAGAR I NIZAMABAD

WWW. NTNEWS.COM
/NTDAILYONLINE




# భగ్గుమన్న బెంగాల్

## పౌరచట్టానికి వ్యతిరేకంగా చెలరేగిన హింస
## ముర్షీదాబాద్‌లో ఐదు రైళ్లు దగ్ధం

**రాష్ట్రవ్యాప్తంగా పలు రైల్వేస్టేషన్లలో విధ్వంసం • అనేక బస్సులు నిప్పు**

**బెంగాల్‌కు వెళ్లే రెండు రైళ్లను రద్దు చేసిన దక్షిణ మధ్య రైల్వే**

సద్దుమణుగుతున్న ఈశాన్య రాష్ట్రాలు

అసోంలో రేపటివరకు ఇంటర్నెట్ బంద్

ఢిల్లీలో కొనసాగుతున్న నిరసనలు

చట్టంపై సుప్రీంకోర్టుకు అసదుద్దీన్

**కోల్‌కతా/గువాహటి/న్యూఢిల్లీ, డిసెంబర్ 14:**

పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా బెంగాల్ భగ్గుమన్నది. నిరసనకారులు భారీస్థాయిలో హింసకు పాల్పడ్డారు. శనివారం ముర్షీదాబాద్‌లో ఐదు రైళ్లకు నిప్పుపెట్టారు. రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల బస్సులు, బస్టాండులు, రైళ్లు, రైల్వేస్టేషన్లు, ట్రాక్‌లు, ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులు ధ్వంసమయ్యాయి. పదుల కోట్ల రూపాయల విలువైన సామగ్రి ధ్వంసమైందని, కోట్లు విలువైన సొత్తును ఆందోళనకారులు లూటీ చేశారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. దీంతో ఆందోళనకారులు సంయమనం పాటించాలని సీఎం మమతాబెనర్జీ విజ్ఞప్తి చేశారు. హింస ఇలాగే కొనసాగితే రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాల్సి వస్తుందని బీజేపీ వ్యాఖ్యానించింది. ఈ పరిణామాల నేపథ్యంలో ఆగ్నేయ రైల్వే దాదాపు 80 రైళ్లను రద్దు చేసింది. పశ్చిమ బెంగాల్‌కు వెళ్లే రెండు రైళ్లను రద్దు చేస్తున్నట్టు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. మరోవైపు క్యాబ్‌పై నాలుగురోజులుగా రగిలిపోతున్న ఈశాన్య రాష్ట్రాల్లో పరిస్థితి క్రమంగా సద్దుమణుగుతున్నది. దీంతో శుక్రవారం పలుచోట్ల కర్ఫ్యూను సడలించారు. అసోంలో ఇంటర్నెట్ సేవలపై బుధవారం నుంచి నిషేధం కొనసాగుతుండగా, మరో 48 గంటలు పొడిగిస్తున్నట్టు అధికారులు ప్రకటించారు. ఢిల్లీలో నిరసనలు కొనసాగుతున్నాయి. ఢిల్లీలోని జామియా వర్సిటీకి జనవరి 5వ తేదీ వరకు సెలవులు ప్రకటించారు. మరోవైపు పౌరసత్వ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

**రణరంగంగా మారిన బెంగాల్**

పౌరసత్వ సవరణ చట్ట వ్యతిరేక ఆందోళనలు, హింసతో హోరెత్తుతున్న పశ్చిమబెంగాల్‌లో రెండోరోజు విధ్వంసం తారస్థాయికి చేరింది. రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా ముర్షీదాబాద్, హౌరా జిల్లాల్లో నిరసనకారులు రెచ్చిపోయారు. ముర్షీదాబాద్ జిల్లాలోని కృష్ణాపూర్ రైల్వేస్టేషన్‌లోకి వేల మంది ఆందోళనకారులు చొచ్చుకెళ్లారు. ట్రాక్‌లపై నిలిపి ఉంచిన ఐదు ఖాళీ రైళ్లకు నిప్పుపెట్టారు. దీంతో అవన్నీ బుగ్గి అయ్యాయి. రైల్వేస్టేషన్‌ను ధ్వంసం చేశారు. లాల్‌గోలా రైల్వేస్టేషన్‌లో పట్టాలను తొలిగించారు. సుజ్నిపరా రైల్వేస్టేషన్‌ను ధ్వంసం చేశారు. మాల్దా జిల్లాలోని హరిచంద్రాపూర్ స్టేషన్‌లో రైల్వేట్రాక్‌లకు నిప్పుపెట్టారు. హౌరా జిల్లాలోని సాంక్రెయిల్ రైల్వేస్టేషన్ సైతం దాడికి గురైంది. టికెట్ కౌంటర్‌కు నిప్పుపెట్టారు. సిగ్నలింగ్ వ్యవస్థను ధ్వంసంచేశారు. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది వారిని నిలువరించేందుకు ప్రయత్నించారని, అయితే వారిపైనా నిరసనకారులు దాడిచేశారని అధికారులు చెప్పారు. ఇదే జిల్లాలోని బగ్‌బన్ స్టేషన్ ఎదుట భారీ ఎత్తున నిరసన తెలిపారు. రోడ్లను దిగ్బంధించి, సమీపంలోని దుకాణాలకు నిప్పుపెట్టారు. సీల్దా-హస్నాబాద్ సెక్షన్ పరిధిలోని షోండలియా, కాక్రా మీర్జాపూర్ స్టేషన్లలో ఆందోళనకారులు ఉదయం ఆరుగంటల

మిగతా 5వ పేజీలో



పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా శనివారం పశ్చిమ బెంగాల్‌లోని హౌరాలో నిరసనకారుల ఆగ్రహానికి దహనమవుతున్న బస్సులు



ఆందోళనకారులపైకి బాష్పవాయు గోళాలు ప్రయోగిస్తున్న పోలీసు

**రాజకీయ మంటలు**

- సంయమనం పాటించాలన్న బెంగాల్ సీఎం మమత
- రాష్ట్రంలో పరిస్థితులపై గవర్నర్ జగ్‌దీప్ ధన్‌కర్ ఆందోళన
- హింస కొనసాగితే రాష్ట్రపతి పాలన తప్పదన్న బెంగాల్ బీజేపీ



శనివారం నల్లగొండ జిల్లా కోదండాపురం మిషన్ భగీరథ ప్లాంటును పరిశీలిస్తున్న హడ్కో సీఎండీ రవికాంత్

• మిషన్‌భగీరథ

# తెలంగాణకు జీవామృతం

**నల్లగొండ జిల్లాకు ఫ్లోరైడ్ పీడ శాశ్వతంగా విరగడ**

- మినరల్ వాటర్ కంటే స్వచ్ఛమైన నీరందించడం అద్భుతం
- ఈ బృహత్ పథకానికి రుణమిచ్చినందుకు సంతోషిస్తున్నాం
- మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో అద్భుత పథకాలు
- హడ్కో సీఎండీ రవికాంత్ ప్రశంసల జల్లు

**పెద్దఅడిశర్లపల్లి/హైదరాబాద్, నమస్తే తెలంగాణ:**

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'మిషన్ భగీరథ'తో నేరుగా ప్రతి ఇంటికీ మినరల్ వాటర్ కంటే స్వచ్ఛమైన నీటిని అందజేయడం ప్రశసంనీయమని, ఇది తెలంగాణ ప్రజలకు దేవుడిచ్చిన జీవామృతమని హడ్కో (హౌసింగ్, అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) సీఎండీ మెదిరి రవికాంత్ అన్నారు. ప్రతి ఒక్కరి తాగునీటి సమస్యలను పరిష్కరిస్తున్న 'భగీరథ'కు హడ్కో తరపున రూ.4,750 కోట్ల ఆర్థికసాయం చేసినందుకు సంతృప్తిగా ఉన్నదని తెలిపారు. 'భగీరథ' పథకంలో భాగంగా నల్లగొండ జిల్లా పెద్దఅడిశర్లపల్లి సమీపంలోని కోదండాపురం వద్ద ఏఎమ్మార్పీ ప్రధాన కాల్వపై నిర్మించిన ఇన్‌టేక్‌వెల్, నీటిశుద్ధి కేంద్రంతోపాటు ఫ్లోరైడ్ పీడిత గ్రామమైన పోతిరెడ్డిపల్లిలో ఇంటింటికీ ఏర్పాటుచేసిన నల్లాలను శనివారం ఆయన పరిశీలించారు. 'భగీరథ' నీళ్లు వస్తున్నాయా అని గ్రామస్థులను ఆరాతీయడంతో.. రోజు విడిచి రోజు నీళ్లు వస్తున్నాయని వారు చెప్పారు. అనంతరం రవికాంత్ మాట్లాడుతూ.. 'భగీరథ'తో నల్లగొండ జిల్లా ప్రజలకు ఫ్లోరైడ్ పీడ శాశ్వతంగా విరగడయ్యిందని, ఇందుకు కృషిచేసిన

మిగతా 2వ పేజీలో

- ఆపద ముంచుకొస్తే.. ఆదుకొంటున్న డయల్ 100
- ఏడాదిలో 11 వేల మంది మహిళలకు పోలీసు సేవలు
- మొత్తంగా దాదాపు 2 లక్షల మందికి అందిన సహాయం
- సురక్షితంగా భావిస్తున్న మహిళలు
- తప్పుడు సమాచారమిస్తే చర్యలు: రాచకొండ సీపీ భగవత్



మల్కాజిగిరిలో రోడ్డు ప్రమాదానికి గురైన మహిళకు ప్రాథమిక చికిత్సచేస్తున్న పోలీస్ (ఫైల్)

# డర్‌నా మనా హై!

**హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ:**

అర్ధరాత్రి 2 గంటల సమయం.. పోలీస్ కంట్రోల్‌రూం.. డయల్ 100 కు కాల్ వచ్చింది. 'సార్.. మేం ఇద్దరం మహిళలం డ్రైవర్‌తో కలిసి శంషాబాద్ విమానాశ్రయం వెళ్తున్నాం. ఓఆర్ఆర్ ఎగ్జిట్ దగ్గర మా కారు టైర్ పంక్చర్ అయింది. చీకటిగా ఉన్నది. భయమేస్తున్నది. కొద్దిగా సహాయం చేయరా' అని ఓ మహిళ ఆర్ద్రంగా కోరింది. సరిగ్గా ఆరు నిమిషాల వ్యవధిలో ఆదిబట్ల పోలీస్ పెట్రోలింగ్ అధికారులు అక్కడికి చేరుకున్నారు. పరిస్థితిని గమనించారు. తమకు తెలిసిన పంక్చర్ చేసే అతణ్ణి పిలిపించి టైర్ బాగుచేయించారు. ఆ మహిళల్లో ఆనందానికి అవధులు లేవు. అనుకున్న సమయానికి గమ్యస్థానానికి చేరుకున్నారు. డయల్ 100 ప్రజలకు అందిస్తున్న సేవలకు ఒక ఉదాహరణ ఇది. ఎలాంటి ఆపదలో ఉన్నా ఒక్క కాల్‌చేస్తే చాలు.. వీలైనంత వేగంగా ఘటనాస్థలికి చేరుకొని సహాయమందించడంలో తెలంగాణ పోలీసులు ముందుంటున్నారు. తమ పరిధిలో ఎలాంటి సహాయాన్నైనా వెనుకాడకుండా అందించి 'పీపుల్స్ ఫ్రెండ్లీ' అన్న మాటకు పర్యాయపదంగా నిలుస్తున్నారు. ఏ సమయంలోనైనా.. ఎక్కడికైనా.. 24 గంటలు అందుబాటులో ఉంటూ సాయం చేయండంటూ పిలిస్తేచాలు వెంటనే కదిలి ప్రజల ఆర్తిని తీరుస్తున్నారు. ఇప్పుడు ఎవరూ భయపడాల్సిన పనిలేదు. ఒకే ఒక్క కాల్

మిగతా 2వ పేజీలో

# ఆదర్శంగా హెల్త్‌ప్రొఫైల్

**త్వరలో రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి ఆరోగ్య వివరాల సేకరణ**

- మిషన్ భగీరథతో ఆరోగ్య తెలంగాణ సాకారం
- సీఎం కేసీఆర్ నేతృత్వంలో ప్రజారోగ్యానికి ప్రాధాన్యం
- సామాజిక అంశాలపై కూడా వైద్యులు దృష్టి పెట్టాలి
- ఐడీఏ సదస్సులో ఆరోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్




శనివారం హైదరాబాద్‌లో జరిగిన ఐడీఏ సదస్సులో మాట్లాడుతున్న రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్. చిత్రంలో రైతు సమన్వయ సమితి చైర్మన్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కాళోజీ వైద్య వర్సిటీ వీసీ డాక్టర్ కరుణాకర్‌రెడ్డి, ఐడీఏ ప్రతినిధులు డాక్టర్ ఎన్ జగదీశ్వర్‌రావు, డాక్టర్ కరుణాకర్, త్రినాథ్‌రెడ్డి తదితరులు కూడా ఉన్నారు.

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:**

స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు నాయకత్వంలో ప్రజారోగ్యానికి ప్రాధాన్యం ఇచ్చే కార్యక్రమాలను అమలుచేస్తున్నామని, త్వరలో నిర్వహించే హెల్త్ ప్రొఫైల్ దేశానికి మరో ఆదర్శం కానున్నదని వైద్యారోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్ చెప్పారు. ఆరోగ్య సాధన, విజ్ఞానంతోనే బంగారు తెలంగాణ సాధ్యమన్నారు. ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ హైటెక్స్ సైబర్ కన్వెన్షన్‌లో జరుగుతున్న 6వ డెంటల్ కాన్ఫరెన్స్‌కు మంత్రి ఈటల రాజేందర్ శనివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో చాలామంది ఎన్నో శాపనార్థాలు పెట్టారని, అయితే సీఎం కేసీఆర్ ఆలోచనతో ఇప్పుడు దేశం గర్వించేస్థాయిలో ఉన్నామని చెప్పారు. కంటి వెలుగు కార్యక్రమం దేశవ్యాప్తంగా గుర్తింపు సాధించిందన్నారు. వైద్య సేవలు, మందులు అందించడమే కాకుండా ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నదని తెలిపారు. వైద్యులు తమ వృత్తిని సేవాభావంతో నిర్వహించడమే కాకుండా సామాజిక సేవలోనూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

**గ్రామీణ ప్రాంతాలపై దృష్టి పెట్టండి**

దంతవైద్యులు గ్రామీణ ప్రాంతాల మీద దృష్టి పెట్టాల్సిన అవసరం ఉన్నదన్నారు. కొత్తగా డెంటల్ కాలేజీలు ఏర్పాటుచేయడం కన్నా.. దంత వైద్యులను సరిగా వినియోగించుకోవాలని సూచించారు. వైద్యరంగంలో ఉన్నవారంతా ఎప్పుడూ వృతిమీదనే దృష్టి పెట్టకుండా కొంతైనా లోకపరిజ్ఞానం పెంచుకోవాలన్నారు. సమాజంలో సగభాగమైన మహిళలు కన్నీరు పెడుతున్నారని, వారి కన్నీరు సమాజానికి మంచిది కాదని చెప్పారు. శాస్త్రవిజ్ఞానం మానవ కల్యాణం కోసం వాడాలని, అయితే.. మొబైల్ ఫోన్లు, టీవీలు వచ్చిన తర్వాత మనం మనుషులమేనా? అని ప్రశ్నించుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు. అత్యంత దారుణంగా మహిళలపై అఘాయిత్యాలు జరుగడం మంచి పరిణామం కాదని చెప్పారు. మహిళలపై దాడులు, అఘాయిత్యాలపై వైద్యులు గ్రామీణ ప్రాంతాల ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. ఆరోగ్యం విషయంలో దేశంలోనే నంబర్ వన్‌గా ఉండేందుకు కృషి చేస్తున్నామని, ప్రభుత్వవైద్యంపై ప్రజల్లో పూర్తి విశ్వాసం తీసుకురావడంలో విజయం సాధిస్తున్నట్టు తెలిపారు. ఆరోగ్య తెలంగాణలో భాగంగా మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టి స్వచ్ఛమైన శుద్ధజలం అందించి ఆరోగ్యంగా జీవించడంపై దృష్టి పెట్టామన్నారు. హైదరాబాద్ మాదిరిగానే గిరిజన తండాలు, చెంచు పెంటల్లోనూ స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నామని

మిగతా 2వ పేజీలో

# రాహుల్‌సావర్కర్‌ను కాదు.. రాహుల్‌గాంధీని!

- నేనెప్పుడూ సత్యమే మాట్లాడుతా • ప్రాణంపోయినా క్షమాపణ చెప్పను
- మోదీ, అమిత్ షా కలిసి దేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేస్తున్నారు
- వాళ్లే జాతికి క్షమాపణ చెప్పాలి: 'భారత్ బచావో' సభలో రాహుల్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 14:**



'నేను రాహుల్ సావర్కర్‌ను కాదు.. రాహుల్ గాంధీని. ఎప్పటికీ సత్యమే మాట్లాడుతా. మరణించడానికైనా సిద్ధమేగానీ క్షమాపణ చెప్పే ప్రసక్తే లేదు' అని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. 'దేశ ఆర్థిక వ్యవస్థను ప్రధాని నరేంద్రమోదీ, ఆయన అసిస్టెంట్ అమిత్ షా కలిసి నాశనం చేస్తున్నారు. వారే క్షమాపణ చెప్పాలి' అని వ్యాఖ్యానించారు. దేశంలో మహిళలపై వరుసగా లైంగికదాడులు జరుగుతున్న నేపథ్యంలో భారత్ 'మేకిన్ ఇండియా కాదు.. రేప్ ఇన్ ఇండియా'గా మారిందని ఇటీవల ఆయన చేసిన వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పాలని బీజేపీ డిమాండ్ చేస్తున్న చేస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై రాహుల్ స్పందిస్తూ పై వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో 'భారత్ బచావో' పేరుతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో రాహుల్‌తోపాటు పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

**ఆర్థిక వ్యవస్థను నాశనం చేస్తున్నారు: రాహుల్ గాంధీ**

ప్రధాని మోదీ ఒంటిచేత్తో భారత ఆర్థిక వ్యవస్థను నాశనం చేస్తున్నారని

మిగతా 5వ పేజీలో



బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం (ఫైల్)

# 20న రాష్ట్రపతి రాక

## 28 వరకు బొల్లారంలో శీతాకాల విడిది

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:**

శీతాకాల విడిదిలో భాగంగా రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ ఈ నెల 20న హైదరాబాద్ రానున్నారు. 28వ తేదీ వరకు బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ఆయన బసచేస్తారు. ఆయన 23న చెన్నై లేదా పుదుచ్చేరి, తిరువనంతపురం పర్యటనకు వెళ్లి, తిరిగి 26న హైదరాబాద్‌కు చేరుకుంటారు. 28న ఢిల్లీకి వెళ్తారు. రాష్ట్రపతి హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో సోమవారంనాడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్కే జోషి పలు శాఖల అధికారులతో సమావేశం నిర్వహించనున్నారు. సమావేశంలో పోలీస్, ఆర్మీ జీఏడీ, బొల్లారం రాష్ట్రపతి నిలయం సిబ్బంది, ఇంటెలిజెన్స్ అధికారులు, ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొంటారు.

# భార్యను వేధించిన కేసులో ట్రైనీ ఐపీఎస్‌పై వేటు

3

**కేసు నుంచి బయటపడితే మళ్లీ అవకాశం: కేంద్రహోంశాఖ డైరెక్టర్ ఏకే శరణ్ వెల్లడి**

**చికెన్ ధరలు (వెన్‌కాబ్) (రూ.)**

| | | | |
|---|---|---|---|
| ఫారం ధర | 87.00 | రిటైల్ లైవ్ | 109.00 |
| డ్రెస్డ్ | 158.00 | స్కిన్‌లెస్ | 180.00 |

**గుడ్ల ధరలు (వందకు) (రూ.)**

| | | | |
|---|---|---|---|
| హైదరాబాద్ | 430.00 | రంగారెడ్డి | 430.00 |
| మెదక్ | 430.00 | కరీంనగర్ | 433.00 |
| వరంగల్ | 433.00 | డజన్ ధర | 66.00 |

# సమత కేసులో చార్జిషీట్ దాఖలు

42 మంది సాక్షుల నుంచి ఆధారాలు

ఆదిలాబాద్‌లో ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో రేపటి నుంచి విచారణ

3


# ఉప్పల్ భగాయత్ ప్లాట్లకు రికార్డు ధర

## ఈ వేలంలో గజానికి రూ.60 వేలు పలికిన ప్లాట్లు

**హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ:** ఉప్పల్ భగాయత్ ప్లాట్ల ఈ వేలం పాట హెచ్ఎండీఏకు భారీ ఆదాయాన్ని తెచ్చిపెట్టింది. వేలంలో విక్రయానికి ఉంచిన ప్లాట్లు రికార్డు ధర పలికాయి. గజానికి కనీస ధర రూ.30వేలుగా నిర్ధారించి ఈ వేలం నిర్వహించగా, బిడ్డర్లు పోటీపడటంతో గజం సరాసరి రూ.60 వేలు పలికింది. తొలిరోజైన శనివారం 52 ప్లాట్ల (31,311.5 గజాలు)ను వేలం వేయగా రూ.155 కోట్ల ఆదాయ సమకూరింది. అత్యధికంగా 166 గజాల నార్త్ ఈస్ట్ ప్లాట్‌కు రూ.77వేల ధర పలికింది. 166 గజాల ఈ ఒక్క ప్లాట్‌కే బిడ్డర్లు రూ.1,27,82,000 వెచ్చించగా, అత్యల్పంగా 1,755 గజాల ప్లాట్‌కు గజానికి రూ. 30,100 ధర పలికింది. హెచ్ఎండీఏ కార్యదర్శి రాంకిషన్, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ మాలతి, బీఎస్ లత ఈ వేలాన్ని పర్యవేక్షించారు. ఆది, సోమవారాల్లో మరో 69 ప్లాట్లకు ఈ వేలం నిర్వహించనున్నారు.

# కలెక్టర్ దేవసేనకు గవర్నర్ అభినందన

- పెద్దపల్లి జిల్లా పర్యటన సందర్భంగా ఆతిథ్యం ఆకట్టుకున్నదని లేఖలో ప్రశంస




**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ దేవసేనను గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ మెచ్చుకున్నారు. పెద్దపల్లి జిల్లా పర్యటన సందర్భంగా కలెక్టర్, జిల్లా యంత్రాంగం చేసిన ఏర్పాట్లు చాలా బాగున్నాయని, ఆతిథ్యం ఆకట్టుకుందని అభినందించారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టర్ దేవసేనకు గవర్నర్ లేఖ రాశారు. విద్యార్థినుల్లో ఆత్మస్థైర్యం, స్వీయరక్షణను పెంపొందించడానికి మార్షల్ ఆర్ట్స్ శిక్షణ, బట్టబ్యాగుల తయారీ, సబల నాప్‌కిన్స్ తయారీ గురించి లేఖలో ప్రస్తావించారు. నందిమేడారం వద్ద నిర్మించిన కాళేశ్వరం ప్యాకేజ్-6 సందర్శించడంపై గవర్నర్ ఆనందం వ్యక్తంచేశారు. ఈ నెల 11న పెద్దపల్లి జిల్లాలో గవర్నర్ పర్యటించిన సంగతి తెలిసిందే. కాగా, ఈ నెల 18న జేఎన్టీయూ ఎన్ఎస్ఎస్ విభాగంలో కిల్ క్యాన్సర్ వక్తృత్వ పోటీలను గవర్నర్ ప్రారంభించనున్నారు.

# సిరిసిల్లకు ఈజీఎస్ అవార్డుపై కేటీఆర్ హర్షం

- ట్విట్టర్‌లో కలెక్టర్‌కు అభినందనలు

**హైదరాబాద్/సిరిసిల్ల, నమస్తే తెలంగాణ:** రాజన్న సిరిసిల్ల జిల్లా.. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) వార్షిక అవార్డు -2019 సాధించడంపై రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కే తారకరామారావు హర్షం వ్యక్తంచేశారు. ఈజీఎస్ పనులు ప్రభావవంతంగా అమలువుతున్న జిల్లాల క్యాటగిరీలో సిరిసిల్ల జిల్లాకు చోటుదక్కింది. అవార్డు రావడంపై మంత్రి కేటీఆర్ శనివారం ట్విట్టర్ వేదికగా స్పందించారు. జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్ నేతృత్వంలోని అధికారయంత్రాంగానికి అభినందనలు తెలిపారు.




కలెక్టర్‌ను అభినందిస్తూ మంత్రి కేటీఆర్ చేసిన ట్వీట్





హోంమంత్రి మహమూద్ అలీ నుంచి అవార్డులు అందుకుంటున్న సింగరేణి సీఎండీ శ్రీధర్. చిత్రంలో ప్రభుత్వ సలహాదారు కేవీ రమణాచారి కూడా ఉన్నారు.


# పీఆర్ఎస్ఐ అవార్డుల ప్రదానం

- సింగరేణి సీఎండీకి 'ప్రైడ్ ఆఫ్ హైదరాబాద్'
- మెట్రోకు మూడు పురస్కారాలు

**హైదరాబాద్/ హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ:** పలు రంగాల్లో ప్రతిభచాటినవారికి పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పీఆర్ఎస్ఐ) ఆధ్వర్యంలో అవార్డులను అందజేసింది. హైదరాబాద్‌లో జరుగుతున్న 41వ అఖిలభారత ప్రజా సంబంధాల సదస్సులో హోంమంత్రి మహమూద్ అలీ, ప్రభుత్వ సలహాదారు కేవీ రమణాచారి తదితరులు శనివారం అవార్డులను ప్రదానం చేశారు. రికార్డు స్థాయిలో వృద్ధి నమోదు చేసి సింగరేణికి అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చినందుకు ఆ సంస్థ సీఎండీ ఎన్ శ్రీధర్‌కు ప్రైడ్ ఆఫ్ హైదరాబాద్ అవార్డును అందజేశారు. ఎల్ అండ్‌టీ హైదరాబాద్ మెట్రోరైలు కార్పొరేట్ కమ్యూనికేషన్స్ డిపార్ట్‌మెంట్‌కు ప్రజా సంబంధాల విభాగంలో మూడు జాతీయ అవార్డులు లభించాయి. బెస్ట్ సోషల్ మీడియా పీఆర్, బ్రాండింగ్, బెస్ట్ కమ్యూనికేషన్స్ క్యాంపెయిన్-ఎక్స్‌టర్నల్ పబ్లిక్స్, బెస్ట్ కార్పొరేట్ ఫిల్మ్ ఇంగ్లిష్ విభాగాల్లో అవార్డులను మెట్రో కార్పొరేట్ కమ్యూనికేషన్స్ హెడ్ అనిందిత సిన్హా స్వీకరించారు. అవార్డులు రావడంపై ఎల్అండ్‌టీ ఎండీ, సీఈవో కేవీబీ రెడ్డి హర్షం వ్యక్తంచేశారు. నీటి వనరులను కాపాడి ప్రజలకు శుద్ధజలాన్ని అందించడం, రైతు శ్రేయస్సు, ఖైదీలకు పునరావాసం కల్పించాలనే లక్ష్యంతో చేస్తున్న కృషికి బాబా అటమిక్ రిసెర్చ్ సెంటర్ సీనియర్ సైంటిస్ట్ జే డేనియల్.. పీఆర్ఎస్ఐ లీడర్‌షిప్ -2019 అవార్డును అందుకోగా, ఇదే వేదికపై సింగరేణి డైరెక్టర్ (ఓపీ) చంద్రశేఖర్ సైతం అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్ఎస్ఐ జాతీయ అధ్యక్షుడు అజిత్ పాఠక్ తదితరులు పాల్గొన్నారు.

### సామాజిక బాధ్యతకు ప్రాధాన్యం

సామాజిక బాధ్యతకు ప్రాధాన్యం ఇస్తున్నామని పలు పారిశ్రామిక, ప్రభుత్వేతర సంస్థలు తెలిపాయి. దివ్యాంగులు, బాలలు, మహిళల కోసం సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్టు పేర్కొన్నాయి. సదస్సులో శనివారం రెండోరోజు సింగరేణి కాలరీస్ సంస్థ ఆపరేషన్స్ డైరెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. కార్మికుల కోసమే కాకుండా ప్రజలకు విద్య, వైద్య సేవలందిస్తున్నామన్నారు. దివ్యాంగుల వైకల్యం పోగొట్టేలా కృషిచేస్తున్నామని భారత్ పెట్రోలియం సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నోరి ప్రభాకర్, నైవేలి లిగ్నైట్ డైరెక్టర్ విక్రమన్ చెప్పారు. టీశాట్ నెట్‌వర్క్ చానళ్ల ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆర్ శైలేశ్‌రెడ్డి సదస్సుకు అధ్యక్షత వహించారు.



హోంమంత్రి నుంచి అవార్డు అందుకుంటున్న మెట్రో కార్పొరేట్ కమ్యూనికేషన్స్ హెడ్ అనిందిత సిన్హా



అవార్డు అందుకుంటున్న సింగరేణి కాలరీస్ సంస్థ ఆపరేషన్స్ డైరెక్టర్ చంద్రశేఖర్

# రాష్ట్ర ఐటీశాఖకు ఐటీ ఎక్స్‌ప్రెస్ అవార్డు



ముంబైలో అవార్డు అందుకుంటున్న ఈఎస్డీ కమిషనర్ జీటీ వెంకటేశ్వర్‌రావు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్ర ఐటీశాఖకు మరో ప్రతిష్ఠాత్మక అవార్డు లభించింది. ఈ-గవర్నెన్స్ విభాగంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించినందుకుగాను ఐటీ ఎక్స్‌ప్రెస్ సంస్థ 2019 సంవత్సరానికి ఈ అవార్డును బహూకరించింది. శుక్రవారం ముంబైలో నిర్వహించిన కార్యక్రమంలో ఐటీశాఖ తరుపున ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ (ఈఎస్డీ) కమిషనర్ జీటీ వెంకటేశ్వర్‌రావు ఈ అవార్డును అందుకున్నారు. దేశవ్యాప్తంగా 270 ఎంట్రీలు రాగా అంతర్జాతీయస్థాయి ప్రముఖులతో కూడిన జ్యూరీ.. అవార్డులను ఎంపికచేసింది. ఇందులో రాష్ట్ర ఐటీశాఖకు చోటుదక్కింది.

### ముహూర్తం



సూర్యోదయం: 6.41 గంటలకు



సూర్యాస్తమయం: 5.36 గంటలకు

వికారినామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతరుతువు, మార్గశిరమాసం, కృష్ణపక్షం తదియ ఉదయం 7.19 వరకు, తదుపరి చతుర్థి సోమవారం ఉదయం 5.35 వరకు, నక్షత్రం: పుష్యమి సోమవారం తె.జా. 4.01 వరకు, తదుపరి ఆశ్లేష, అమృతఘడియలు: రాత్రి 9.53 నుంచి 11.26 వరకు, రాహుకాలం: సాయంత్రం 4.14 నుంచి 5.36 వరకు, దుర్ముహూర్తం: సాయంత్రం 4.07 నుంచి 4.52 వరకు, వర్జ్యం: మధ్యాహ్నం 12.43 నుంచి 2.15 వరకు.

### లోకం పోకడ



# రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధం

- పౌరసత్వ సవరణ చట్టంపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలి
- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్
- అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం రాష్ట్ర 2వ మహాసభలు




శనివారం సోమాజిగూడలో జరిగిన అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం రాష్ట్ర మహాసభల్లో మాట్లాడుతున్న ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్. చిత్రంలో పార్టీల నాయకులు సురవరం సుధాకర్‌రెడ్డి, రమణ, తమ్మినేని వీరభద్రం, రచయిత సుద్దాల అశోక్‌తేజ తదితరులు ఉన్నారు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పౌరసత్వ సవరణ చట్టం రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధమని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. ఈ చర్య ప్రజల ప్రాథమిక హక్కులకు విఘాతం కలిగించేదేమేనని పేర్కొన్నారు. శనివారం సోమాజిగూడలోని హోటల్ కత్రియాలో జరిగిన అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం రాష్ట్ర 2వ మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. కేంద్రం రాజకీయ దురుద్దేశంతో పౌరసత్వ సవరణ చట్టాన్ని తీసుకొచ్చిందని ఆరోపించారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేదిగా ఉన్నదని విమర్శించారు. పొరుగుదేశాల నుంచి వచ్చే ముస్లిం శరణార్థులకు భారత పౌరసత్వ అవకాశంలేదని, ఇది లౌకికవాదానికి వ్యతిరేకమని పేర్కొన్నారు. పౌరసత్వ సవరణ చట్టాన్ని తమ రాష్ట్రాల్లో అమలుచేయబోమని పలు రాష్ట్రాల సీఎంలు చేసిన ప్రకటన రాజకీయపరమైనదేనని, దీని అమలులో రాష్ట్రాల పాత్ర ఏమీ ఉండదని, పౌరసత్వం అమలు అంశం కేంద్ర పరిధిలోనిదని స్పష్టంచేశారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు తక్షణం జోక్యం చేసుకుని స్పష్టత ఇవ్వాలని వినోద్‌కుమార్ విజ్ఞప్తిచేశారు.

### సామ్రాజ్యవాద కొత్త ముసుగులో కుట్రలు

సామ్రాజ్యవాద కొత్త ముసుగులో అణ్వాయుధాలతో విధ్వంసాలు, మతాలపేరిట ఘర్షణలు సృష్టించేందుకు ప్రపంచవ్యాప్తంగా కుట్రలు సాగుతున్నాయని వినోద్‌కుమార్ అన్నారు. వీటిని సమర్థంగా తిప్పికొట్టేందుకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు. అమెరికా వంటి సామ్రాజ్యవాద దేశాలు, దోపిడీని, అశాంతిని నెలకొల్పే స్వభావం ఉన్న దేశాల విషయంలో లోతుగా ఆలోచించే సమయం ఆసన్నమైందని చెప్పారు. సుడాన్, ఈజిప్టువంటి పలు దేశాల్లో ఇప్పటికీ అశాంతి కొనసాగుతున్నదని ఆందోళన వ్యక్తంచేశారు. ఆఫ్రికన్ దేశాలతోపాటు 50 దేశాల్లో చిన్నాచితక యుద్ధాలు జరుగుతూనే ఉన్నాయని తెలిపారు. ఇటీవల తన అమెరికా పర్యటనలో ఆసక్తికర విషయాలు తన దృష్టికి వచ్చాయని, అందరికీ సమానత్వం కావాలని అక్కడి యువత కోరుకుంటున్నదని చెప్పారు. అమెరికా యువత ఆర్థికంగా ఎదగడం కన్నా సోషలిజం వైపు మొగ్గుచూపుతున్నదని పేర్కొన్నారు. ఈ సమావేశానికి మహాసభల ఆహ్వాన సంఘం చైర్మన్ కాచం సత్యనారాయణ అధ్యక్షత వహించగా, సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి, టీడీపీ తెలంగాణ అధ్యక్షుడు రమణ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కాంగ్రెస్ నాయకులు యాదవరెడ్డి, ఒబేదుల్లా కొత్వాల్, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ, శాంతి సంఘీభావ సంఘం నాయకులు పల్లబ్ సేన్ గుప్తా, అరుణ్‌కుమార్, తిప్పర్తి యాదయ్య, జగన్మోహన్, రఘుపాల్, డాక్టర్ దిద్ది సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పసుపు బోర్డు పోరుకు కవితే దిక్సూచి

## బోర్డు సాధన డిమాండ్‌కు ఆమే అంబాసిడర్

- పార్లమెంట్‌లో, బయట రాజీలేని పోరాటం
- మాజీ ఎంపీ పోరును గుర్తుచేసుకుంటున్న రైతులు
- ఎంపీ అర్వింద్ వ్యాఖ్యలపై ఆగ్రహం
- బీజేపీది పచ్చి అవకాశవాదంగా గుర్తింపు
- ఎంపీగా కవిత పోరాడినా బోర్డు ఇవ్వని బీజేపీ
- ఎన్నికల అస్త్రంగా వాడుకున్న తీరుపై చీదరింపులు
- బాండ్ పేరుతో మోసంచేసిన అర్వింద్‌పై మండిపాటు



**నిజామాబాద్, నమస్తే తెలంగాణ ప్రతినిధి:** పసుపు బోర్డు సాధన పోరుకు నిజామాబాద్ మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత దిక్సూచి అని పసుపు రైతులు పేర్కొంటున్నారు. పసుపు బోర్డు డిమాండ్‌ను పాతకాలం నాటి అంబాసిడర్ కారుగా ఎంపీ ధర్మపురి అర్వింద్ చేసిన వ్యాఖ్యలతో తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేస్తున్న రైతులు.. ఎంపీగా కల్వకుంట్ల కవిత పసుపు బోర్డు సాధన కోసంచేసిన రాజీలేని పోరాటాన్ని, కృషిని గుర్తుచేసుకుంటున్నారు. నిజామాబాద్ ఎంపీగా కవిత పార్లమెంట్‌లో, బయట చేసిన కృషిని తాజాగా చర్చించుకుంటున్నారు. ఈ నెల 16వ తేదీ నుంచి రైతులు జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన పాదయాత్ర, ఇదే సమయంలో పసుపు బోర్డు డిమాండ్‌ను ఏమార్చేందుకు ఎంపీ అర్వింద్ చేస్తున్న వ్యాఖ్యల నేపథ్యంలో రైతుల్లో మాజీ ఎంపీ కవిత చేసిన కృషిపై ప్రధానంగా చర్చ జరుగుతున్నది. ఎంపీగా కవిత పసుపు బోర్డు సాధన కోసం రాజీలేని పోరాటంచేశారు. పార్లమెంటు సమావేశాల్లో పసుపు బోర్డుపై ఎన్నోసార్లు తన గళాన్ని వినిపించారు. పసుపు సాగుచేసే ఎనిమిది రాష్ట్రాల ముఖ్యమంత్రుల నుంచి మద్దతు లేఖలను కూడగట్టి ప్రధానమంత్రికి అందజేశారు. నేరుగా ప్రధానిని కలిసి పసుపు బోర్డు ఏర్పాటు ఆవశ్యకతను వివరించారు. అప్పటి వాణిజ్యశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను, వ్యవసాయశాఖ మంత్రిని కలిసి పసుపు బోర్డు ఏర్పాటుచేయాలని కోరారు. కవిత చేసిన పోరాటం, ఒత్తిడితో అప్పటి బీజేపీ సర్కారు ఏర్పాటుచేసిన పార్లమెంటరీ కమిటీ హైదరాబాద్‌కు వచ్చింది. పార్లమెంటరీ కమిటీని హైదరాబాద్‌కు రప్పించడం పసుపు బోర్డు విషయంలో కవిత సాధించిన గొప్ప పురోగతిగా అప్పట్లో రైతులు అభినందించారు. రాజకీయ పరిశీలకులు మెచ్చుకున్నారు. ఈ కమిటీకి రైతులతో కలిసి పసుపుబోర్డు ఆవశ్యకతను కవిత వివరించారు. పార్లమెంట్‌లో చివరకు పసుపు బోర్డు చర్చపై ప్రైవేట్ బిల్లు పెట్టారు. ఇంత పోరాడినా ఆనాటి సర్కారు పసుపు బోర్డుపై చేతులెత్తేసింది. తీరా లోక్‌సభ ఎన్నికలు వచ్చేసరికి అదే బీజేపీ నేతలు పసుపు బోర్డు ఇస్తామంటూ ప్రచారంచేసుకున్నారు.

## ఓట్ల కోసం అర్వింద్ గాలం

నిజామాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థిగా ధర్మపురి అర్వింద్ కేవలం ఐదు రోజుల్లో బోర్డు తెస్తానని ఓట్ల కోసం గాలం వేశారు. పసుపు బోర్డు తేకపోతే రాజీనామా చేస్తానని బాండ్ పేపర్‌పై రాసి రైతులకు ఇచ్చారు. బాండ్‌పేపర్‌లో ఎన్ని రోజుల్లో బోర్డు తెస్తానని పేర్కొనకుండా రాజీనామా చేస్తానని మాత్రమే చెప్పి ఓట్లు దండుకున్నారు. రాంమాధవ్, రాజ్‌నాథ్‌సింగ్ లాంటి జాతీయ నేతలు జిల్లాకు వచ్చి పసుపు బోర్డు తప్పక ఇస్తామని నమ్మబలికారు. ఆయన గెలిచి నెలలు గడిచినా.. పసుపు బోర్డు మాత్రం తీసుకురాలేదు. దీంతో రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేస్తూ అర్వింద్ మాట తప్పాడని, వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్‌చేస్తూ వస్తున్నారు. జేఏసీ నేతలు సైతం పసుపు బోర్డు తీసుకురానందుకు ఇంకా ఎందుకు రాజీనామా చేయడం లేదని సూటిగానే ప్రశ్నిస్తూ వచ్చారు. ఈ పరిణామాలతో ఎంపీ అర్వింద్ పసుపు బోర్డు విషయంలో ఏమార్పు, తిరకాసు చర్యలకు పాల్పడటం ప్రారంభించారు. కమ్మర్‌పల్లిలో రైతుల అభిప్రాయం పేరిట సమావేశం నిర్వహించి పసుపు బోర్డు అవసరం లేదంటూ రైతుల ముసుగులో ఉన్న బీజేపీ నాయకులతోనే చెప్పించడం దగ్గర నుంచి నేడు పసుపు బోర్డు వద్దంటూ అర్వింద్ చేస్తున్న ప్రయత్నాలన్నింటినీ ఎండగట్టేందుకు రైతులు మరోసారి పోరుబాటకు సిద్ధమయ్యారు. రైతుల ఆగ్రహం నుంచి తప్పించుకునేందుకు నెల రోజుల్లో పసుపు బోర్డు కాకుండా మరొకటి రానున్నదని కొత్త రాగం అందుకున్నారు. పసుపు బోర్డు అనే మాట పాతది.. ఇప్పుడు తీసుకువచ్చే వ్యవస్థ టొయాటో కారు లాంటి కొత్తది అంటూ రైతులను మభ్యపెట్టేందుకు విఫలయత్నం చేస్తున్నారు. అర్వింద్ మాట తప్పారని, పైగా పసుపు బోర్డు అనే మాటనే లేకుండా చేయాలని చూస్తున్నాడని రైతులు స్థిర నిర్ణయానికి వచ్చారు. అర్వింద్ అవకాశవాద మాటలు నమ్మి మోసపోయామని గుర్తించారు. దీంతో కవిత చేసిన పోరాటాలను గుర్తుచేసుకుంటున్నారు. పసుపు బోర్డు డిమాండ్ పాత అంబాసిడర్ కారు అంతటి పవర్‌ఫుల్ అని, పసుపు బోర్డు కోసం పోరుకు కవితే నిజమైన అంబాసిడర్ అని పేర్కొంటున్నారు.



బీఆర్కే భవన్‌పై నిర్మాణంలో ఉన్న కాన్ఫరెన్స్ హాల్

# బీఆర్కేఆర్ భవన్లో కాన్ఫరెన్స్ హాల్

- తొమ్మిదో అంతస్తు పైభాగంలో రూ.3 కోట్లతో పనులు
- 300 మంది కూర్చునేలా సీటింగ్ ఏర్పాట్లు
- వీవీఐపీల కోసం హైస్పీడ్ లిఫ్ట్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ప్రభుత్వ సమావేశాల నిర్వహణ కోసం బీఆర్కే భవన్‌లో భారీ సమావేశ మందిరాన్ని నిర్మిస్తున్నారు. తొమ్మిదో అంతస్తు పైభాగంలో దాదాపు రూ.మూడు కోట్లతో అత్యాధునిక హంగులతో నిర్మాణపనులు శరవేగంగా జరుగుతున్నాయి. జనవరి రెండోవారంలో సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 600 చదరపు మీటర్ల వైశాల్యంలో హాల్, 300 మంది కూర్చొనేలా సీటింగ్ ఏర్పా ట్లు చేస్తున్నారు. విశాలమైన డయాస్, సెంట్రలైజ్డ్ ఏసీ, వీడియో కాన్ఫరెన్స్ కోసం వీడియోవాల్‌ను కూడా ఏర్పాటుచేయనున్నారు. సీఎస్ కోసం ప్రత్యేక లాంజ్, ఉన్నతాధికారులు సమావేశమయ్యేందుకు రౌండ్‌టేబుల్ తో మినీహాల్ కూడా ఏర్పాటుచేయనున్నారు. సమావేశ మందిరం పక్కనే ప్యాంట్రీ, వీఐపీ డైనింగ్‌రూం నిర్మిస్తున్నారు. సెకండ్ల వ్యవధిలో కాన్ఫరెన్స్ హాల్‌కు చేరుకొనేలా హైస్పీడ్ లిఫ్ట్‌ను బిగించనున్నారు. భవనం దృఢత్వాన్ని, దాని స్థిరత్వాన్ని జేఎన్టీయూ ఇంజినీర్లతో అధ్యయనం చేయించగా.. రానున్న 60 ఏండ్ల వరకు ఎలాంటి ఢోకా లేదని నిపుణులు తేల్చారు. నిబంధనలకు అనుగుణంగా నిర్మాణ పనులు జరుపుతున్నారు.

**అవన్నీ తప్పుడు వార్తలు**

ప్రభుత్వ శాఖలన్నీ మార్చి నెలలో పాత సచివాలయానికి తరలివెళ్లనున్నాయనే వార్తలను సచివాలయవర్గాలు తోసిపుచ్చాయి. అవి పూర్తిగా నిరాధారమైనవని, కొత్త సచివాలయం నిర్మాణం పూర్తయ్యేవరకు బీఆర్కే భవన్ నుంచే అధికారిక కార్యకలాపాలు కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు.

# ఆదర్శంగా హెల్త్ ప్రొఫైల్

మొదటిపేజీ తరువాయి...

మంత్రి ఈటల చెప్పారు. గ్లోబల్ వార్మింగ్‌పై తీవ్రమైన చర్చ జరుగుతున్న ప్రస్తుత తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణకు హరిత హారం కార్యక్రమాన్ని చేపట్టి ఆకుపచ్చ తెలంగాణగా మారేందుకు కృషిచేస్తున్నట్టు తెలిపారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులను అభివృద్ధి చేసి వాతావరణ సమతుల్యానికి పాటుపడుతున్నామని మంత్రి ఈటల రాజేందర్ చెప్పారు.

### రాష్ట్రాలకు తలమాణికంగా తెలంగాణ

ఒకప్పుడు వెనకబడిన తెలంగాణ ప్రాంతం ఇప్పుడు దేశంలోనే గుర్తింపు సాధించిందని రాష్ట్ర రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డి చెప్పారు. వైద్యరంగంలో మెరుగైన సేవలను అందిస్తూ మిగిలిన రాష్ట్రాలకు తలమాణికంగా తెలంగాణ నిలిచిందన్నారు. వైద్యరంగంలో ఉన్నవారంతా సామాజిక అంశాల్లో ప్రత్యేక చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరి సంక్షేమానికి ఆయా వృత్తుల్లో ఉన్న ప్రతి ఒక్కరూ తోడ్పాటునందించాలని కోరారు. సదస్సులో కాళోజీ వైద్య విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్‌లర్ డాక్టర్ కరుణాకర్‌రెడ్డి, ఐడీఏ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎన్ జగదీశ్వర్‌రావు, ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ కరుణాకర్, కాన్ఫరెన్స్ చైర్మన్ త్రినాథ్‌రెడ్డితోపాటు వైస్‌రెడ్డి, ప్రవీణ్ కుమార్, శ్రీకాంత్, జయసింహారెడ్డి, ఆదిత్య సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# డర్‌నా మనా హై!

మొదటిపేజీ తరువాయి...

ప్రజలకు కొండంత భరోసాను ఇస్తున్నది. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డయల్ 100 కాల్ ద్వారా ఈ ఏడాది జనవరి నుంచి నవంబర్ 31 వరకు 11,124 మహిళలు పోలీసు రక్షణ పొందారు. మొత్తంగా 1,88,156 మందికి డయల్ 100 ద్వారా పోలీసు సేవలందాయి. పట్టణ ప్రాంతాల్లో 6 నుంచి 8 నిమిషాల్లో పోలీసులు సహాయమందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 8 నుంచి 11 నిమిషాల్లో బాధితులను చేరుకుంటున్నారు. వారికి అండగా నిలిచి సమస్యలను తీర్చి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుస్తున్నారు. ఆపత్సమయంలో ఆదుకొంటున్న పోలీసులను మహిళలు కొనియాడుతున్నారు. పోలీసులకు ధన్యవాదాలు చెప్తూ పంపుతున్న సందేశాలు పోలీసులకు మరింత ప్రేరణనిస్తున్నాయి. పోలీసుల స్పందనతో ఎందరో రక్షణ పొంది హాయిగా ఉంటున్నారు. ఇందుకు తార్కాణాలు ఎన్నో చెప్పుకోవచ్చు.

### గాయం మానింది

మల్కాజిగిరి ట్రాఫిక్ పీఎస్ దగ్గర ఓ రోడ్డు ప్రమాదం జరిగి ఓ మహిళ తీవ్రంగా గాయాలకు గురైంది. డయల్ 100కు స్థానికులు ఫోన్ చేశారు. 6 నిమిషాల్లో అక్కడికి చేరుకున్న పెట్రోలింగ్ పోలీసులు ఆమెకు ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన వైద్యంకోసం స్థానిక దవాఖానలో చేర్పించి కుటుంబసభ్యులకు సమాచారమిచ్చారు. పోలీసుల ప్రాథమిక చికిత్స వల్ల ఆమెకు గాయం పెద్దది కాకపోగా.. భయాన్ని పోగొట్టింది. పోలీసు సేవలను ఆమె కొనియాడారు.

### బెడద తీరింది

హయత్‌నగర్ పోలీసుస్టేషన్ పరిధిలోని వినాయకనగర్, పోచమ్మ దేవాలయం వద్ద మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో ఓ పోకిరి మహిళను వేధిస్తున్నాడు. అతను అంటున్న మాటలు ఆమెను భయంతోపాటు అవమానానికి గురిచేశాయి. దీంతో మహిళ వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి పోకిరీ చేష్టలను వివరించింది. కేవలం ఆరు నిమిషాల్లో అక్కడి చేరుకున్న హయత్‌నగర్ పెట్రోలింగ్ అధికారులు పోకిరిని పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. అప్పట్నుంచి అక్కడ పోకిరీల గోల బందయింది. మహిళల్లో కలవరం పోయింది.

### అవ్వను బతికించారు

ఇంట్లో కోడలితో అత్త (60) గొడవపడింది. ఆవేదనతో ఆ వృద్ధురాలు చనిపోదామనుకుని నాచారం పీఎస్ పరిధిలోని సూర్యనగర్ రైల్వే పట్టాల మీద పడుకుని చావుకోసం ఎదురు చూస్తుండగా, గమనించిన స్థానికులు డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారమిచ్చారు. వెంటనే అక్కడికి చేరుకున్న పెట్రోలింగ్ అధికారులు ఆ వృద్ధురాలిని కాపాడి, స్టేషన్‌కు తీసుకువచ్చారు. కుటుంబసభ్యులను పిలిపించి వారికి కౌన్సెలింగ్ ఇచ్చి ఇంటికి పంపించారు.

## ప్రతి కాల్‌కు లెక్క ఉంటుంది



డయల్ 100 ద్వారా సమాచారం వచ్చిన ఫోన్‌కాల్‌కు సంబంధించి పూర్తి సమయానుసారంగా లెక్క ఉంటుంది. కాల్ వచ్చినప్పటి నుంచి బాధితులకు అందించిన సేవల వరకు ప్రతి దానికి రూట్‌మ్యాప్ ఉంటుంది. మా సిబ్బంది స్పందన మీద అబద్ధమాడే అవకాశం ఉండదు. మా సిబ్బంది ప్రతి కాల్‌కు స్పందించి ఆపదలో ఉన్నవారికి సేవలనందిస్తున్నారు. ప్రజలు పంపిస్తున్న ధన్యవాదాల సందేశాలే మా పనితీరును వెల్లడిస్తున్నాయి. తప్పుచేసినవారిని వదిలిపెట్టం. డయల్ 100కు తప్పుడు సమాచారం ఇస్తే చట్టపరమైన చర్యలు తీసుకొంటాం. డయల్ 100కు ఫోన్ చేసిన వారి లొకేషన్ మా సాంకేతిక పరిజ్ఞానంతో తెలిసిపోతుంది. వారు కూడా తప్పించుకునే అవకాశముండదు. ప్రజలకు సేవచేయడమే మా విధి. ఆపదలో ఉండే బాధితులకు 24గంటలు అందుబాటులో ఉంటాం.

–మహేశ్ భగవత్, రాచకొండ పోలీసు కమిషనర్

# తెలంగాణకు జీవామృతం

మొదటిపేజీ తరువాయి...

ప్రభుత్వాన్ని, అధికారులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని చెప్పారు. తాను ఏపీలోని పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన కుగ్రామం నుంచి వచ్చానని, గతంలో తాము చెరువుల్లోని నీటిని తాగేవారమని, నేడు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చొరవతో 3,000 గ్రామాల్లోని ప్రతిఒక్కరికీ 100 లీటర్ల స్వచ్ఛమైన తాగునీటిని అందించడం అభినందనీయమని, మనిషికి ప్రాథమిక అవసరమైన నీటిని ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంచి తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్ లాంటి యువనాయకుల చొరవతో తెలంగాణ ప్రజలకు అనేక అద్భుత పథకాలు అందుతున్నాయని ప్రశంసించారు. ఈ పర్యటనలో మిషన్ భగీరథ చీఫ్ ఇంజినీర్ విజయప్రకాశ్, ఎస్ఈ కృష్ణయ్య, ఈఈలు ధనుంజయ్‌రెడ్డి, పాపారావు, డీఈ మహేశ్, ఏఈ అజిత్, హడ్కో జాయింట్ జనరల్ మేనేజర్ మురళి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## భాగవత శ్రవణం ఎన్నోజన్మల పుణ్యఫలం

ఎన్టీఆర్ స్టేడియంలో భాగవత సప్తాహం ప్రారంభించిన చాగంటి

హాజరైన సీఎం కేసీఆర్ కుటుంబసభ్యులు

**ముషీరాబాద్, నమస్తే తెలంగాణ:** శ్రీమద్భాగవత శ్రవణం జన్మజన్మల పుణ్యఫలమని బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర్‌రావు అన్నారు. శనివారం రాత్రి ఆయన హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో భాగవత సప్తాహం కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారంపాటు కొనసాగే సప్తాహంలో భాగంగా తొలిరోజు భగవద్గీత, మహాభారత సన్నివేశాలను కండ్లకు కట్టినట్టు వివరించారు. భాగవతాన్ని విన్నా, చదివినా మోక్షం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో సీఎం కేసీఆర్ సతీమణి కల్వకుంట్ల శోభ, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత, మంత్రి కేటీఆర్ సతీమణి శైలిమ, ఏపీ మాజీ సీఎస్ ఎల్వీ సుబ్రమణ్యం, తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకురాలు మంచాల వరలక్ష్మి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో శనివారం రాత్రి ప్రారంభమైన భాగవత సప్తాహంలో ప్రవచిస్తున్న బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర్‌రావు.. ప్రవచనాలు వింటున్న సీఎం కేసీఆర్ సతీమణి కల్వకుంట్ల శోభ, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత, మంత్రి కేటీఆర్ సతీమణి శైలిమ తదితరులు

## గ్రీన్‌చాలెంజ్‌లో దేవులపల్లి శ్రీనివాస్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాజ్యసభసభ్యుడు సంతోష్‌కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో భాగంగా శనివారం వెల్స్ ఫార్గో ఉపాధ్యక్షుడు దేవులపల్లి శ్రీనివాస్ మొక్కలు నాటారు. ఐఏఎస్ అధికారి హరీశ్ ఇచ్చిన గ్రీన్‌చాలెంజ్ మేరకు శ్రీనివాస్ మొక్కలు నాటారు. యునైటెడ్ వై ఆఫ్ హైదరాబాద్ ఈడీ రేఖాశ్రీనివాస్, వెల్స్ ఫార్గో సీఎస్సార్ హెడ్ సంజూలాభాయ్, వ్యాపారవేత్త మధు పేర్లను నామినేట్‌చేశారు.





శనివారం టీఆర్‌ఎస్‌ఎల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న మండలిలో ప్రభుత్వ విప్ టీ భానుప్రసాద్‌రావు. చిత్రంలో ఎమ్మెల్సీ ఎం శ్రీనివాసరెడ్డి కూడా ఉన్నారు.

## కాంగ్రెస్ నేతలు కండ్లున్న కబోదులు

- బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే దేశమంతా మద్యం నిషేధించాలి
- ప్రభుత్వ విప్ భానుప్రసాద్‌రావు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు కండ్లున్నా చూడలేని కబోదుల్లా వ్యవహరిస్తున్నారని ప్రభుత్వ విప్ టీ భానుప్రసాద్‌రావు ధ్వజమెత్తారు. టీఆర్‌ఎస్ రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత ఏడాదిగా రాష్ట్రంలో అమలుచేస్తున్న ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు వారికి కనిపించడంలేదా? అని ప్రశ్నించారు. శనివారం టీఆర్‌ఎస్‌ఎల్పీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీ నేతలకు ఓట్లు, సీట్ల గోల తప్ప.. తెలంగాణ ప్రజలపై గౌరవం లేదన్నారు. టీఆర్‌ఎస్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆసరా పింఛన్లను రెట్టింపుచేసిన విషయం, పింఛన్ల అర్హత వయసును 60 నుంచి 57 ఏండ్లకు తగ్గించిన విషయం ప్రతిపక్షాలకు తెలియదా? అని నిలదీశారు. రైతుబంధు పథకాన్ని ఎకరానికి రూ.8 వేలనుంచి రూ.10వేలకు పెంచిందని, కాళేశ్వరం ప్రాజెక్టును తక్కువ సమయంలో పూర్తిచేసి లక్షల ఎకరాలను సాగునీరిస్తున్న విషయం తెలియదా? అని అన్నారు. హుజూర్‌నగర్ ఉప ఎన్నికలో ప్రజలు కర్రు కాల్చి వాతపెట్టినా కాంగ్రెస్ నేతలు మారలేదని ఎద్దేవాచేశారు. మద్యం వల్లేఅనర్థాలు జరుగుతున్నాయని భావిస్తే బీజేపీ దేశవ్యాప్తంగా మద్యనిషేధం విధించి తన చిత్తశుద్ధిని చాటుకోవాలని సూచించారు. అత్యధిక రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బీజేపీ.. ఆ రాష్ట్రాల్లో మద్యాన్ని ఎందుకు నిషేధించలేదన్నారు.

### ఆమె కుటుంబానికి 20కిపైగా వైన్సులు: శ్రీనివాసరెడ్డి

రాష్ట్రంలో మద్యనిషేధం విధించాలని బీజేపీకి చెందిన ఒక మహిళా నాయకురాలు టక్కరి దీక్ష చేశారని ఎమ్మెల్సీ ఎం శ్రీనివాసరెడ్డి అన్నారు. 15 క్రితం వరకు ఆ మహిళా నాయకురాలి కుటుంబం అక్రమ మద్యం దందాలో మునిగితేలిందన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఆమె కుటుంబానికి 20కి పైగా మద్యం దుకాణాలున్నాయని తెలిపారు. బీజేపీ నేత లక్ష్మణ్ అధ్యక్ష పదవిని రెన్యువల్ చేయించుకోవడానికే స్వరంపెంచి మతిలేకుండా మాట్లాడుతున్నారన్నారు.

# కాళేశ్వరానికి రూ.3లోపే కరంట్

- 1500 మెగావాట్ల సౌరవిద్యుత్ సరఫరాకు అంగీకరించిన ఎన్టీపీసీ
- దక్షిణ ప్రాంత వినియోగదారుల సమావేశంలో.. ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ విజ్ఞప్తికి స్పందించిన ఎన్టీపీసీ ఎండీ
- మార్చి నుంచి సరఫరాకు హామీ

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:**

కాళేశ్వరం ఎత్తిపోతలకు సౌరవిద్యుత్ అతిచౌకగా లభించనున్నది. యూనిట్‌కు రూ.3 లోపు సౌర విద్యుత్‌ను సరఫరాచేయడానికి నేషనల్ థర్మల్ పవర్‌కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్టీపీసీ) అంగీకరించింది. 2020 మార్చి నుంచి 1500 మెగావాట్ల విద్యుత్‌ను యూనిట్‌కు రూ.3 లో చార్జీతో అందిస్తామని ఎన్టీపీసీ ఎండీ గురుదీప్‌సింగ్ వెల్లడించారు. కాళేశ్వరం పథకానికి 2020 నుంచి భారీగా అవసరమయ్యే విద్యుత్ విషయంలో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ముందుచూపుతో తగిన వనరులను సమీకరిస్తున్నారు. ఇందులో భాగంగానే తక్కువధరకు విద్యుత్‌ను అందించడంకోసం ఎన్టీపీసీతో మాట్లాడాలని సీఎండీ ప్రభాకర్‌రావును ఆదేశించారు. ఎన్టీపీసీ శనివారం గోవాలో దక్షిణ ప్రాంత (వినియోగదారుల) సమావేశాన్ని నిర్వహించింది. ఇందులో దక్షిణ భారత్‌లోని విద్యుత్‌రంగానికి సంబంధించిన అన్ని అంశాలను కూలంకషంగా చర్చించారు. సీఎండీ ప్రభాకర్‌రావు ఈ సందర్భాన్ని సరైన వేదికగా వినియోగించుకొన్నారు. ఎన్టీపీసీ సీఎండీ గురుదీప్‌సింగ్‌తో కాళేశ్వరానికి విద్యుత్ సరఫరా గురించి చర్చించారు. తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నీటి ఎత్తిపోతకు బాహుబలి లాంటి భారీ మోటర్లను వినియోగిస్తున్నామని, అందుకు తగిన అవసరాలమేరకు 1500 మెగావాట్ల అదనపు విద్యుత్‌ను అందించాలని విజ్ఞప్తిచేశారు. దీనికి వెంటనే స్పందించిన ఎన్టీపీసీ సీఎండీ గురుదీప్‌సింగ్.. 2020 మార్చి నుంచి 1500 మెగావాట్ల సౌర విద్యుత్‌ను తెలంగాణకు అదనంగా అందిస్తామని.. యూనిట్ ధర రూ.3 లోపే ఉంటుందని చెప్పడంతో సీఎండీ ప్రభాకర్‌రావు కృతజ్ఞతలు తెలిపారు.



శనివారం గోవాలో నిర్వహించిన దక్షిణ ప్రాంత వినియోగదారుల సమావేశంలో ఎన్టీపీసీ సీఎండీ గురుదీప్‌సింగ్, ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు కరచాలనం

### మరింత వేగంగా రామగుండం యూనిట్లు

విద్యుత్‌రంగంలో తెలంగాణ చాలా వేగంగా అభివృద్ధి చెందుతున్నదంటూ ఎన్టీపీసీ సీఎండీ గురుదీప్‌సింగ్ ప్రశంసించారు. తెలంగాణ విద్యుత్‌రంగ అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. తాను గతంలో తెలంగాణకు వచ్చినప్పుడు సీఎం కేసీఆర్‌ను కలిసి, రామగుండంలో ఎన్టీపీసీ యూనిట్ల నిర్మాణంపై చర్చించినట్టు గుర్తుచేశారు. తెలంగాణ విద్యుత్ అవసరాలు, ఎత్తిపోతల పథకాల వల్ల అవసరమయ్యే విద్యుత్‌డిమాండ్‌తోపాటు వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందించాలనే విధానంపైనా చర్చించామని తెలిపారు. తెలంగాణ నుంచి వచ్చిన విజ్ఞప్తిమేరకు రామగుండంలో మొదటి విడుతగా 800 మెగావాట్ల సామర్థ్యం గల రెండు యూనిట్ల నిర్మాణాన్ని వేగవంతంచేస్తామని చెప్పారు. దక్షిణ ప్రాంత వినియోగదారుల సమావేశంలో విద్యుత్‌రంగంలో ఉత్పత్తి, సరఫరా, పంపిణీ లాంటి ముఖ్యమైన అంశాలపై విపులంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎన్టీపీసీ సీఎండీ మాట్లాడుతూ.. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి వేగంగా పెరుగుతున్నందున గ్రిడ్‌పై ఒత్తిడి పెరిగి.. థర్మల్ విద్యుత్ ఉత్పత్తిని తగ్గించాల్సివస్తున్నదని తెలిపారు. సూపర్ క్రిటికల్, సబ్ క్రిటికల్ అనే సాంకేతిక పద్ధతుల్లో పెద్ద తేడా ఏమీలేదని స్పష్టంచేశారు. ఈ సమావేశంలో తెలంగాణ నుంచి ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ దేవులపల్లి ప్రభాకర్‌రావుతోపాటు, ఎస్పీడీసీఎల్ సీఎండీ రఘుమారెడ్డి, ఎన్పీడీసీఎల్ సీఎండీ గోపాల్‌రావు, విద్యుత్‌శాఖ కార్యదర్శి, దక్షిణ ప్రాంతంలోని అన్ని విద్యుత్ సంస్థల సీఎండీలు, ఎండీలు, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## ఈహెచ్‌ఎస్‌కు 40% కంట్రిబ్యూషన్ ఇస్తాం

ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీర్మానం



పద్మాచారి

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ఎంప్లాయిస్ హెల్త్‌స్కీంకు ఉద్యోగుల వాటాగా 40 శాతం కంట్రిబ్యూషన్ చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని, ఈ పథకాన్ని పకడ్బందీగా అమలుచేయాలని తెలంగాణ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఏ పద్మాచారి విజ్ఞప్తిచేశారు. శనివారం ఉస్మానియావర్సిటీ న్యూ సెమినార్‌హాల్‌లో నిర్వహించిన సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పలు తీర్మానాలు చేసినట్టు ఆయన వెల్లడించారు. ఉద్యోగులకు ఇండ్ల స్థలాలు, పదవీ విరమణ వయస్సు పెంపుతోపాటు సీపీఎస్ రద్దు కోసం కేంద్రంపై ఒత్తిడిచేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానంచేశారు. కొత్త జిల్లాల్లో ఆర్డర్ టు సర్వ్ కింద పనిచేస్తున్న ఉద్యోగులకు పాత స్థానాల్లోని హెచ్‌ఆర్‌ఏ ఇవ్వాలని, మొదటి పీఆర్సీని అమలుచేయాలని, ఏపీలో పనిచేస్తున్న తెలంగాణ ఉద్యోగులను రాష్ట్రానికి తీసుకురావాలని కోరారు. సమావేశంలో ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి పవన్‌కుమార్, సెక్రటరీ జనరల్ శ్రీకాంతారావు, కోశాధికారి కృష్ణమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సురేందర్, వైస్ ప్రెసిడెంట్ లలితకుమారి, అసోసియేషన్ కన్వీనర్ డాక్టర్ మార్త రమేశ్, షణ్ముఖచారి, వెంకటయ్య, డాక్టర్ శేఖర్, దేవేందర్, చందర్, యాకూబ్‌పాషా, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పుగూడలో బాలికపై లైంగికదాడి

సోదరి స్నేహితురాలిపై అఘాయిత్యం

**చాంద్రాయణగుట్ట, నమస్తే తెలంగాణ:** హైదరాబాద్ పాతబస్తీలో పద్నాలుగేండ్ల బాలికపై ఓ యువకుడు లైంగికదాడికి ఒడిగట్టాడు. ఉప్పుగూడ దానయ్యనగర్‌కు చెందిన యువకుడి (19) చెల్లెలు, బాధిత బాలిక స్నేహితులు. ఒకరింటికి మరొకరు వస్తూపోతూ ఉంటారు. శనివారం మధ్యాహ్నం బాధిత బాలిక అక్క ఉందా.. అంటూ పక్కింటికి వెళ్లింది. ఇంట్లో ఒంటరిగా ఉన్న యువకుడు బాలిక ఇంట్లోకి రాగానే తలుపులు మూసి లైంగికదాడి చేసి పారిపోయాడు. తనపై జరిగిన దారుణాన్ని బాలిక తల్లిదండ్రులకు చెప్పడంతో వారు స్థానికుల సాయంతో ఛత్రినాక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. ఇన్‌స్పెక్టర్ విద్యాసాగర్‌రెడ్డి బృందం ఘటనాస్థలానికి చేరుకొని బాధితురాలి నుంచి వివరాలను సేకరించింది. వైద్య పరీక్షల నిమిత్తం బాలికను దవాఖానకు తరలించారు. నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# ఇది మీకు 'ధర్మ'మా..?!

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:**

- విద్యుత్ ఉద్యోగుల విభజనపై తెలంగాణ సంఘాల ఆవేదన
- మరోసారి జాబితా తయారుచేయాలన్న జస్టిస్ ధర్మాధికారి కమిటీ సూచనపై ఆగ్రహం
- ఆంధ్ర విద్యుత్ సంస్థల తీరుపై నిరసనలు

తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల విభజన విషయంలో జస్టిస్ ధర్మాధికారి కమిటీ మరోసారి వివక్ష ప్రదర్శించింది. ఆంధ్రప్రదేశ్ ఒత్తిడికి తలొగ్గి మళ్లీ కొత్తగా అంగీకారయోగ్యమైన జాబితాను తయారుచేసుకొని రావాలంటూ కమిటీ చేసిన సూచనపై తెలంగాణ విద్యుత్ ఉద్యోగసంఘాలు భగ్గుమన్నాయి. శనివారం హైదరాబాద్‌లోని ఒక హోటల్‌లో జస్టిస్ ధర్మాధికారితో రెండు రాష్ట్రాల విద్యుత్ సంస్థల ఉన్నతాధికారులు, సంఘాల ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మరోసారి జాబితా తయారుచేసుకొని రావాల్సిందిగా జస్టిస్ ధర్మాధికారి చెప్పడంతో.. తెలంగాణ విద్యుత్ యాజమాన్యాల తరపున హాజరైన డైరెక్టర్ అశోక్ తీవ్రంగా స్పందించారు. 'ఎన్నిసార్లు జాబితాలు తయారుచేయాలి.. మీరు ఇచ్చిన పాత ఉత్తర్వుల ప్రకారమే ముందుకు వెళ్లాలి. ఆ ఉత్తర్వులపైనే నిలబడి సమస్యను పరిష్కరించాలి' అని అన్నారు. అక్టోబర్ 4, 5 తేదీల్లో జరిగిన సమావేశాల్లో జస్టిస్ ధర్మాధికారి జారీచేసిన ప్రొసీడింగ్స్‌పై నిలబడకపోవడం శోచనీయమని తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల జాక్ చైర్మన్ శివాజీ, కన్వీనర్ అంజయ్య వాపోయారు. గంట గంటకూ తన అభిప్రాయాన్ని మార్చుకుంటూ తెలంగాణ ఉద్యోగులకు అన్యాయంచేసేవిధంగా వ్యవహరిస్తూ.. ఒకవిధంగా తెలంగాణ ఉద్యోగుల సహనాన్ని పరీక్షిస్తున్నారన్నారు. 'మీరు ఎన్నిరకాలుగా జాబితాలు తయారుచేసినా.. ఒక్కరిని కూడా తీసుకోబోం' అని ఆంధ్రా జేఎండీ చక్రధర్ రాజు చెప్పటంద్వారా కమిటీపై తన ఆధిపత్య ధోరణిని కొనసాగిస్తున్నారని.. తెలంగాణ రాక ముందు జరిగిన అన్యాయం.. వచ్చిన తర్వాత కూడా కొనసాగితే సహించేది లేదని జాక్ నేతలు హెచ్చరించారు. అంతేకాకుండా ఏపీ విద్యుత్ సంస్థల్లోని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులందరినీ తెలంగాణకు కేటాయించేలా వ్యవహరించడాన్ని టీ జాక్ కన్వీనర్ అంజయ్య వ్యతిరేకించారు. ఏపీలో ఎస్సీ, ఎస్టీలు పనిచేయడానికి పనికిరారా.. ఇదేం వివక్ష అని ప్రశ్నించారు. అక్టోబర్‌లో జరిగిన సమావేశాల్లో ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం 613 మందిని ఏపీకి, 504 మందిని తెలంగాణకు కేటాయించారని.. మరో 264 మంది ఏపీ ఉద్యోగుల సర్వీసు రికార్డులను పరిశీలించి తగిన సమాచారంతో డిసెంబర్ 14, 15 సమావేశాలకు రావాలని జస్టిస్ ధర్మాధికారి సూచించారు. ఇందుకు ఇరురాష్ట్రాల విద్యుత్ యాజమాన్యాలు అంగీకరించాయి. కాగా, శనివారం నాటి సమావేశంలో ఆంధ్రా యాజమాన్యాలు మళ్లీ వితండవాదానికి దిగాయని, మరోసారి శాంక్షన్ పోస్టులు, మార్గదర్శకాలంటూ సాగదీతకు దిగటం శోచనీయమని టీజాక్ ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆంధ్ర ఒత్తిళ్లకు తలొగ్గి ఏపీ విద్యుత్ ఉద్యోగులను తెలంగాణ సంస్థలకు బలవంతంగా కేటాయిస్తే.. పరిణామాలు తీవ్ర ఆందోళనకు దారితీస్తాయని పేర్కొన్నారు. ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం చొరవతీసుకుని.. ఏ రాష్ట్రం ఉద్యోగులు ఆ రాష్ట్రంలో పనిచేసే విధంగా సమస్యను పరిష్కరించాలని కోరారు.



శనివారం హైదరాబాద్‌లో జస్టిస్ ధర్మాధికారికి తెలంగాణ రాష్ట్ర పవర్ ఇంజినీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

### ప్లకార్డుల ప్రదర్శన, నినాదాలు

విద్యుత్ ఉద్యోగుల విభజన ఏకసభ్య కమిటీ జస్టిస్ ధర్మాధికారి మార్గదర్శకాలకు విరుద్ధంగా 582 మంది ఆంధ్ర ఉద్యోగులను తెలంగాణ విద్యుత్ సంస్థలకు.. ఆంధ్ర విద్యుత్ సంస్థలు కేటాయించడాన్ని నిరసిస్తూ.. ప్లకార్డులు ప్రదర్శించారు. ఆంధ్రా విద్యుత్ సంస్థలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తెలంగాణ రాష్ట్ర పవర్ ఇంజినీర్స్ అసోసియేషన్ (టీఎస్‌పీఈఏ) ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. టీఎస్‌పీఈఏ అధ్యక్షుడు పీ రత్నాకర్‌రావు, సదానందం ఆధ్వర్యంలో కిరణ్‌కుమార్, జనప్రియ, శివకుమార్, సురేశ్, వెంకటేశ్ తదితరులు స్థానికత ఆధారంగానే విద్యుత్ ఉద్యోగుల విభజన చేయాలని జస్టిస్ ధర్మాధికారికి వినతిపత్రం అందించారు. ఏ ప్రాంత ఉద్యోగులు వారి ప్రాంతంలోనే పనిచేయాలని నినాదాలుచేశారు. ఈ సమావేశంలోనే విభజనపై తుది ఆదేశాలు జారీచేయాలని కోరారు.

## ఇక నెలావారీ నీటి లెక్కలు

రెండు రాష్ట్రాల ఇంజినీర్లతో ప్రతి నెలా సమావేశం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** కృష్ణా బేసిన్‌లో రెండు తెలుగు రాష్ట్రాల నీటివినియోగ లెక్కలపై బోర్డు అధికారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నట్లు తెలుస్తున్నది. నీటివినియోగ లెక్కలపై స్పష్టత లేకపోవడంతో ఇకపై నెలవారీగా లెక్కలు సరిచూసుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం. తాజా నీటి సంవత్సరంలో రెండు రాష్ట్రాల నీటివినియోగం లెక్కల మధ్య ఏమాత్రం పొంతన లేకపోవడంపై.. ఇటీవల బోర్డు అధికారులు ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకంగా లేఖ రాశారు. ఒకవైపు బోర్డు ఇచ్చిన అనుమతికి మించి నీటిని వాడుకోవడంతోపాటు రెండు రాష్ట్రాల మధ్య దామాషా నిర్వహణ కూడా సరిగా లేకపోవడంతో నీటి సంవత్సరం ముగింపులో ఇబ్బందులు రావచ్చని అంచనావేస్తున్నారు. ఈ క్రమంలో గతంలో రెండుదఫాలుగా రెండు రాష్ట్రాల ఇంజినీర్లతో సమావేశమై నీటి వినియోగ లెక్కలపై సమీక్షించినా ఫలితం లేకపోయింది. దీంతో బోర్డు సమావేశంలో నీటి లెక్కల్ని కొలిక్కి తెచ్చేందుకు రెండురాష్ట్రాల అధికారులు ఏకాభిప్రాయం వ్యక్తంచేశారు. ఈక్రమంలో కృష్ణాబోర్డు సమావేశం ఏర్పాటుచేయడానికి ముందుకు వచ్చినప్పటికీ.. ఇప్పటికి రెండుసార్లు వాయిదాపడింది. బోర్డు సమావేశంతో ముడిపెడితే నీటి లెక్కలు తేలేది కష్టమని భావించిన అధికారులు ఇకనుంచి నెలవారీగా నీటిలెక్కల్ని సరిచూసుకోవాలనే విధానాన్ని అమలుచేసేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. ప్రతి నెలా రెండు రాష్ట్రాల వినియోగలెక్కల్ని ఆయా రాష్ట్రాల ఇంజినీర్లతో సమావేశమై సరిచూసుకోవాలని యోచిస్తున్నారు. ఈ ప్రతిపాదనను రెండు రాష్ట్రాల ముందు ఉంచినట్లు కూడా తెలిసింది.

# సమత కేసులో చార్జిషీట్ దాఖలు

ఆదిలాబాద్‌లో ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో రేపట్నుంచి విచారణ ప్రారంభం



శనివారం ఆదిలాబాద్‌లోని ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయడానికి వెళ్తున్న ఆసిఫాబాద్ ఎస్పీ మల్లారెడ్డి

**ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ:** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండలం లో సమతపై జరిగిన లైంగికదాడి, హత్య కేసు చార్జిషీటును శనివారం ఆ జిల్లా ఎస్పీ మల్లారెడ్డి ఆదిలాబాద్‌లో ఏర్పాటుచేసిన ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో దాఖలుచేశారు. సోమవారం నుంచి ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారణ కొనసాగనున్నది. నవంబర్ 24న సమతను ఆమె భర్త ఎల్లపటార్ వద్ద వ్యాపారం నిమిత్తం దింపివెళ్లారు. సమత ఇంటికి తిరిగి వస్తుండగా ముగ్గురు దుండగులు రోడ్డు పక్కకు లాక్కెళ్లి లైంగికదాడి చేశారు. ఆ తర్వాత ముళ్ల పొదల్లోకి తీసుకెళ్లి హత్యచేశారు. రాత్రివరకు సమత ఇంటికి రాకపోవడంతో భర్త లింగాపూర్ పీఎస్‌లో ఫిర్యాదుచేశారు. మిస్సింగ్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టగా, మరుసటి రోజు ఎల్లపటార్, రామ్‌నాయక్‌తండాల సరిహద్దులో సమత మృతదేహం లభించింది. కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు 150 పేజీల్లో చార్జిషీట్, 12 పేజీల్లో సపోర్టు డాక్యుమెంట్లు దాఖలుచేశారు. 42 మంది సాక్షుల వద్ద ఆధారాలు సేకరించారు. ఒకటి నుంచి ఏడు పేజీల వరకు కుటుంబసభ్యుల స్టేట్‌మెంట్, ఎనిమిది నుంచి 30 పేజీల వరకు సాక్షుల ఆధారాలు, గ్రామస్థులు, పంట పొలాల్లోని కూలీల స్టేట్‌మెంట్‌ను రికార్డుచేశారు. 31 నుంచి 44 పేజీల వరకు గ్రూప్ ఆఫ్ డాక్టర్స్, పోలీసులు, తాసిల్దార్లు, వివిధ డిపార్ట్‌మెంట్ల అధికారులు, మృతదేహం చూసిన వ్యక్తి స్టేట్‌మెంట్ రికార్డు చేసుకున్నారు. ఆ తర్వాత ముగ్గురు నిందితులను గుర్తించారు. ఏ-1 షేక్ బాబా వద్ద కత్తి, ఏ-2 షేక్ షాబొద్దీన్ వద్ద మృతురాలి సెల్‌ఫోన్, ఏ-3 షేక్ ముగ్దుం వద్ద మృతురాలి వస్తువులు, నగలను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. కాగా, నిందితుల తరపున ఎవరూ వాదించవద్దంటూ బార్ అసోసియేషన్ నాయకులు తీర్మానం చేశారు.

### సమత మామ గుండెపోటుతో మృతి



టేకు ఎల్లయ్య (ఫైల్)

**ఖానాపూర్:** సమతపై లైంగికదాడి, హత్య నేపథ్యంలో తీవ్ర మనస్తాపానికి గురైన ఆమె మామ ఎల్లయ్య శనివారం గుండెపోటుతో మృతిచెందారు. 20 రోజులుగా ఆ కుటుంబసభ్యులు మనోవేదనతో ఉన్నారని, ఘటనపై సమత మామ తీవ్ర విషాదంలో ఉన్నట్టు స్థానికులు పేర్కొన్నారు. శుక్రవారం జాతీయ బాలల హక్కుల కమిషన్ సభ్యులు బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. వారితో సమత కుటుంబసభ్యులు వారి కుటుంబ పరిస్థితిని వివరించడంతోపాటు న్యాయంచేయాలని వేడుకున్నారు.

## ఆయేషా మృతదేహానికి రీపోస్ట్‌మార్టం

- అవశేషాలు హైదరాబాద్ గాంధీ దవాఖానకు తరలింపు
- న్యాయంకోసం మతాన్ని ఎదిరించాం: ఆయేషా తల్లి

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** పన్నేండేండ్ల కింద విజయవాడలో సంచలనం సృష్టించిన ఆయేషామీరా కేసు దర్యాప్తులో సీబీఐ వేగం పెంచింది. ఆయేషా మృతదేహానికి ఏపీ తెనాలిలోని చెంచుపేట శ్మశానవాటికలో శనివారం రీపోస్ట్‌మార్టం నిర్వహించారు. సీబీఐ ఎస్పీ విమల్ ఆదిత్య, కుటుంబసభ్యుల సమక్షంలో మృతదేహాన్ని వెలికితీసి ఆనవాళ్లను ఫోరెన్సిక్ నిపుణులు నమోదుచేశారు. ఆయేషా పుర్రె, అస్థికలపై చిట్లిన గాయాలను గుర్తించారు. ఎముకల నుంచి అవశేషాలను సేకరించారు. వాటిని ప్రత్యేక బాక్స్‌లో ఉంచి సీలుచేసి భద్రత నడుమ హైదరాబాద్‌లోని గాంధీ దవాఖానకు పరిశీలనకు పంపినట్టు తెనాలి తాసిల్దార్ రవిబాబు తెలిపారు. ఫోరెన్సిక్ బృందం ఇచ్చే నివేదిక మేరకు సీబీఐ విచారణ చేపట్టనున్నది.

### ఇదీ అసలు కేసు

2007 డిసెంబర్ 27న విజయవాడలో జరిగిన ఆయేషా హత్యోదంతం అప్పట్లో సంచలనం సృష్టించింది. ఈ కేసులో నిందితుడిగా సత్యంబాబును 2008 ఆగస్టు 11న పోలీసులు అరెస్టుచేశారు. విచారణ చేపట్టిన విజయవాడ మహిళా సెషన్స్ ప్రత్యేక న్యాయస్థానం 2010లో సత్యంబాబుకు 14 ఏండ్ల జైలు శిక్ష విధించింది. 2017 మార్చి 31న సత్యంబాబును నిర్దోషిగా తేల్చుతూ హైకోర్టు తీర్పునిచ్చింది. ఎనిమిదేండ్ల జైలు శిక్ష తర్వాత సత్యంబాబు విడుదలయ్యారు. 2018 నవంబర్ 29న హైకోర్టు సీబీఐ విచారణకు ఆదేశించింది. 2019 జనవరిలో సీబీఐ విచారణ ప్రారంభమైంది. సీబీఐ విచారణలో భాగంగా శనివారం ఆయేషామీరా మృతదేహానికి రీపోస్టుమార్టం నిర్వహించారు.

### చట్టాలన్నీ బూటకం: ఆయేషా తండ్రి

చట్టాలన్నీ బూటకమని ఆయేషా తండ్రి ఇక్బాల్ వ్యాఖ్యానించారు. రాజకీయ నాయకులు డ్రామాలుచేస్తున్నారని మండిపడ్డారు. తమకు న్యాయంచేయాలని డిమాండ్‌చేశారు. ఆయేషా రీపోస్టుమార్టం అనంతరం ఇక్బాల్ మాట్లాడుతూ.. ఘటన జరిగిన 12 ఏండ్లకు నమూనాలు తీసుకుంటే ఎలా ఉపయోగపడుతాయని ప్రశ్నించారు. మ్యానువల్‌గా విచారణ జరిపితే నిందితుడిని సులభంగా గుర్తించవచ్చన్నారు. ఆయేషా కేసులో ఆధారాలను నిర్వీర్యంచేశారని ఆరోపించారు. ఆయేషా తల్లి మాట్లాడుతూ.. అధికారులకు పూర్తిగా సహకరిస్తున్నామన్నారు. రీపోస్టుమార్టంకు తమ మత పెద్దలు ఒప్పుకోలేదని, ఇలా చేయకూడదని ఖురాన్‌లో రాసున్నదని చెప్పారు. కానీ న్యాయంకోసం మతాన్ని ఎదిరించి సహకరించామన్నారు.

## ట్రైనీ ఐపీఎస్ మహేశ్వర్‌రెడ్డిపై వేటు

- భార్య ఫిర్యాదు మేరకు తాత్కాలిక సస్పెన్షన్
- ప్రేమించి పెళ్లాడి ముఖం చాటేసిన మహేశ్వర్‌రెడ్డి
- కేసు నుంచి విముక్తి పొందితే మళ్లీ అవకాశం: కేంద్ర హోంశాఖ



తాళి కడుతున్న మహేశ్వర్‌రెడ్డి (ఫైల్)

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ట్రైనీ ఐపీఎస్ కేవీ మహేశ్వర్‌రెడ్డిని శిక్షణ నుంచి తాత్కాలికంగా సస్పెండ్ చేశారు. ప్రేమించి పెండ్లి చేసుకున్న తనకు విడాకులిస్తానని మహేశ్వర్‌రెడ్డి వేధిస్తున్నట్టు ఆయన భార్య ఫిర్యాదుచేయడంతో కేంద్ర హోంశాఖ ఈ చర్య చేపట్టింది. అక్టోబర్ 27న యువతి ఫిర్యాదుతో హైదరాబాద్ జవహర్‌నగర్ పోలీసులు ఐపీసీ సెక్షన్ 498-ఏ, 323, 506, 3(1), 3(ఆర్), 3(ఎస్), 3(2)(వి)(ఏ) ఆఫ్ ఎస్సీ, ఎస్టీ పీవోఏ యాక్ట్ కింద కేసులు నమోదుచేశారు. దర్యాప్తు పూర్తయ్యేవరకు మహేశ్వర్‌రెడ్డి ఆఫర్ ఆఫ్ అపాయింట్‌మెంట్‌ను రద్దుచేస్తున్నామని, తదుపరి ఉత్తర్వులు జారీచేసేవరకు సస్పెన్షన్ అమల్లో ఉంటుందని కేంద్ర హోంశాఖ డైరెక్టర్ ఏకే సరన్ వెల్లడించారు. కేసు నుంచి విముక్తి పొందితే మళ్లీ ట్రైనీ ఐపీఎస్‌గా అవకాశమిస్తామని తెలిపారు.

### కేసు నేపథ్యమిదీ..

మహేశ్వర్‌రెడ్డి ఓయూలో ఇంజినీరింగ్ చదివే సమయంలో కీసరకు చెందిన ఓ యువతితో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారడంతో 8 ఏండ్ల తర్వాత గతేడాది ఫిబ్రవరిలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో వివాహం చేసుకున్నారు. మహేశ్వర్‌రెడ్డి ఐపీఎస్‌కు ఎంపికైన తర్వాత తనకు విడాకులు ఇచ్చి కట్నం కోసం మరో అమ్మాయిని పెండ్లి చేసుకోవాలని చూస్తున్నాడని యువతి ఇటీవల పోలీసులకు ఫిర్యాదు చేసింది.




# జాతీయవాదమే సోపానం

విశ్లేషణ

**అన్నా కిమ్**

2019 ఎన్నికలకు ముందే దేశ ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా మారింది. నిరుద్యోగం, ఆర్థిక మందగమనాలను పెద్దనోట్ల రద్దు మరింత అధ్వాన్నంగా మార్చింది. వాహనాల అమ్మకాలు తగ్గాయి. రైతులు కష్టాల పాలయ్యారు. కానీ ఈ అంశాలేవీ మోదీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ భారీ మెజారిటీతో అధికారంలోకి రాకుండా అడ్డుకోలేకపోయాయి. బీజేపీకి అధికారం దక్కదని కొందరు జోస్యం చెప్పారు. కానీ బీజేపీ మరింత ఎక్కువ మెజారిటీతో అధికారానికి వచ్చింది. ఈ విజయానికి అనేక కారణాలు ఉండవచ్చు. కానీ బీజేపీ అనేక ఉద్వేగభరిత అంశాలతో జాతీయవాదాన్ని అల్లుకోవడమనేది ప్రధాన కారణం. ఈ జాతీయవాద కథనం మెజారిటీగా ఉన్న హిందువులను మెప్పించింది. అన్ని సామాజికవర్గాలు– అగ్రకులాలు, బీసీలు, ఎస్సీ ఎస్టీలు, రైతులు బీజేపీకి ఓటు వేయడం గమనార్హం. ఇంతకూ బీజేపీ ప్రవచిస్తున్న జాతీయవాదానికి ప్రధానాంశాలు ఏమిటనేవి పరిశీలించాలి.

**సాంస్కృతిక జాతీయవాదం:** జాతి వాస్తవికమైనదనీ, ప్రజలందరికీ ఉమ్మడిగా జాతి లక్షణాలుంటాయనే సూత్రం ఆధారంగా జాతీయతావాదం నిలబడుతుంది. కానీ ఎంతో వైవిధ్యం గల భారత్‌లో ఈ వాదన నిలువడం కష్టం. ఉమ్మడి వలసవాద చరిత్ర కాంగ్రెస్‌కు, బీజేపీకి ఉపయోగపడ్డది. కానీ బీజేపీ సాంస్కృతిక జాతీయవాదాన్ని ముందుకుతెచ్చింది. ఒకప్పటి హిందు జాతి, హిందు జాతి అస్తిత్వం, గర్వదాయకమైన ఉమ్మడి భాషా వారసత్వం, సంస్కృతి, భూ భాగాన్ని బీజేపీ జాతీయవాదంగా ప్రచారం చేసింది. ఈ జాతీయవాదం హిందుత్వగా ప్రాచుర్యం పొందింది. బీజేపీ ప్రభుత్వం పాఠశాలల్లో సంస్కృతాన్ని ప్రోత్సహించడం, యోగా, ఆయుర్వేదాల వ్యాప్తికి కృషిచేయడం ఇందుకు ఉదాహరణలు. బీజేపీ మ్యానిఫెస్టోలలో ఇటువంటి జాతీయవాద అంశాలు నిండి ఉంటాయి. బీజేపీ 2009 మ్యానిఫెస్టోలో అద్వానీ నాయకత్వాన్ని ప్రశంసిస్తూ– 'స్వాతంత్ర్యానంతరం అత్యంత భారీ ఉద్యమమైన అయోధ్య ఉద్యమాన్ని ఆయన నడిపించారు. సాంస్కృతిక జాతీయవాదం, నిజమైన లౌకికవాదం మీద శక్తిమంతమైన చర్చను లేవనెత్తారు' అని పేర్కొన్నది. ఇక్కడ నిజమైన లౌకికవాదం అంటే మతపరమైన జాతీయవాదమే. కాంగ్రెస్ పార్టీ హిందువుల ప్రయోజనాలను పణంగా పెట్టి మైనారిటీలను బుజ్జగిస్తున్నదని చెప్పడానికి ఈ నిజమైన లౌకికవాదం అనే పదం వాడింది. కొన్నేండ్లుగా ఈ జాతీయవాద భావనను బీజేపీ ముందుకుతెస్తున్నది.

2014 నుంచి కాంగ్రెస్ పార్టీపై పోరాడే క్రమంలో ఆ పార్టీ చేసిన తప్పులను చక్కదిద్దుతామని బీజేపీ తన మ్యానిఫెస్టోలో చెప్పుకొచ్చింది. అది అవినీతి, అధిక ధరల వంటి సమస్యలను ఎత్తిచూపింది. అయితే మైనారిటీలకు కూడా మ్యానిఫెస్టోలో కొన్ని భాగాలను కేటాయించింది. సమాన అవకాశాలు, వక్ఫ్ బోర్డుల సాధికారత, ఉర్దూకు ప్రోత్సాహం, మతాల మధ్య పరస్పర విశ్వాసం, సామరస్యం, సంప్రదింపులకు శాశ్వత యంత్రాంగం ఏర్పాటు వంటివి మ్యానిఫెస్టోలో ప్రస్తావించింది. 2019 మ్యానిఫెస్టోలో మాత్రం ఈ అంశాలు లేవు. జాతీయవాద లక్ష్యాలు ప్రధానాంశాలయ్యాయి.

**అయోధ్యలో రామాలయం, కశ్మీర్ హోదా:** జాత్యభిమానాన్ని పేర్చడానికి కొన్ని అంశాలు ఇటుకల మాదిరిగా పనిచేస్తాయి. అయోధ్యలో రామాలయ నిర్మాణం ప్రధానాంశంగా ముందుకొచ్చింది. బీజేపీ పెరుగుదలలో బాబ్రీ మసీదు– రామాలయ ఉద్యమం చెప్పుకోదగినది. ఈ వాస్తవాన్ని బీజేపీ ఏనాడూ విస్మరించలేదు. 1996 నుంచి 2019 వరకు ప్రతి ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రస్తావిస్తూనే ఉన్నది. 1999 మ్యానిఫెస్టోలో భారతీయ హృదయాల్లో శ్రీరాముడు కొలువై ఉంటాడని అయోధ్యలో తక్షణం రామాలయ నిర్మాణం చేపట్టవలసి ఉన్నదని బీజేపీ పేర్కొన్నది. బీజేపీ చివరికి ఈ మాట నిలబెట్టుకున్నది. నవంబర్‌లో సుప్రీంకోర్టు తీర్పును బీజేపీ, ఆరెస్సెస్ హృదయపూర్వకంగా స్వీకరించాయి. కశ్మీర్ ప్రత్యేక హోదా అంశాన్ని బీజేపీ 2009లో పన్నెండు సార్లు, 2014లో ఆరు సార్లు, 2019లో ఆరు సార్లు ప్రస్తావించింది. కశ్మీరీ పండితులను తిరిగి కశ్మీర్‌లో స్థిరపరుచాలని, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీరీ నుంచి వలస వచ్చినవారి హక్కులను కాపాడాలని స్పష్టపరిచింది. 2019 ఎన్నికలు ముగియగానే బీజేపీ ఈ వాగ్దానాలను అమలుచేయడానికి పూనుకున్నది. 370 అధికరణాన్ని తొలిగించింది. జమ్ము–కశ్మీర్‌ను, లడాఖ్‌ను రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించి పూర్తి కేంద్రం అదుపులోకి తెచ్చుకున్నది.

**జాతీయ భద్రత:** బీజేపీ ఎన్నికల ప్రచారాల్లో జాతీయ భద్రత ప్రధానాంశంగా ముంచెత్తుతుంది. 2009 ఎన్నికల మ్యానిఫెస్టోలో జాతీయ భద్రత పట్ల ఆందోళన వ్యక్తంచేసింది. భారీగా ఉన్న హిందువుల భద్రతను ప్రత్యేకించి పేర్కొన్నది. కాంగ్రెస్ పార్టీ హిందువుల భద్రతకు హామీ ఇవ్వలేకపోయిందనీ,ఉగ్రవాద నిరోధక చట్టాన్ని రద్దుచేసిందని ఆరోపించింది. ఈసారి జాతీయ భద్రతను మళ్ళా ప్రధాన నినాదంగా చాటింది. 'మేం పాకిస్థాన్‌లోని ఉగ్రవాదులపై సర్జికల్ దాడి చేశామని, వైమానిక దాడులు సాగించామని, తద్వారా భారత్ తనను తాను రక్షించుకోగలదనే సందేశాన్ని ప్రపంచానికి చాటగలిగామని ప్రధాని మోదీ మే 8వ తేదీన హర్యానాలో ప్రసంగిస్తూ అన్నారు. ఈ సందేశం ఓటర్లకు స్పష్టంగా చేరింది. జాతీయ భద్రత ఎప్పుడైనా ఓట్లు కురిపిస్తుంది. పుల్వామా ఉగ్రవాద దాడి అనంతరం పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై దాడి గురించి విన్నారా అని ఒక సర్వేలో అడిగినప్పుడు 76.2 శాతం తెలుసునని అన్నారు. అదే వివాదాస్పద రాఫెల్ విమానాల ఒప్పందం గురించి అడిగినప్పుడు యాభై శాతం మాత్రమే తెలుసునని చెప్పారు. రాఫెల్ ఆరోపణల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ చౌకీదార్ చోర్ హై నినాదాన్ని ఇచ్చింది. కానీ 1971లో ఇందిరా హటావో మాదిరిగా ఈ నినాదం పెద్దగా పేలలేదు. ఇందిరాగాంధీ వారసత్వం గల కాంగ్రెస్ పార్టీ ఈ విషయాన్ని గ్రహించాల్సింది.

> సరిహద్దుకు సమీపంగా ఉన్న ప్రాంతాల 'సాంస్కృతిక, భాషా అస్తిత్వాన్ని' కాపాడటం బీజేపీకి ఈ ఏడాది ప్రధాన అజెండా అయింది. ఈ వివాదం కొత్తది కాదు. తాము అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అక్రమ వలసదారులను గుర్తించి, నిర్బంధించి వెనుకకు పంపుతామని, ఇందుకు భారీ కార్యక్ర మం చేపడుతామని 2009 మ్యానిఫెస్టోలోనే బీజేపీ హామీ ఇచ్చింది. 2019 ఎన్నికల మ్యానిఫెస్టోలో ఈ వాగ్దానాన్ని మళ్ళా చేయడంతో పాటు జాతీయ పౌర పట్టికను పూర్తిచేస్తామనే మాటను జోడించింది. అక్రమ వలసలు ఆయా ప్రాంతాల సాంస్కృతిక, భాషా అస్తిత్వానికి, ప్రజల జీవన విధానానికి, ఉపాధికి ముప్పుగా పరిణమించాయని బీజేపీ ఈ మ్యానిఫెస్టోలో ఆందోళన వెలిబుచ్చింది. జాతీయ పౌర పట్టిక అంటే నిజమైన పౌరుల జాబితా తయారుచేయడం. ఇప్పటివరకు ఇటువంటి పట్టిక ఈశాన్య భారతంలోని ఒక అస్సాంకు మాత్రమే ఉన్నది. 2016లో అస్సాంలో అసెంబ్లీ ఎన్నికల అనంతరం జరిగిన ఒక సర్వేలో పాల్గొన్న 50.8 శాతం మంది ఈ పౌర పట్టిక వల్ల విదేశీయుల సమస్య పరిష్కారం అవుతుందని అభిప్రాయపడ్డారు.

**అక్రమ వలసలు:** సరిహద్దుకు సమీపంగా ఉన్న ప్రాంతాల 'సాంస్కృతిక, భాషా అస్తిత్వాన్ని' కాపాడటం బీజేపీకి ఈ ఏడాది ప్రధాన అజెండా అయింది. ఈ వివాదం కొత్తది కాదు. తాము అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అక్రమ వలసదారులను గుర్తించి, నిర్బంధించి వెనుకకు పంపుతామని, ఇందుకు భారీ కార్యక్రమం చేపడుతామని 2009 మ్యానిఫెస్టోలోనే బీజేపీ హామీ ఇచ్చింది. 2019 ఎన్నికల మ్యానిఫెస్టోలో ఈ వాగ్దానాన్ని మళ్ళా చేయడంతో పాటు జాతీయ పౌర పట్టికను పూర్తిచేస్తామనే మాటను జోడించింది. అక్రమ వలసలు ఆయా ప్రాంతాల సాంస్కృతిక, భాషా అస్తిత్వానికి, ప్రజల జీవన విధానానికి, ఉపాధికి ముప్పుగా పరిణమించాయని బీజేపీ ఈ మ్యానిఫెస్టోలో ఆందోళన వెలిబుచ్చింది. జాతీయ పౌర పట్టిక అంటే నిజమైన పౌరుల జాబితా తయారుచేయడం. ఇప్పటివరకు ఇటువంటి పట్టిక ఈశాన్య భారతంలోని ఒక అస్సాంకు మాత్రమే ఉన్నది. 2016లో అస్సాంలో అసెంబ్లీ ఎన్నికల అనంతరం జరిగిన ఒక సర్వేలో పాల్గొన్న 50.8 శాతం మంది ఈ పౌర పట్టిక వల్ల విదేశీయుల సమస్య పరిష్కారం అవుతుందని అభిప్రాయపడ్డారు. అస్సాం వెలుపలి నుంచి వచ్చినవారు స్థానిక ప్రజల జీవన విధానాన్ని, సంస్కృతిని దెబ్బతీస్తారని 60.2 శాతం అభిప్రాయపడ్డారు. మత అణిచివేతను తప్పించుకోవడానికి వచ్చిన వారికి ఆశ్రయం ఇవ్వడానికి పౌరసత్వ చట్టాన్ని సవరిస్తామని కూడా 2019 మ్యానిఫెస్టోలో బీజేపీ వాగ్దానం చేసింది. ఇందులో హిందువులు, జైనులు, బౌద్ధులు, సిక్కులు అని ప్రత్యేకించి వివరించింది. ఈ వాగ్దానం బంగ్లాదేశ్ వచ్చిన హిందువులకు పౌరసత్వం ఇవ్వడానికేనని, దీనివల్ల తమ ప్రాంతంలో స్థానికులు మైనారిటీలో పడిపోతారని ఈశాన్యంలో ఆందోళన వ్యక్తమైంది. ఈ వాగ్దానాలు చేసిన నాటినుంచి బీజేపీ క్రమంగా జాతీయవాద స్వరం పెంచింది. హిందుత్వ నినాదాన్ని మరింత పదునెక్కించింది. 2004 దార్శనిక పత్రంలో, 2014 ఎన్నికల మ్యానిఫెస్టోలో బీజేపీ అభివృద్ధి లక్ష్యాలను వివరించింది. ఇందులో కూడా మైనారిటీలకు ఒక విభాగం కేటాయించింది. ఈసారి ఎన్నికల మ్యానిఫెస్టోలో గెలుపు మంత్రమైన హిందుత్వ ప్రధానాంశమైంది. ఈ జాతీయతావాదం ఆర్థిక పరిస్థితుల సమస్యను అధిగమించి ముందుకువచ్చింది.

**(వ్యాసకర్త: జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ రాజకీయ విభాగంలో పరిశోధకురాలు)**

'ది డిప్లొమాట్' సౌజన్యంతో...

# 'దిశ' దిశను నిర్దేశించింది

విశ్లేషణ



**ఆర్‌సీ కుమార్**

సమాచార స్వేచ్ఛ అనేది మనప్రాథమికహక్కు. ఐక్యరాజ్యసమితి చెప్పిన అన్ని స్వేచ్ఛలకు అది మూలం. రాజ్యాంగంలోని 19వ నిబంధన భావ ప్రకటన, వాక్ స్వాతంత్ర్యాన్ని కల్పిస్తున్నది. అందుకే 12ఏండ్ల కిందట జరిగిన ఆయేషా హత్యకేసు విచారణలో వైఫల్యాలను ఎండగడుతూ, ఏడేండ్ల కిందట జరిగిన నిర్భయ కేసులో నిందితులకు విధించిన శిక్షలో జాప్యాన్ని ఆక్షేపిస్తూ, ఈ నెలలో దిశకు జరిగిన అన్యాయాన్ని ఖండిస్తూ, సోషల్ మీడియా వేదికగా పౌరసమాజం ఆక్రోశాన్ని వెళ్లగక్కుతున్నది.

సమాజంలో జరిగే అకృత్యాలను, అఘాయిత్యాలను కనిపెట్టి నివారించదగిన చట్టపరమైన యంత్రాంగానికి కొన్ని అధికారాలున్నాయి. వాటికి సంబంధించిన సమాచారాన్ని సేకరించి నిజానిజాలు నిగ్గు తీసే ప్రయత్నాల్లో భాగంగా భావవ్యక్తీకరణ చేయడానికి ప్రతి పౌరుడికి అర్హత, హక్కు ఉన్నది. అయితే దాన్ని ఆసరాగా చేసుకొని కొన్ని నిరాధార వార్తల ఆధారంగా ప్రభుత్వ యంత్రాంగాన్ని పోలీసు సిబ్బందిని ఇబ్బంది పెడుతూ ప్రచారాలు చేయడం సరికాదు.

దిశ ఉదంతం విషయంలో రాష్ట్రంలోనే గాక దేశవ్యాప్తంగా నిరసన జ్వాలలు పెల్లుబికినవి. అవి పోలీసు వారికి వాటి సెగదలిగే వరకూ, ఎన్‌కౌంటర్ జరిగిన గడియ నుంచి అదే ప్రజానీకం తెలంగాణ పోలీసు సిబ్బందిపై ప్రశంసలు కురిపించారు. దీనిపై కొన్ని విమర్శలు కూడా తలెత్తాయి. అయితే అవి ప్రశంసల వెల్లువలో కొట్టుకుపోయాయి. దేశవ్యాప్తంగా మహిళలపై అకృత్యాలు పెరిగిపోతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ మధ్యనే ఒక అధ్యయనం నిర్వహించింది. మహిళలపై లైంగికదాడులకు పాల్పడే వారికి మరణశిక్ష విధించాలని 68 శాతం మంది మహిళలు అభిప్రాయపడ్డారు.

ఎన్‌కౌంటర్‌కు దారితీసిన పరిస్థితులు, నిజానిజాలు వెలికితీసే ప్రయత్నంలో కొందరు స్వయం ప్రకటిత మేధావులు, మరికొందరు చెబుతున్న వ్యాఖ్యలను ఉదహరిస్తూ ఆటవిక న్యాయం కుదరదంటూ సోషల్ మీడియాలో సందేశాలు పంపుతున్నారు. నిజాలు నిగ్గుదేల్చడానికి సిట్ ఏర్పాటు చేయడమే కాకుండా, మానవ హక్కుల కమిషన్, హైకోర్టు ఇప్పటికే చర్యలు చేపట్టింది. న్యాయసూత్రాల ప్రాతిపదికపై విచారణ చేస్తున్నారు. జరిగిన సంఘటనల నేపథ్యంలో సమాజం ప్రధానంగా రెండు అంశాలపై దృష్టిసారించాలి. మొదటిది మానవ మృగాలైన నిందితులకు విధించిన, విధించదలచిన శిక్షలపై సత్వర చర్యలు తీసుకోవాలి. రెండోది నేర నియంత్రణకు జాగ్రత్తలు తీసుకోవాలి. ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో త్వరితగతిన తీర్పు వెలువడినా, అనేక ట్రయల్ కోర్టులు, జిల్లా కోర్టు, హైకోర్టు, సుప్రీంకోర్టు ఆ పైన రాష్ట్ర పతి క్షమాభిక్ష వంటి అవకాశాలుండనే ఉన్నాయి.

దోషులకు కఠినమైన శిక్షలు పడేలా చట్టాలకు పదును పెట్టి మార్పుచేయాలి. న్యాయస్థానాల్లో ఇటువంటి కేసుల పరిష్కారంలో జాప్యాన్ని తొలిగించి సత్వర న్యాయాన్ని అందించాల్సిన అవసరాన్ని రాష్ట్ర మంత్రివర్యులు కేటీఆర్ ఇప్పటికే కేంద్రం దృష్టికి తీసుకొచ్చారు. ఈ దిశగా సుదీర్ఘమైన చర్చలూ మొదలయ్యాయి. అయితే చట్టాలను కఠినతరం చేసినంత మాత్రాన మహిళలపై అఘాయిత్యాలు నియంత్రించవచ్చు అనుకోవడం సరికాదని ఇటీవల ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అభిప్రాయపడ్డారు. అందుకు ఉదాహరణగా నిర్భయ చట్టాన్ని గుర్తుచేశారు. అయినా మహిళలపై లైంగికదాడులు ఆగడం లేదని వాపోయారు. చట్టాలను కఠినతరం చేయడమంటే అటువంటి నేరస్థులందరికీ తప్పనిసరిగా ఉరిశిక్షలు మాత్రమే విధించేలా మార్చాలని కాదు. శిక్షలను అమలు పరుచడంలో జాప్యాన్ని నివారించాలని రాష్ట్రాధినేతలు, ప్రజల కోరిక. అదే నిర్భయ కేసులో నిందితులకు పడిన ఉరిశిక్ష అమలుకు ఏడేండ్ల నుంచి చట్టపరిధిలో తాత్సారం జరుగుతున్నది. ఈ పరిస్థితుల దృష్ట్యా దిశ కేసుతో నిర్భయ కేసు మరోసారి తెరమీదికి వచ్చింది. దిశ కేసులో జరిగిన పరిణామాలు మనకి దిశానిర్దేశం చేస్తూ కొన్ని సంస్కరణలకు దారితీశాయి. వాటిలో ముఖ్యమైనవి.. 1.జీరో ఎఫ్ఐఆర్ నమోదుపై వెలువడిన ఉత్తర్వులు. 2.మహిళల పనివేళల్లో రాత్రి 8 గంటల తర్వాత విరామం. 3.పోక్సో చట్టం కింద నమోదైన కేసులలో దర్యాప్తు రెండునెలల్లో పూర్తయ్యేలా, విచారణ ఆరునెలల్లో పూర్తయ్యేలా చర్యలు చేపట్టినట్టు కేంద్ర న్యాయశాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ ప్రకటించారు. ఇప్పుడు మన ముందున్న సవాళ్ళు, సమస్య మూలాల్లోకి వెళ్లి చర్చించాలి. మహిళలపై జరుగుతున్న లైంగికదాడులను సమర్థవంతంగా నిరోధించడానికి ఏం చేయాలనే దిశగా మేధోమథనం జరుగాలి. ప్రభుత్వ యంత్రాంగానికి, అధినేతలకు నిబద్ధత ఉండాలని ఉపన్యాసాలిస్తూ ప్రభుత్వం మీదికి నెపాన్ని నెట్టేస్తే సరిపోదు. అదేవిధంగా సమర్థవంతమైన పోలీసింగ్, నిఘా కెమెరాలు అవసరమే. కానీ వాటితో మాత్రమే నేరాలు పూర్తిస్థాయిలో నియంత్రించబడలేవు.

విలువలతో కూడిన సంప్రదాయాలను మనమంతా పరిరక్షించుకోవాలి. పిల్లలకు కౌమార దశలోనే కుటుంబ సంబంధాలు, పౌరధర్మాల ప్రాముఖ్యాన్ని తెలియజేయాలి. వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యతను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గుర్తించాలి. మద్యపానాన్ని, మాదకద్రవ్యాల వాడకాన్ని నియంత్రించే దిశగా స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వాలు పాటుపడాలి. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలి. వారిని సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములను చేసేవిధంగా ప్రోత్సహించాలి. విద్యార్థులకు సంస్కారాన్ని, నడవడికను ప్రసాదించే విద్యావిధానాన్ని రూపొందించాలి. అప్పుడే పతనమౌతున్న నైతిక విలువలను కాపాడుకోగలుగుతాం. సమాజంలో తలెత్తుకొని తిరిగేలా మహిళలను చూడగలుగుతాం.

> విలువలతో కూడిన సంప్రదాయాలను మనమంతా పరిరక్షించుకోవాలి. పిల్లలకు కౌమార దశలోనే కుటుంబ సంబంధాలు, పౌరధర్మాల ప్రాముఖ్యాన్ని తెలియజేయాలి. వారిని మంచిపౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యతను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గుర్తించాలి. మద్యపానాన్ని, మాదకద్రవ్యాల వాడకాన్ని నియంత్రించే దిశగా స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వాలు పాటుపడాలి. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలి. వారిని సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములను చేసేవిధంగా ప్రోత్సహించాలి. విద్యార్థులకు సంస్కారాన్ని, నడవడికను ప్రసాదించే విద్యావిధానాన్ని రూపొందించాలి. అప్పుడే పతనమౌతున్న నైతిక విలువలను కాపాడుకోగలుగుతాం.




1971-72లో తూర్పు పాకిస్థాన్ నుంచి దేశంలోకి 90 లక్షల మంది శరణార్థులుగా వచ్చారు. వారిని పాక్ సైన్యం దౌర్జన్యంగా వెళ్లగొట్టింది. దీన్ని ఇందిరాగాంధీ హిందు-ముస్లిం సమస్యగా చూడలేదు. తూర్పు పాకిస్థాన్‌ను పాక్ నుంచి విడదీసి సమస్యకు పరిష్కారం చూపింది. రాజకీయ నేత అంటే అలా ఉండాలె.

**వీర్ సంఘ్వీ**



అస్సాం తగులబడిపోతుంటే ఒక ముఖ్యమంత్రి తప్ప ప్రతి అస్సామీ పౌరుడు తీవ్రంగా కలత చెందుతున్నారు. ఇందుకేనా ఆయనను ఎన్నుకున్నారు! ప్రజలచేత ఎన్నుకోబడిన వారు ఇలాగేనా ప్రవర్తించేది?

**అభిషేక్ సింఘ్వీ**



జమ్ముకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లాను ప్రజా భద్రతా చట్టం కింద మరో మూడు నెలల పాటు నిర్బంధంలో ఉంచాలని కేంద్రం నిర్ణయించింది. ఆందోళన చెందకు ఫరూక్ సాబ్.. కశ్మీర్ లోయ ప్రశాంతంగానే ఉన్నది..!

**రాజ్‌దీప్ సర్దేశాయ్**



పార్లమెంటులో లైంగికదాడుల విషయంలో రాహుల్ మాటకు నిరసనలు తెలియజేస్తున్న వారు అక్కడ ప్రదర్శితమైన చార్ట్‌ను చదివి, స్పందించాలి. భారత మహిళ దుస్థితి గమనించాలి. లైంగికదాడులకు పాల్పడిన వారికి పార్టీ టికెట్లు ఇవ్వకుండా దూరంగా పెడుతారా? అలాంటి వారిని ఎవరు గెలిపిస్తున్నారు?

**ప్రియాంక చతుర్వేది**

# మైనారిటీల సమగ్రాభివృద్ధి

విశ్లేషణ

**మహ్మద్ మాదార్ సాహెబ్**

**చల్లా శ్రీదేవి**

ముస్లిం మైనారిటీవర్గాల సామాజిక, ఆర్థిక స్థితిగతుల్లో సమూలమైన మార్పు తీసుకురావాలని, మైనారిటీ విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ఆలోచనతో ప్రతిష్ఠాత్మకంగా స్థాపించిన విద్యావ్యవస్థే మైనారిటీ గురుకులాలు. మొదటి విద్యా సంవత్సరానికి (2016-17)గాను 71 పాఠశాలలను ప్రారంభించి ఒక్కొక్క విద్యార్థికి ఏడాదికి రూ.80,000 ఖర్చుచేసే విధంగా బడ్జెట్‌లో కేటాయించటం జరిగింది. అదేవిధంగా కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందించేందుకు అన్నిజిల్లాల్లో 204 మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలను, 12 జూనియర్ కళాశాలలను ప్రారంభించి, ఏడాదికి లక్షమంది మైనారిటీ విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చేవిధంగా చర్యలను తీసుకోవటం జరిగింది. అదేవిధంగా జూనియర్ కళాశాలలో సంప్రదాయక కోర్సులతో పాటుగా విద్యార్థులకు ఐఐటీ, ఇతర పోటీ పరీక్షలకు శిక్షణ కూడా ఇవ్వటం జరుగుతున్నది. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన మైనారిటీ విద్యార్థులకు లబ్ధి చేకూర్చే ఈ కార్యక్రమం దేశచరిత్రలోనే మైలురాయిగా పేర్కొనవచ్చు. 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో ముస్లిం మైనారిటీల అక్షరాస్యత (72.1శాతం), జాతీయ అక్షరాస్యతా సగటుతో (74.04 శాతం) పోలిస్తే చాలా తక్కువగా ఉన్నది. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం పేద మైనారిటీ వర్గాల ప్రజల కోసం, వారికి నాణ్యమైన ఉచిత విద్యను అందించేందుకు మైనారిటీ గురుకులాలను స్థాపించటం హర్షణీయం.

రాజేంద్ర సచార్ కమిటీ నివేదిక ఆధారంగా మైనారిటీ విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని కాంక్షిస్తూ పేద మైనారిటీ విద్యార్థుల కోసం నాణ్యమైన విద్యను ఉచితంగా అందించేందుకుగాను 'తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషనల్ సొసైటీలను' స్థాపించారు. ప్రత్యేకించి మైనారిటీ విద్యార్థుల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకొని వారి మానసిక స్థితిని మెరుగుపరిచి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు మానసిక పరిపక్వతను సాధించేందుకు ముఖ్యోద్దేశంగా ఈ పాఠశాలలను ప్రారంభించారు. వీరికి బోధించే ఉపాధ్యాయులు కూడా అత్యంత ప్రతిభ కలిగి, ఉన్నత విద్యార్హతలు కలిగి సుశిక్షుతులైనవారిని నియమించటం జరిగింది. వీరి పర్యవేక్షణలో విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతున్నారు. విద్యతో పాటుగా విద్యార్థుల్లోని ప్రతిభాపాటవాలను వెలికితీసి వారిని అన్నిరంగాలలోనూ పాల్గొనేవిధంగా ప్రోత్సహిస్తున్నారు.

విద్యార్థులకు అవసరమయ్యే అన్ని వసతులను ఈ పాఠశాలలో ఉచితంగా అందించబడుతున్నాయి. అన్ని వసతులు ప్రపంచ నాణ్యతా ప్రమాణాలను పెంపొందించేవిగా ఉన్నాయి. విద్యార్థులకు కావలసిన రోజువారీ కార్యక్రమాలకు సంబంధించిన కాల పట్టిక, వసతులకు సంబంధించిన సౌకర్యాలను కల్పించటంలో ఈ పాఠశాలలు పూర్తి సాంకేతిక సహకారాలను కల్పించటం జరుగుతున్నది.

విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉండేందుకు నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించటం, నైపుణ్యం కలిగిన వంటవారితో ఆహారపదార్థాలను శుభ్రంగా వండి విద్యార్థులకు సరిపడా అందించటం జరుగుతున్నది. ప్రతి విద్యార్థికి హాస్టల్‌లో పాలు, గుడ్డు, పండ్లు, స్నాక్స్, నెలలో 4 సార్లు చికెన్, 2 సార్లు మటన్ అందించటం జరుగుతుంది.

ఒక్కొక్క పాఠశాలలో గరిష్ఠంగా విద్యార్థుల సంఖ్య 640గా నిర్ణయించటం జరిగింది. వీరికి బోధన ఇంగ్లీష్ మీడియంలోనే ఉంటుంది. రెండవ భాషగా ఉర్దూను విద్యార్థులు ఎంపికచేసుకునే వీలున్నది. ఆధునిక ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు కావలసిన అన్ని అంశాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అర్థమయ్యేవిధంగా బోధనా వ్యక్తిత్వ వికాసం, ధార్మిక, విమర్శనాత్మక శాస్త్రీయ ఆలోచన, ఉత్తమ మానవతా విలువలు నేర్పడం, సృజనాత్మకతను పెంపొందించటం వంటి విషయాలపై శ్రద్ధ వహిస్తుంది. అందులో భాగంగా కింది అంశాలను పరిగణనలోకి తీసుకోవటం జరిగింది అవి:

1.ఆధునిక సమాచారం సాంకేతిక నైపుణ్యాభివృద్ధి, 2.నవీనత, అవగాహనరీతుల ప్రాక్టీస్, 3.నూతనమైన మూర్తిమంతమైన బోధన, పర్యవేక్షణ, 4.ఉన్నతమైన బోధనా ప్రమాణాలు శ్రేష్ఠమైన బోధన వాతావరణం. 5.కర్రిక్యులం అమలు కోసం వార్షిక బోధనా ప్రణాళిక. 6.ఇంటర్మీడియట్ గ్రూపులుగా కోర్సులకు తగిన శిక్షణ ఇవ్వటం జరుగుతుంది. 7.విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేవిధంగా బోధించేందుకు శిక్షణ కలిగిన అనుభవంతులైన ఉపాధ్యాయులచే బోధించటం జరుగుతుంది. 8.ప్రతిరోజూ విద్యార్థులకు అరబిక్ భాష నేర్చుకునేందుకు ప్రత్యేక భాషా తరగతులు నిర్వహించటం జరుగుతుంది.

విద్యార్థులకు అందించే ఉచిత సేవలు ప్రయోజనాలు ఈ విధంగా ఉన్నాయి. 1.పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు రెగ్యులర్ స్టాఫ్ నర్సును కేటాయించటం, అర్హత కలిగిన డాక్టర్లచే ఉచిత ఆరోగ్య పరీక్షలు చేసి వారికి ఉచితంగా మందులు ఇవ్వటం జరుగుతుంది. 2.అన్ని పాఠశాల్లో విద్యార్థుల భద్రత కోసం 24 గంటలు సెక్యూరిటీ గార్డు సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ, నిఘా ఉంచటం జరుగుతుంది. 3.విద్యార్థుల సౌకర్యం కోసం వారి బట్టలు ఉతుకడానికి, హెయిర్ కటింగ్ కోసం ఆయాను, బార్బర్‌లను నియమించటం జరిగింది. 4.విద్యార్థులకు అన్నివిధాలుగా సహాయపడేందుకు హౌస్ మాస్టర్ లేదా హౌస్ మిస్ట్రెస్‌ను అందుబాటులో ఉంచటం జరుగుతుంది.

పాఠ్యాంశాలతో పాటుగా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకుగాను కింద పేర్కొన్న కో–కరిక్యులర్ అంశాలలో పాల్గొనే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దటం జరుగుతుంది.

1.తెలుగు, హిందీ, ఉర్దూ భాషల్లో సాహిత్యం, 2.సైన్స్, గణితం, పెయింటింగ్, క్రాఫ్ట్స్ వంటివాటిపై వ్యాసరచన పోటీలను నిర్వహించటం, వీటితో పాటుగా వేసవి శిక్షణా శిబిరాలు, సాహస కార్యకలాపాలు మొదలైనవి నేర్పటం జరుగుతుంది. 3.ప్రతిరోజు విద్యార్థుల శారీరక దృఢత్వం కోసం క్రీడల్లో శిక్షణ ఇవ్వటం. 4.విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలల మధ్య మంచి సంబంధాన్ని పెంపొందించుకోవడానికిగాను క్రమం తప్పకుండా టీచర్ పేరెంట్ మీటింగ్‌లను ఏర్పాటు చేయటం జరుగుతుంది.

ఈ కార్యకలాపాలే కాకుండా దక్షిణాఫ్రికాలోని టాంజినియాలోని కిలిమాంజారో పర్వతారోహణలో పాల్గొని మైనారిటీ జెండాను ఎగురవేయటం జరిగింది. అంతేకాకుండా విద్యార్థుల్లో ప్రతిభా పాటవాల ద్వారా అనేక బహుమతులు గెలుపొందటం జరిగింది. అలాగే 'ప్లానెట్ సొసైటీ ఆఫ్ ఇండియా'వారి సౌజన్యంతో కొంతమంది విద్యార్థులను నాసా సందర్శనార్థం అమెరికాకు తీసుకువెళ్లటం జరిగింది.

ఈ మైనారిటీ గురుకులాల్లో ప్రవేశ ప్రకటన ఏటా మార్చి నెలలో వెలువడుతుంది. ఈ ప్రవేశ ప్రకటన వెలుబడిన వెంటనే ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకునేందుకు వీలుగా ఉచితంగానే ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. రాష్ట్ర వ్యాప్తంగా 204 గురుకులాల్లో 5,6వ తరగతిలో చేరేందుకు ప్రవేశాలకు, ఇంటర్మీడియెట్‌లో చేరేందుకు ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తారు. రాష్ట్రంలోని మైనారిటీ విద్యార్థులతో పాటుగా ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన తరగతులు ఓసీ విద్యార్థులు కూడా ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చు.

దేశానికి స్వాతంత్ర్యం రాకముందు నుంచి కూడా ముస్లిం మైనారిటీ ప్రజలు అత్యంత దుర్భరమైన జీవితాన్ని గడుపుతూ వచ్చారు. కనీసం వీరికి విద్య, ఆర్థికరంగాల్లో షెడ్యూల్డ్ కులాలు, తెగలు కంటే చాలా హీనస్థితిలో ఉన్నారనేది సత్యం. వీరి అభివృద్ధిని కాంక్షిస్తూ మన రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ విద్యార్థుల కోసం మైనారిటీ గురుకులాలను ప్రారంభించి వారి అభ్యున్నతికి కృషిచేస్తున్నది. ఈ గురుకులాల్లో చదువుకున్న విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక అంశాల్లో పాల్గొని మంచి పేరుప్రఖ్యాతులు పొందుతున్నారు. ఇలాంటి గురుకులాలు రాష్ట్రం మొత్తంలో అన్నిజిల్లాల్లో రావాలని, నాణ్యమైన ఉచిత విద్యను అందించాలని మన తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలువాలని మైనారిటీలంతా కోరుకుంటున్నారు. ఆ క్రమంలో బంగారు తెలంగాణ దిశగా అడుగులు వేసేందుకు మైనారిటీలు తమ వంతు సహకారం కూడా అందించాల్సిన చారిత్రక ఆవశ్యకత ఉన్నది. ఇదే తెలంగాణ సమగ్రాభివృద్ధికి పునాది.

> దేశానికి స్వాతంత్ర్యం రాకముందు నుంచి కూడా ముస్లిం మైనారిటీ ప్రజలు అత్యంత దుర్భరమైన జీవితాన్ని గడుపుతూ వచ్చారు. కనీసం వీరు విద్య, ఆర్థికరంగాల్లో షెడ్యూల్డ్ కులాలు, తెగలు కంటే చాలా హీనస్థితిలో ఉన్నారనేది సత్యం. వీరి అభివృద్ధిని కాంక్షిస్తూ మన రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ విద్యార్థుల కోసం మైనారిటీ గురుకులాలను ప్రారంభించి వారి అభ్యున్నతికి కృషిచేస్తున్నది. ఈ గురుకులాల్లో చదువుకున్న విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక అంశాల్లో పాల్గొని మంచి పేరుప్రఖ్యాతులు పొందుతున్నారు. ఇలాంటి గురుకులాలు రాష్ట్రం మొత్తంలో అన్నిజిల్లాల్లో రావాలని, నాణ్యమైన ఉచిత విద్యను అందించాలని మన తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలువాలని మైనారిటీలంతా కోరుకుంటున్నారు.

**(వ్యాసకర్తలు: ప్రాంతీయ సమన్వయ అధికారి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం తెలుగు ఉపాధ్యాయురాలు, ఇల్లందు)**

Printed and Published by **Damodar Rao Divakonda**, on behalf of Telangana Publications Pvt Ltd, Printed at Telangana Publications Pvt. Ltd, S.No.863/A, 863/C, Nustulapur, Opp: Grampanchayat Office, Timmapur Mandal, Dist: Karimnagar - 505 481,
Published at Telangana Publications Pvt. Ltd, S.No.863/A, 863/C, Nustulapur, Opp: Grampanchayat Office, Timmapur Mandal, Dist: Karimnagar - 505 481, Telangana State. Editor: **Katta Shekar Reddy.** Ph: +91 878 2283899, Toll Free: 1800 425 3666. RNI No. TELTEL/2011/38229.


## జమైకా సుందరి మిస్ వరల్డ్



జమైకా సుందరి టోనీ ఆన్ సింగ్ మిస్ వరల్డ్ కిరీటాన్ని సొంతం చేసుకున్నారు. శనివారం లండన్‌లో జరిగిన పోటీల్లో ద్వితీయ స్థానంలో ఒఫేలీ మెజీనో (ఫ్రాన్స్), తృతీయ స్థానంలో భారత్‌కు చెందిన సుమన్ రతన్‌సింగ్ రావు (ఫోటోలో కుడివైపు) నిలిచారు. టోనీ ఆన్ సింగ్‌కు భారతీయ మూలాలున్నాయి. ఆమె తండ్రి బ్రాడ్‌షా సింగ్ భారతీయ కరేబియన్ సంతతి వ్యక్తి.

## 22 ఏండ్లకే ఐపీఎస్

### గుజరాతీ యువకుడు హసన్ సఫిన్ రికార్డు



**రాజ్‌కోట్:** దేశంలోనే అతి పిన్న ఐపీఎస్ అధికారిగా గుజరాతీ యువకుడు హసన్ సఫిన్ రికార్డు సృష్టించనున్నారు. గత ఏడాది నిర్వహించిన యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలో జాతీయ స్థాయిలో ఆయన 570వ ర్యాంకు సాధించారు. ఐపీఎస్ శిక్షణ పూర్తి చేసుకున్న హసన్ ఈ నెల 23న జామ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఐఏఎస్ కావాలన్నది తన అసలు లక్ష్యమని.. కానీ, వరుస ప్రయత్నాల్లోనూ ఐఏఎస్‌కు ఎంపిక కాలేకపోవడంతో ఐపీఎస్‌ను ఎంచుకున్నానని తెలిపారు. పేద కుటుంబానికి చెందిన హసన్ సొంతూరు పాలంపూర్‌లోని కానోదర్ గ్రామం. తల్లిదండ్రులు ముస్తఫా హసన్, నసీం బాను స్థానికంగా ఉన్న చిన్న వజ్రాల పరిశ్రమలో కార్మికులుగా పనిచేస్తున్నారు. హసన్ చదువు కోసం వారెంతో కష్టపడ్డారు.



# రాహుల్ సావర్కర్‌ను కాదు.. రాహుల్ గాంధీని!

మొదటిపేజీ తరువాయి...


రాహుల్ మండిపడ్డారు. 'బలంగా ఉన్న భారతదేశ ఆర్థిక వ్యవస్థలను ధ్వంసం చేయాలని సాధారణంగా ప్రత్యర్థులు ఎదురుచూస్తుంటారు. కానీ ఆ పనిని మన ప్రధాని స్వయంగా చేస్తున్నారు. ఒంటిచేత్తో దేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేస్తున్నారు. పైగా దేశభక్తుడిగా అభివర్ణించుకుంటారు. ఆయన ఎప్పుడూ అధికారంలో కొనసాగడం గురించే ఆలోచిస్తారు. ఇందుకోసం నిరుద్యోగాన్ని పెంచి పోషించడం, దేశ ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేయడం వంటి ఎన్నో పనులు చేస్తారు. జీఎస్టీతో ధరలు పెరిగాయి. నిరుద్యోగం 45 ఏండ్ల గరిష్ఠానికి చేరింది. జీడీపీ వృద్ధి నాలుగు శాతం దిగువకు పడిపోయింది. జీడీపీ కొత్త లెక్కల ప్రకారం నాలుగు శాతంగా ఉంటే.. పాత లెక్క ప్రకారం ఇది 2.5 శాతం మాత్రమే. పెద్ద నోట్ల రద్దు నుంచి దేశం ఇప్పటికీ కోలుకోలేదు. నల్లధనానికి వ్యతిరేకంగా పోరాడుతామని చెప్పారు. అధికారంలోకి వచ్చాక సంపద అంతా అదాని, అంబానీకి ఇచ్చేస్తున్నారు. యూపీఏ హయాంలో మీడియా చేసే విమర్శలను స్వాగతించేవాళ్లం. కానీ ఇప్పుడు ఆ పనిని మర్చిపోయారు. మీడియాపై ఒత్తిడి పెరిగినప్పుడు, దాడులు జరిగినప్పుడు దేశంపై జరిగిన దాడిగా భావించి గొంతెత్తాలి. ఇదేవిధంగా న్యాయవ్యవస్థ కూడా తన పనిని మర్చిపోయింది. ఈశాన్య రాష్ట్రాల్లో చెలరేగిన ఆగ్రహ జ్వాలలకు ప్రధాని, బీజేపీయే ప్రధాన కారణం. ప్రజల మధ్య విబేధాలు సృష్టించి, దేశాన్ని బలహీన పరిచేందుకు మోదీ ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఒక రకమైన భయానక వాతావరణం నెలకొని ఉన్నది. అందరం సమష్టిగా పోరాడి ఈ పరిస్థితికి తెరదించుదాం' అని పిలుపునిచ్చారు.

**దేశాన్ని కాపాడుకుంటాం: సోనియాగాంధీ**

సోనియాగాంధీ ప్రసంగిస్తూ.. 'పౌరసత్వ సవరణ చట్టం (క్యాబ్) భారతదేశ ఆత్మను ముక్కలు చేస్తుంది. మోదీ-అమిత్ షా ప్రభుత్వం తమ రాజకీయాల కోసం ప్రజల మధ్య విబేధాలు సృష్టిస్తున్నది. పార్లమెంట్ గురించి, రాజ్యాంగబద్ధ సంస్థల గురించి వారు ఎన్నడూ ఆలోచించరు. వారిద్దరి లక్ష్యం రాజకీయాలు మాత్రమే. ప్రజల మధ్య చిచ్చుపెట్టి, వారు కొట్టుకొనేలా చేసి అసలు విషయాలను మరుగున పడేయడమే వారి వ్యూహం. వారు ప్రతిరోజూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూనే రాజ్యాంగ దినోత్సవాన్ని కూడా నిర్వహిస్తారు. సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్ అమలవుతున్నదా? దేశ ఆర్థిక వ్యవస్థ ఎందుకు ధ్వంసమైంది? ఉద్యోగ హామీ ఏమైంది? నల్లధనంపై పోరాటం ఎందాక వచ్చింది?. దేశంలో మహిళలకు భద్రత కొరవడింది. రైతులు, కూలీలు, యువత నిస్పృహలో ఉన్నారు. ప్రజలు తమ డబ్బును బ్యాంకుల్లోనూ, ఇంటిలోనూ దాచుకోలేని పరిస్థితిని కల్పించారు. ప్రభుత్వ రంగ సంస్థలను తమకు కావాల్సిన వ్యక్తులకు విక్రయిస్తున్నారు. మోదీ-షా దృష్టిలో 'అచ్చేదిన్' అంటే.. చర్చ లేకుండానే ఎలాంటి బిల్లులైనా పాస్ చేయించడం, రాష్ట్రపతి పాలన విధించడం, రోజూ రాజ్యాంగాన్ని ఉల్లంఘించడం. కాంగ్రెస్ పార్టీ వీటన్నింటినీ సహించబోదు. దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని, ప్రజల హక్కులను కాపాడుకునేందుకు చివరి శ్వాస వరకు పోరాడుతాం' అని పేర్కొన్నారు.

**బీజేపీ అన్యాయాల పుట్ట: ప్రియాంక**

బీజేపీ అన్యాయాల పుట్టగా మారిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ విమర్శించారు. పేదలు కష్టాలు పడుతున్నారని, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అదే సమయంలో ధనవంతులు మరింత సంపదను పోగేసుకుంటున్నారని ఆరోపించారు. అందరం కలిసి ఈ అన్యాయంపై తిరుగబడుదామని పిలుపునిచ్చారు. ఇప్పుడు పోరాడలేనివారు చరిత్రలో పిరికిపందలుగా మిగిలిపోతారని వ్యాఖ్యానించారు. 'మోదీ ఉంటే ఏదైనా సాధ్యమే' అంటూ ఎద్దేవా చేశారు.



ఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో జరిగిన 'భారత్ బచావో' సభకు హాజరైన జనం. (ఇన్‌సెట్‌లలో) ప్రసంగిస్తున్న రాహుల్‌గాంధీ, సోనియాగాంధీ, మన్మోహన్‌సింగ్, ప్రియాంకా గాంధీ

### ఆరేండ్లుగా అదే మోసం: మన్మోహన్‌సింగ్


ప్రధానమంత్రి మోదీ ప్రజలకు తప్పుడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని, వాటిని నెరవేర్చలేకపోతున్నారని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ విమర్శించారు. 2024 నాటికి దేశ ఆర్థిక వ్యవస్థను ఐదులక్షల కోట్ల డాలర్లకు పెంచుతామని, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, ఏటా యువతకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామంటూ ఆరేండ్ల కిందట మోదీ పెద్ద హామీలు ఇచ్చారని, ఇప్పుడు అవన్నీ గాలిమాటలని తేలిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ బలపడి తిరిగి అధికారంలోకి అధికారంలోకి వస్తేనే దేశం సరైన దిశలో పురోగమిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీఎంలు కమల్‌నాథ్, అశోక్ గెహ్లాట్, భూపేశ్ భగేల్ తదితరులు పాల్గొన్నారు.

### 'రాహుల్ జిన్నా' పేరు సరిగ్గా సరిపోతుంది

రాహుల్ 'సావర్కర్' వ్యాఖ్యలకు బీజేపీ కౌంటర్ ఇచ్చింది. 'రాహుల్ జిన్నా' అనే పేరు సరిగ్గా సరిపోతుందని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి జీవీఎల్ నరసింహారావు వ్యాఖ్యానించారు. పాక్ వ్యవస్థాపకుడు మహమ్మద్ అలీ జిన్నా వారసత్వం పొందేందుకు రాహుల్ పూర్తి అర్హులని ఎద్దేవా చేశారు. దేశభక్తికి, శౌర్యానికి, త్యాగానికి సావర్కర్ నిదర్శనమని, పాక్ భాష మాట్లాడే వ్యక్తి రాహుల్ అని సంబిత్ పాత్రా విమర్శించారు.

# యాంటిబయాటిక్స్‌తో పిల్లలకు ముప్పు

- వారిలో రోగకారక క్రిములపై పోరాడే సామర్థ్యం తగ్గుతుంది
- పేద, మధ్యాదాయ దేశాలలో ముప్పు అధికం
- అధ్యయన నివేదిక హెచ్చరిక



**బోస్టన్:** చిన్న పిల్లలు దగ్గినా.. తుమ్మినా.. వెంటనే వారిని తీసుకొని దవాఖానకు పరుగెత్తడం.. డాక్టర్లు చాంతాడంత మందుల చీటీ రాస్తే తప్ప సంతృప్తిపడక పోవడం ఇటీవల చాలా కుటుంబాల్లో అలవాటుగా మారింది. వీరి బలహీనతను సొమ్ము చేసుకుంటున్న కొందరు వైద్యులు అవసరమున్నా లేకున్నా పిల్లలకు యాంటిబయాటిక్స్ మందులు రాసేస్తున్నారు. వీటి వాడకంపై సరైన అవగాహన లేకపోవడం, వాటితో వ్యాధి త్వరగా నయం అవుతుండడంతో ప్రజలు వాటి గురించి ప్రశ్నించడం లేదు. అయితే యాంటిబయాటిక్స్‌ను అతిగా వాడటం.. ముఖ్యంగా పిల్లలకు ప్రమాదకరం అని ఓ అధ్యయన నివేదిక వెల్లడించింది. ఐదేండ్లలోపు బాలలకు యాంటిబయాటిక్స్‌ను అతిగా ఇవ్వడం వల్ల వారిలో రోగకారక సూక్ష్మజీవులపై పోరాడే నిరోధక శక్తి తగ్గిపోతుందని, కొంతకాలం గడిచాక యాంటిబయాటిక్స్ వారిలో పనిచేయవని నివేదిక హెచ్చరించింది. ఈ నివేదికను 'ది లాన్సెట్ ఇన్‌ఫెక్షియస్ డిసీజెస్' పత్రికలో ప్రచురించారు.

**ఇప్పుడు వేలల్లో.. త్వరలో లక్షల్లో మృత్యువాత**

పేద, మధ్యాదాయ వర్గాలున్న దేశాలలో బాలలు తమ తొలి ఐదేండ్ల వయస్సులో సగటున కనీసం 25 సార్లు యాంటిబయాటిక్స్ వాడుతున్నట్టు ఆ నివేదిక పేర్కొంది. రోగకారక సూక్ష్మజీవులను తట్టుకొనే సహజ నిరోధక శక్తి లేకపోవడం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఏటా వేల సంఖ్యలో మరణాలు సంభవిస్తున్నాయని తెలిపింది. ఈ సమస్యను వెంటనే పరిష్కరించకపోతే 2050 లోగా ఏడాదికి బాలలు, పెద్దలు కలిసి కోటిమంది చొప్పున మృత్యువాత పడుతారని పరిశోధకులు హెచ్చరించారు. ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తున్న ఈ మరణాలకు యాంటిబయాటిక్స్‌ను అతిగా వాడటమే కారణమని తెలిపారు. సంపన్న దేశాల్లో ప్రతి వ్యక్తి ఎంత మోతాదులో యాంటిబయాటిక్స్ వాడుతున్నారో వాటి వివరాలు ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉంటాయి. కానీ పేద, మధ్యాదాయ దేశాల్లో యాంటిబయాటిక్స్ వాడుతున్న రోగికి, వాటిని సూచించిన వైద్యునికి తప్ప ఆ వివరాలు ఇతరులకు తెలిసే అవకాశం లేదు. ఆఫ్రికాలోని టాంజానియా వంటి దేశంలో ఆరోగ్య సంరక్షణ కేంద్రానికి వెళ్లే బాలల్లో 90 శాతం మందికి యాంటిబయాటిక్స్ ఇస్తున్నట్టు తమ పరిశోధనలో తేలిందని పరిశోధకులు చెప్పారు. ఐదుగురిలో ఒకరికి మాత్రమే యాంటిబయాటిక్స్ అవసరం ఉండగా, అందరికీ అవే మందులను ఇస్తున్నారని తెలిపారు. ఈ విధంగా ఐదేండ్లలోపే బాలలు కనీసం 25 సార్లు యాంటిబయాటిక్స్‌ను తీసుకుంటున్నారని ఈ పరిశోధనలో పాల్గొన్న హార్వర్డ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ జెస్సికా కోహెన్ చెప్పారు. సంపన్న దేశాల్లో ఏడాదికి రెండుసార్లు యాంటిబయాటిక్స్ ఇవ్వటాన్ని కూడా అనుమతించడం లేదని తెలిపారు.

# సావర్కర్‌ను అవమానిస్తే సహించం

### రాహుల్‌కు శివసేన హెచ్చరిక

**ముంబై, డిసెంబర్ 14:** క్షమాపణలు చెప్పడానికి తాను రాహుల్ సావర్కర్‌ను కాదని, రాహుల్ గాంధీనని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలపై శివసేన ఘాటుగా స్పందించింది. హిందుత్వకు చిహ్నమైన సావర్కర్‌ను కించపరిచేలా మాట్లాడొద్దని హెచ్చరించింది. 'సావర్కర్ మహారాష్ట్రకే కాదు.. దేశమంతటికీ దేవుడంతటి వ్యక్తి. ఆయన పేరు దేశ గౌరవానికి, ఆత్మ గౌరవానికి ప్రతీక. గాంధీ, నెహ్రూలాగే సావర్కర్ కూడా దేశం కోసం జీవితాన్ని అంకితం చేశారు. అలాంటి దేవుళ్లను గౌరవించాలి. ఇందులో మరో మాటకు ఆస్కారం లేదు' అని శివసేన నేత సంజయ్ రౌత్ ట్వీట్ చేశారు. తాము గాంధీ, నెహ్రూలను గౌరవిస్తున్నామని, అలాంటప్పుడు మీరు (రాహుల్‌గాంధీ) సావర్కర్‌ను కించపర్చవద్దని సూచించారు. కాగా మహారాష్ట్రలో శివసేన, కాంగ్రెస్, ఎన్సీపీ సంకీర్ణ ప్రభుత్వం కొనసాగుతున్న విషయం తెలిసిందే.

# సమాఖ్య స్ఫూర్తితో గంగా ప్రక్షాళన

- నమామి గంగ ప్రాజెక్టుపై మోదీ సమీక్ష
- కాన్పూర్‌లో జాతీయ గంగా కౌన్సిల్ తొలిసారి సమావేశం



గంగా నదిలోని అటల్ ఘాట్‌కు పడవలో ప్రయాణిస్తున్న మోదీ

**కాన్పూర్, డిసెంబర్ 14:** గంగానది ప్రక్షాళన ప్రక్రియ దేశంలో సహకార సమాఖ్య విధానానికి సమున్నత ఉదాహరణగా నిలువాలని ప్రధాని నరేంద్రమోదీ ఆకాంక్షించారు. గంగా ప్రక్షాళన కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'నమామి గంగ' ప్రాజెక్టుపై ఆయన శనివారం సమీక్ష నిర్వహించారు. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో చంద్రశేఖర్ ఆజాద్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రధాని అధ్యక్షతన జాతీయ గంగా కౌన్సిల్ శనివారం తొలిసారి సమావేశమైంది. ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి త్రివేంద్ర సింగ్ రావత్‌లతోపాటు కేంద్ర మంత్రులు ప్రకాశ్ జవదేకర్, గజేంద్ర సింగ్ షెఖావత్, హర్షవర్ధన్, ఆర్కే సింగ్, ప్రహ్లాద్ పటేల్, మన్సుఖ్ మాండవీయ, హర్దీప్ సింగ్‌పురి, పలువురు ఉన్నతాధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. నమామి గంగ ప్రాజెక్టు కింద ఇప్పటివరకు పూర్తిచేసిన పనులపై ప్రధాని ఈ సందర్భంగా సమీక్ష నిర్వహించారు. గంగానది ప్రక్షాళన అనేది సహకార సమాఖ్య విధానానికి సమున్నత ఉదాహరణగా నిలువాలని పేర్కొన్నారు. గంగా ప్రక్షాళన అన్నది సుదీర్ఘకాలంగా సవాల్ విసురుతున్నదని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నమామి గంగ ప్రాజెక్టు ద్వారా గంగా పునరుజ్జీవనానికి అనేక చర్యలు చేపట్టినట్లు చెప్పారు.


# నాట్యకారిణి లీలాశాంసన్‌పై సీబీఐ కేసు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 14:** చెన్నైలోని కళాక్షేత్ర ఫౌండేషన్‌కు చెందిన 'కూతాంబళం ఆడిటోరియం' ఆధునీకరణ పనుల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ సంగీత నాటక అకాడమీ మాజీ చైర్‌పర్సన్, భరతనాట్యకారిణి లీలాశాంసన్‌పై సీబీఐ కేసు నమోదు చేసింది. ఫౌండేషన్‌కు లీలాశాంసన్ 2005 నుంచి 2012 వరకు డైరెక్టర్‌గా వ్యవహరించారని, ఈ కాలంలో కూతాంబళం ఆడిటోరియంను ఆధునీకరించడానికి రూ.7.02 కోట్ల అంచనాలతో పనులు ప్రారంభించారని సీబీఐ తెలిపింది. నిబంధనలకు విరుద్ధంగా పనులు చేపట్టినట్లు, అంచనా వ్యయం కన్నా రూ.62.20 లక్షలను ఎక్కువగా ఖర్చు పెట్టినట్లు తమ దృష్టికి వచ్చిందని వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే లీలాశాంసన్, మరికొందరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వివరించింది.

## లక్ష్యాల సాధనలో కీలకపాత్ర పోషించాలి

### ఉన్నత విద్యా సంస్థలకు రాష్ట్రపతి కోవింద్ పిలుపు



**న్యూఢిల్లీ:** దేశ సామాజిక, ఆర్థిక లక్ష్యాల సాధనలో ఉన్నత విద్యా సంస్థలు కీలకపాత్ర పోషించాలని రాష్ట్రపతి కోవింద్ పిలుపునిచ్చారు. శనివారం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో 46 కేంద్ర యూనివర్సిటీలు, ఉన్నత విద్యాసంస్థల అధిపతులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కోవింద్ మాట్లాడుతూ.. పేదరిక నిర్మూలనకు భారత్ పోరాడుతున్నదని, మధ్య ఆదాయ దేశంగా రాణిస్తూ స్థిరమైన అభివృద్ధికి బాటలు వేస్తున్నదని అన్నారు. స్థిరమైన వ్యవసాయ ఉత్పత్తుల సాధనకు, రైతులకు ఉపయోగపడే పరిశోధనలకు కేంద్ర వ్యవసాయ యూనివర్సిటీలు కృషి చేయాలన్నారు. అదే మాదిరిగా ఔషధ రంగం, విమానయానం, సముద్ర విజ్ఞానం, పెట్రోలియం, ఐటీ, ఆర్కిటెక్చర్ వంటి రంగాల అభివృద్ధికి ఆయా విద్యా సంస్థలు కీలకపాత్ర పోషించాలన్నారు. కీలక రంగాల్లో పురోగతి కోసం ఉన్నత విద్యా సంస్థలు సహకరించుకోవాలని, దీని కోసం ఓ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. యూనివర్సిటీల్లో నెలకొన్న ఖాళీల భర్తీ, నిధులు, పరిశోధనలకు ప్రోత్సాహం వంటి పలు సమస్యలపై సమావేశంలో చర్చించారు.

## ఫరూఖ్ నిర్బంధం 3 నెలలు పొడిగింపు



**శ్రీనగర్:** జమ్ముకశ్మీర్ మాజీ సీఎం ఫరూఖ్ అబ్దుల్లా గృహ నిర్బంధాన్ని మరో మూడు నెలల పాటు పొడిగించారు. ఈ మేరకు అధికారులు శనివారం తెలిపారు. జమ్ముకశ్మీర్ కేంద్ర పాలిత హోంశాఖ సలహా బోర్డు ఫరూఖ్ కేసుపై సమీక్ష జరిపిందని, ప్రజా భద్రతా చట్టం (పీఎస్ఏ) కింద ఆయన నిర్బంధాన్ని మరో మూడు నెలలు పొడిగించాలని సిఫార్సు చేసిందని చెప్పారు. జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 5న రద్దు చేసిన నాటి నుంచి భద్రతా చర్యల్లో భాగంగా మాజీ సీఎంలు ఫరూఖ్ అబ్దుల్లా, ఆయన కుమారుడు ఒమర్ అబ్దుల్లా, మెహబూబా ముఫ్తీతోపాటు పలువురు రాజకీయ నేతలను గృహ నిర్బంధంలో ఉంచారు. ఫరూఖ్‌ను పీఎస్ఏ చట్టం కింద నిర్బంధించడంతో శ్రీనగర్‌లోని గుప్కార్ రోడ్డులోని ఆయన నివాసాన్ని సబ్ జైలుగా ప్రకటించారు. ఈ చట్టం కింద ఎలాంటి విచారణ లేకుండా ఒక వ్యక్తిని ఏడాది నుంచి మూడేండ్లపాటు నిర్బంధించవచ్చు. 82 ఏండ్ల ఫరూఖ్ అబ్దుల్లా గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్నారు. ఆయనకు గతంలో పేస్‌మేకర్ అమర్చారు. కొన్నేండ్ల కిందట కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స కూడా జరిగింది.

# భగ్గుమన్న బెంగాల్



బెంగాల్‌లోని హౌరా నగరంలో దగ్ధమైన బస్సులు

మొదటిపేజీ తరువాయి...

నుంచే ట్రాక్‌పై బైఠాయించారు. హౌరా-ఖరగ్‌పూర్ సెక్షన్ పరిధిలోని సంక్రాలి, నాలాపూర్, మౌరిగ్రామ్, బాక్రానవాబ్ స్టేషన్లలో ట్రాక్‌లను ముట్టడించారు. దీంతో ఆగ్నేయ రైల్వేజోన్‌లో దాదాపు 20 రైళ్లను మార్గమధ్యంలోని రైల్వే స్టేషన్లలో నిలిపివేసినట్టు అధికారులు తెలిపారు. మొత్తం 78 రైళ్లను రద్దు చేసినట్టు ప్రకటించారు. పలు రైళ్లను దారి మళ్లించినట్టు చెప్పారు. మరోవైపు డోమ్జూర్ జిల్లాలో ఎన్‌హెచ్-6ను, ముర్షీదాబాద్ జిల్లాలో ఎన్‌హెచ్-34ను నిరసనకారులు దిగ్బంధించారు. పలు ప్రభుత్వ, ప్రైవేట్ వాహనాలకు నిప్పు పెట్టారు. రోడ్లపై టైర్లను కాల్చారు. ముర్షీదాబాద్‌లోని ఓ టోల్‌ప్లాజాకు నిప్పు పెట్టారు. సుటి బస్టాండ్‌లో ప్రయాణికులను బలవంతంగా ఖాళీ చేయించారు. బీర్భూమ్ జిల్లా మర్గరంలో రోడ్లపై టైర్లు కాల్చారు. కొంకణ్ ఎక్స్‌ప్రెస్ హైవేపైనా రాకపోకలను నిలిపివేశారు. దాదాపు 25 ప్రభుత్వ, ప్రైవేట్ వాహనాలకు నిప్పు పెట్టారు. మాల్దా, ముర్షీదాబాద్ జిల్లాల్లో పలు బస్సులకు నిప్పు పెట్టారు. పోలీసులు పలుచోట్ల లాఠీచార్జ్ చేశారు.

**దక్షిణమధ్య రైల్వేలో రెండు రైళ్లు రద్దు**

బెంగాల్‌లోని ఖరగ్‌పూర్ డివిజన్‌లో చెలరేగుతున్న హింస నేపథ్యంలో మరో రెండు రైళ్లను రద్దు చేసినట్టు దక్షిణ మధ్య రైల్వే శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఆదివారం వెళ్లే తిరుపతి-హౌరా హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్‌ను, 16న వెళ్లే హైదరాబాద్-హౌరా ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేశామని పేర్కొన్నది. ప్రయాణికులు సహకరించాలని కోరింది.

**సంయమనం పాటించండి: మమత**



ముర్షీదాబాద్‌లో దగ్ధమవుతున్న రైళ్లు

రాష్ట్రంలో హింస విపరీతంగా పెరిగిపోతుండటంతో సీఎం మమతాబెనర్జీ స్పందించారు. ఆందోళనకారులు సంయమనం పాటించాలని, ఆస్తులను ధ్వంసం చేయొద్దని కోరారు. 'చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకోకండి. రోడ్లను దిగ్బంధించి, రైళ్లను నిలిపివేసి సామాన్య ప్రజలకు ఇబ్బందులు సృష్టించొద్దు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు' అని సీఎం కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. మరోవైపు రాష్ట్రంలోని పరిస్థితులపై గవర్నర్ జగ్‌దీప్ ధన్‌కర్ ఆందోళన వ్యక్తం చేశారు. 'రాష్ట్రంలో నెలకొన్న అశాంతి నన్ను వేదనకు గురిచేస్తున్నది. సీఎం తన ప్రమాణం ప్రకారం రాజ్యాంగం పట్ల విధేయత కలిగిఉండాలి' అని ట్వీట్ చేశారు. పలువురు ప్రముఖులు సైతం విచారం వ్యక్తంచేశారు.

**నియంత్రించుకుంటే రాష్ట్రపతి పాలనే: బీజేపీ**

బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వలస వచ్చినవారే బెంగాల్‌లో హింసకు కారణమని బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు రాహుల్ సిన్హా ఆరోపించారు. సీఎం మమత స్వార్థ రాజకీయాల వల్లే ఈ పరిస్థితి వచ్చిందని, అల్లర్లను అదుపులోకి తేవడానికి ఆమె ప్రయత్నించడంలేదని విమర్శించారు. హింస ఇలాగే కొనసాగితే రాష్ట్రపతి పాలన విధించడం తథ్యమన్నారు.

**అసోంలో ఆంక్షల సడలింపు**

అసోం శనివారం మరికొంత శాంతించింది. దీంతో అధికారులు గువాహటి, డిబ్రూగఢ్‌లో కొన్ని గంటలపాటు కర్ఫ్యూను సడలించారు. ప్రజలు దుకాణాలు, మార్కెట్లు, పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్నెట్‌సేవలపై నిషేధాన్ని మరో 48 గంటలపాటు అంటే డిసెంబర్ 16 వరకు కొనసాగిస్తున్నట్టు రాష్ట్ర హోంశాఖ అదనపు కార్యదర్శి సంజయ్ కృష్ణ ప్రకటించారు. బ్రహ్మపుత్ర లోయలోని అన్ని జిల్లాల్లో ఆల్ అస్సాం స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన చేపట్టారు. సోనిత్‌పూర్ జిల్లాలోని ఢేకియాజూలిలో శుక్రవారం రాత్రి అల్లరి మూకలు ఓ ఆయిల్ ట్యాంకర్‌కు నిప్పు పెట్టారు. దీంతో డ్రైవర్ తీవ్రంగా గాయపడగా, దవాఖానలో చికిత్స పొందుతూ మృతిచెందారు. ఏజేవైసీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రైల్వేస్టేషన్లను దిగ్బంధించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని రైళ్లను రద్దు చేస్తున్నట్టు రైల్వే శాఖ తెలిపింది. ఈ నెల 16 నుంచి 36 గంటలపాటు సామూహిక నిరాహార దీక్ష చేపట్టనున్నట్టు ఏజేవైసీపీ తెలిపింది. ఈ నెల 18న విధులకు హాజరుకామంటూ ఉద్యోగ సంఘాలు ప్రకటించాయి.

☛ మేఘాలయ రాజధాని షిల్లాంగ్‌లో ఆరు గంటలపాటు కర్ఫ్యూను సడలించారు. ఇన్నర్ లైన్ పర్మిట్‌ను (ఐఎల్‌పీ) రాష్ట్రంలో అమలు చేసేందుకు అసెంబ్లీని ప్రత్యేకంగా ఒకరోజు సమావేశపరిచి, తీర్మానం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.


☛ నాగాలాండ్‌లో పలుచోట్ల సాధారణ పరిస్థితులు నెలకొన్నాయి. ఉదయం ఆరు గంటల నుంచి ఆరుగంటలపాటు రాష్ట్ర బంద్‌కు నాగా స్టూడెంట్స్ ఫెడరేషన్ పిలుపునిచ్చింది. బంద్ ప్రభావం పాక్షికంగా కనిపించింది. విద్యాసంస్థలు తెరుచుకోలేదు.

**ప్రస్తుతం 'ఈశాన్య' పర్యటన వద్దు**

పౌర చట్టాన్ని వ్యతిరేకిస్తూ ఈశాన్య రాష్ట్రాల్లో తీవ్ర నిరసనలు జరుగుతున్న నేపథ్యంలో తమ దేశ ప్రజలు ఆయా రాష్ట్రాల పర్యటనకు వెళ్లకపోవడమే ఉత్తమమని అమెరికా, బ్రిటన్, ఇజ్రాయెల్, కెనడా, సింగపూర్, ఇజ్రాయెల్ దేశాలు సూచించాయి. ఒకవేళ తప్పనిసరిగా వెళ్లాలనుకునే వాళ్లు, అక్కడ ఉంటున్నవాళ్లు చాలా అప్రమత్తంగా ఉండాలని కోరాయి.

### ఢిల్లీలో నిరసనల హోరు


క్యాబ్‌ను వ్యతిరేకిస్తూ ఢిల్లీలో శనివారం కూడా ఆందోళనలు కొనసాగాయి. జంతర్‌మంతర్ వద్ద వందల మంది నిరసన తెలిపారు. దీంతో ఢిల్లీ మెట్రో కార్పొరేషన్ జన్‌పథ్ మెట్రోస్టేషన్‌ను తాత్కాలికంగా మూసివేసింది. మరోవైపు రణరంగంగా మారిన జామియా మిలియా ఇస్లామియా యూనివర్సిటీకి శనివారం నుంచి జనవరి 5వ తేదీ వరకు సెలవులు ప్రకటించారు. వర్సిటీ పరిధిలో అన్ని రకాల పరీక్షలను వాయిదా వేసినట్టు అధికారులు తెలిపారు. ముంబై లోని ఆజాద్ మైదానంలో వందల మంది అస్సామీయులు సమావేశం నిర్వహించారు. క్యాబ్ అమలుచేయొద్దని నినాదాలు చేశారు.



ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో పాల్గొన్న నిరసనకారులు


# నన్ను అభిశంసించడం సరికాదు

- నేను ఏ తప్పూ చేయలేదు
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్



**వాషింగ్టన్:** తాను ఏ తప్పూ చేయకపోయినా, తన హయాంలో దేశం మంచి పురోగతి సాధిస్తున్నా తనపై అభిశంసన తీసుకురావడం సరికాదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని, చట్టసభల నిర్వహణకు (కాంగ్రెస్‌కు) ఆటంకం కలిగించారని ట్రంప్‌పై నమోదైన రెండు అభిశంసన అభియోగాలను ఆమోదిస్తూ హౌస్ జ్యుడిషియల్ కమిటీ శుక్రవారం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ తీర్మానాన్ని వచ్చే వారం ప్రతినిధుల సభలో ప్రవేశపెట్టనున్నారు. అక్కడ ప్రతిపక్ష డెమొక్రాట్లకు ఆధిక్యం ఉన్నది. అనంతరం రిపబ్లికన్లకు మెజార్టీ ఉన్న సెనేట్‌లో అభిశంసనపై విచారణ మొదలవుతుంది. తనపై అభిశంసన తీసుకురావడంపై ట్రంప్ ట్విట్టర్ ద్వారా స్పందించారు. డెమొక్రటిక్ పార్టీ ద్వేషపూరిత పార్టీగా మారిందన్నారు. అభిశంసన పెద్ద ప్రహసనమని, రాజకీయ ప్రేరేపితంగానే దాన్ని తీసుకొచ్చారని మండిపడ్డారు. చాలా కాలం నుంచే తనపై ఇలాంటి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.

## గమోసా.. జోయ్ ఆయ్ అసోం.. హో హో



**గువాహటి:** క్యాబ్‌కు వ్యతిరేకంగా అసోంలో నిర్వహిస్తున్న ఆందోళనల్లో 'గమోసా', 'జోయ్ ఆయ్ అసోం', 'హో..హో' ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇందులో గమోసా అనేది అస్సామీయుల సంప్రదాయ వస్త్రం. తెలుపు వస్త్రంపై ఎరుపు రంగు గీతలు ఉండే చేనేత వస్త్రమిది. సాధారణంగా అస్సామీయులు పెద్దలకు, అతిథులకు బహుమతిగా దీనిని ఇస్తుంటారు. గమోసాను తమ సంస్కృతికి ప్రతీకగా భావిస్తుంటారు. ఇప్పుడు దానినే క్యాబ్‌పై నిరసన చిహ్నంగా వినియోగిస్తున్నారు. 'ఈ చట్టంతో మా సంస్కృతి, సంప్రదాయాలకు ప్రమాదం ఉన్నదని చెప్పడానికే నిరసనల్లో గమోసాను వినియోగిస్తున్నాం' అని అరునిమా బారువా అనే యువతి తెలిపారు. 'జోయ్ ఆయ్ అసోం' అనే వాక్యానికి 'అస్సాం మాతకు జై' అని అర్థం. 'క్యాబ్‌తో మా మాతృభూమికి ముప్పు పొంచి ఉన్నదిదని చెప్పడమే మా ఉద్దేశం' అని బ్రోజెన్ డెకా అనే వ్యక్తి చెప్పారు. ఇక.. 'హో..హో' అనే నినాదం ఆల్ అస్సాం స్టూడెంట్స్ యూనియన్ (ఆసు) ర్యాలీలు, సభల సందర్భంగా నేతలు, సభ్యులు తమ ఐక్యతను చాటిచెప్పేందుకు 'హో..హో' అని నినదిస్తుంటారు.

## సుప్రీంకోర్టులో ఒవైసీ పిటిషన్



క్యాబ్‌కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేసినట్లు ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు. దేశంలో బహుళత్వ, లౌకిక, రాజ్యాంగ, ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎంఐఎం పోరాడుతుందని చెప్పారు. ఇందుకోసం అందుబాటులో ఉన్న అన్ని రాజ్యాంగబద్ధ ఆయుధాలను ఉపయోగించుకుని, అన్ని వేదికల్లోనూ పోరాటం సాగిస్తామని ఆయన ట్వీట్ చేశారు. లోక్‌సభలో చర్చ సందర్భంగా ఆయన క్యాబ్‌ను తీవ్రంగా వ్యతిరేకించిన విషయం తెలిసిందే. క్యాబ్ బిల్లు ప్రతులను కూడా ఆయన చించివేశారు. ముస్లింలకు దేశం లేకుండా చేసేందుకు బీజేపీ యత్నిస్తున్నదని, ఈ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని మండిపడ్డారు. మరోవైపు, అసోం నాగరిక్ సమాజ్ (ఏఎన్ఎస్), ఫోరమ్ ఎగెనెస్ట్ క్యాబ్ అనే ప్రజా సంఘాలు కూడా క్యాబ్‌కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో పిల్ దాఖలు చేయనున్నట్లు ప్రకటించాయి.

## కాంగ్రెస్‌కు కడుపుమంట: షా

**దేవ్‌గఢ్/బగ్మారా:** పౌర చట్టం విషయంలో హింసకు కాంగ్రెస్ ఆజ్యం పోస్తున్నదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ధ్వజమెత్తారు. జార్ఖండ్‌లో శనివారం ఆయన మాట్లాడుతూ.. 'మేం క్యాబ్ తేవడంతో కాంగ్రెస్‌కు కడుపుమంటగా మారింది. ఈశాన్య రాష్ట్రాల సంస్కృతి,భాష, గుర్తింపుపై ఈ చట్టం ఎలాంటి ప్రభావం చూపబోదని నేను హామీ ఇస్తున్నా. మేఘాలయ సమస్యపై నిర్మాణాత్మకంగా చర్చిస్తాం. భయపడాల్సిన పని లేదు' అని అమిత్ షా పేర్కొన్నారు. జార్ఖండ్‌లో గత 55 ఏండ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేనిది, ఐదేండ్లలో బీజేపీ ప్రభుత్వం చేసిచూపిందని చెప్పారు.'జార్ఖండ్ ఎన్నికల్లో కశ్మీర్ సమస్య ఎందుకు అని రాహుల్‌గాంధీ, హేమంత్ సోరెన్ ప్రశ్నిస్తున్నారు. ఈ రాష్ట్రానికి చెందిన యువత దేశ సరిహద్దులను రక్షిస్తున్నారు. ఇటలీ కళ్లద్దాలు ధరించిన రాహుల్‌కు దేశ చరిత్ర తెలియదు' అని విమర్శించారు.

# రూ.41 వేల కోట్లు

- ఎస్సార్ స్టీల్ రుణదాతలకు ఇస్తున్న ఆర్సెలార్‌మిట్టల్
- అత్యధికంగా ఎస్బీఐకి రూ.12,161 కోట్లు




**న్యూఢిల్లీ, డిసెంబర్ 14:** ఎస్సార్ స్టీల్ రుణదాతలకు గొప్ప ఊరట లభించింది. ఈ సంస్థను దక్కించుకున్న ఆర్సెలార్‌మిట్టల్.. బకాయిల కోసం రూ.41 వేల కోట్లకుపైగా నగదును విడుదల చేసింది. సోమవారం ఈ మొత్తం ఆయా బ్యాంకులకు అందనున్నట్లు సమాచారం. ఎస్సార్ స్టీల్ బకాయిల్లో 90 శాతానికిపైగా బ్యాంకర్లు తిరిగి రాబట్టుకుంటుండగా, దివాలా చట్టం (ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్సీ కోడ్ లేదా ఐబీసీ) కింద ఇప్పటిదాకా బ్యాంకర్లకు దక్కిన అతిపెద్ద విజయంగా దీన్ని పరిశ్రమ అభివర్ణిస్తున్నది. ఓ దివాలా కేసులో బ్యాంకర్లు ఈ స్థాయిలో బకాయిలను వసూలు చేసిన దాఖలాలు ఇంతకుముందెప్పుడూ లేవు. కాగా, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్బీఐ అత్యధికంగా రూ.12,161 కోట్లను అందుకుంటున్నది. ఈ కేసులో ఎస్బీఐ బకాయిలు రూ.13,226 కోట్లుగా ఉన్నాయి. మొత్తం 27 బ్యాంకింగ్, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థల నుంచి ఎస్సార్ స్టీల్ రూ.48,175 కోట్ల రుణాలు తీసుకున్నది. వడ్డీతో ఇవి రూ.54,547 కోట్లకు చేరుకున్నాయి. అయితే దివాలా కేసు పరిష్కారంలో భాగంగా రూ.41,130.31 కోట్లను ఇప్పుడీ సంస్థలు పొందుతున్నాయి. దీంతో ఈ స్థాయిలో తిరిగి బకాయిలు వస్తుండటం కూడా ఓ రికార్డేనని పరిశ్రమ పెద్దలు చెబుతున్నారు. కాగా, ఎస్బీఐకి ఇప్పటికే ఈ మొత్తం నిధులు ఆర్సెలార్‌మిట్టల్ నుంచి అందాయని విశ్వసనీయంగా తెలుస్తున్నది. ఎస్సార్ స్టీల్ రుణదాతల కమిటీకి ఎస్బీఐనే నేతృత్వం వహిస్తున్న విషయం తెలిసిందే. ఇదిలావుంటే అంతర్జాతీయ ఉక్కు ఉత్పాదక దిగ్గజం ఆర్సెలార్‌మిట్టల్.. భారతీయ ఉక్కు తయారీ రంగంలో విస్తరించనుందని కేంద్ర ఉక్కు శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. శనివారం ఇక్కడ ఆయన ఆ సంస్థ చైర్మన్, సీఈవో లక్ష్మీ నివాస్ మిట్టల్‌తో భేటీ అయ్యారు.

## విజయాలు ముందున్నాయ్: కాంత్

**వాషింగ్టన్, డిసెంబర్ 14:** కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు తీసుకుంటున్న నిర్ణయాలు, చేపడుతున్న సంస్కరణలు.. దీర్ఘకాలంలో ప్రయోజనాలను అందిస్తాయని, ఆర్థిక విజయాలు ముందున్నాయని నీతి ఆయోగ్ సీఈవో అమితాబ్ కాంత్ అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను పోటీయుతంగా, ఉత్పాదక కేంద్రంగా మలుస్తాయన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. అమెరికా పర్యటనలో ఉన్న ఆయన శుక్రవారం పీటీఐకిచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'భారత్‌పై అంతర్జాతీయ మదుపరుల్లో గొప్ప నమ్మకం ఉంది' అన్నారు. బోస్టన్, న్యూయార్క్, వాషింగ్టన్ డీసీ నగరాల్లో కాంత్ పర్యటించారు. ఈ సందర్భంగా విద్యావేత్తలు, ఆవిష్కర్తలు, స్టార్టప్‌లు, కార్పొరేట్ లీడర్లు, ప్రభుత్వ అధికారులతో ఆయన సమావేశమయ్యారు.

# అప్పు పుట్టట్లేదు

## నీరవ్ మోదీ దెబ్బకు ఆర్థిక వ్యవస్థ ఢమాల్

- పీఎన్బీ మోసంతో రుణాలకు వెనుకాడుతున్న బ్యాంకులు
- ఆభరణాల పరిశ్రమసహా ఆయా రంగాలు ప్రభావితం
- మందగమనంపై పోరులో సర్కారుకు సమస్యలు




**న్యూఢిల్లీ, డిసెంబర్ 14:**

నీరవ్ మోదీ.. దేశీయ బ్యాంకుల్నే గాక, దేశ ఆర్థిక వ్యవస్థనూ ముంచేసిన వజ్రాల వ్యాపారి. ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సంస్థ పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్బీ)ను రూ.14 వేల కోట్లు మోసం చేసి విదేశాలకు పారిపోయిన నీరవ్ వల్ల ఇప్పుడు దేశాన్ని మందగమనం నుంచి బయటపడేసేందుకు మోదీ సర్కారు నానా తంటాలే పడుతున్నది. అవును.. దేశ చరిత్రలోనే అతిపెద్ద బ్యాంక్ మోసంగా చెప్పుకుంటున్న పీఎన్బీ కుంభకోణం నేపథ్యంలో బ్యాంకులు రుణాల విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాయి. దీంతో రుణాల మంజూరు దారుణంగా పడిపోగా, వివిధ రంగాల వ్యాపారాన్ని ఇది ప్రభావితం చేస్తున్నది. అటు రిజర్వ్ బ్యాంక్, ఇటు కేంద్ర ప్రభుత్వం రుణాలను పెంచేందుకు ఎన్ని చర్యలు చేపడుతున్నా.. బ్యాంకర్లను మాత్రం భయాలు వీడటం లేదు.

**నగల వర్తకంపైనే కాదు..**

నీరవ్ మోదీ సెగ.. నగల వర్తకాలనే కాదు.. ఇతర అన్ని రంగాలకూ తగిలింది. కార్ల తయారీదారుల నుంచి రిటైలర్ల వరకు అందరిపైనా ఈ ప్రభావం కనిపిస్తున్నది. రుణాలు తగ్గి వినియోగ సామర్థ్యం బలహీనపడింది. ఇక ఆభరణాల రంగం గురించైతే ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. భారతీయ రత్నాలు, నగల పరిశ్రమకు.. జీడీపీలో ప్రధాన వాటానే ఉన్నది. దాదాపు 50 లక్షల మందికి ఉపాధినిస్తున్న ఈ రంగం.. జీడీపీలో సుమారు 7 శాతం, ఎగుమతుల్లో 15 శాతం వాటాలను కలిగి ఉన్నది. అయినప్పటికీ ఈ రంగానికిప్పుడు రుణాలు చాలా దూరమైయ్యాయి. నిరుడు మార్చి నుంచి ఈ ఏడాది అక్టోబర్‌దాకా వచ్చిన రుణాలు గతంతో పోల్చితే 14 శాతం పడిపోయాయి. దీనివల్ల వ్యాపారం మందగించి చాలామంది ఉద్యోగాలను కోల్పోవాల్సి వస్తున్నది. 'వజ్రాల పరిశ్రమలో నా 40 ఏండ్ల అనుభవంలోనే ఎప్పుడూ ఇలాంటి పరిస్థితుల్ని చూడలేదు' అని సూరత్ డైమండ్ అసోసియేషన్ అధ్యక్షుడు బాబూభాయ్ కత్రియా వ్యాఖ్యానించడాన్ని బట్టి పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. దేశంలోనే వజ్రాల పాలిషింగ్‌కు సూరత్ ప్రధాన కేంద్రం. ప్రపంచంలోని 15 ముడి వజ్రాల గనుల్లో 14 గనుల ఉత్పత్తిని ఇక్కడి సంస్థలే పాలిష్ చేస్తుంటాయి. డీబీర్స్, అల్రోసా పీజేఎస్సీ వంటి ప్రముఖ సంస్థలకు ఇక్కడ కేంద్రాలున్నాయి.



### నగదు కొరత

నీరవ్ మోదీ మోసం పరిశ్రమకు నగదు కొరతను తెచ్చిపెట్టింది. ఒకప్పుడు బ్యాంక్ రుణాలకు కొదవే లేదని, ఇప్పుడు రుణాలు అడిగేందుకు వెళ్లాలంటేనే ఏదోలా ఉందని సూరత్ వ్యాపారులు చెబుతున్నారు. ఈ క్రమంలో దిగుమతులు-ఎగుమతులు చేయలేని స్థితికి వచ్చామని అంటున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు దేశంలోకి ముడి వజ్రాల దిగుమతి 22 శాతం పతనమైందని, పాలిష్ వజ్రాల ఎగుమతి 18 శాతం క్షీణించిందని రత్నాలు, ఆభరణాల ఎగుమతి ప్రోత్సాహక మండలి (జీజేఈపీసీ) గణాంకాలు చెబుతున్నాయి. ఇక నీరవ్‌కు ఇక్కడ పాలిష్ యూనిట్ ఉండగా, అది మూతబడటంతో పనివాళ్లంతా రోడ్డునపడ్డారు. దీంతో మార్కెట్‌లో డిమాండ్ తగ్గి నైపుణ్యం ఉన్నవారికీ జీతాలు పడిపోయాయి. ఒక్క సూరత్‌లోనే 10 లక్షల నుంచి 15 లక్షల వరకు కార్మికులు ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. ఇక్కడ దాదాపు 5 వేల పెద్ద, చిన్న పాలిష్ యూనిట్లున్నాయి. నీరవ్ బాగోతంతో వీరందరి భవిష్యత్తు ఇప్పుడు ప్రమాదంలో పడిందని పరిశ్రమ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## రూ.2,617 కోట్ల ఎన్‌పీఏలను ప్రకటించని పీఎన్బీ

**న్యూఢిల్లీ, డిసెంబర్ 14:** ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సంస్థ పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్బీ) గత ఆర్థిక సంవత్సరం (2018-19) రూ.2,617 కోట్ల మొండి బకాయి (నిరర్థక ఆస్తులు లేదా ఎన్‌పీఏ)లను ప్రకటించలేదని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తెలిపింది. ఈ మేరకు తమ రిస్క్-అసెస్‌మెంట్ నివేదికలో పేర్కొన్నది. స్థూల ఎన్‌పీఏ రూ.78,472.70 కోట్లుగా ఉందని, నికర ఎన్‌పీఏ రూ.30,037.66 కోట్లుగా ఉందని పీఎన్బీ ప్రకటించింది. అయితే స్థూల ఎన్‌పీఏ రూ.81,089.70 కోట్లని, నికర ఎన్‌పీఏ రూ.32,654.66 కోట్లని ఆర్బీఐ తెలిపింది. ఇటీవల ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్బీఐ సైతం రూ.12 వేల కోట్ల ఎన్‌పీఏలను ప్రకటించలేదని ఆర్బీఐ స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇప్పుడు పీఎన్బీ వ్యవహారం బయటపడగా, బ్యాంకుల లాభాలు చూసి బ్యాంకింగ్ రంగంలో మొండి బకాయిలు తగ్గుతున్నాయని వచ్చిన అంచనాలు తప్పవుతున్నాయి.



## టీకి 'పౌరసత్వ' సెగ

- అసోంలో ఉత్పత్తి, పంట క్రయవిక్రయాలకు విఘాతం
- సరఫరాల్లోనూ ఇబ్బందులు పడుతున్న వ్యాపారులు

**కోల్‌కతా/గువాహటి, డిసెంబర్ 14:** పౌరసత్వ సవరణ చట్టం సెగ అసోం టీ పరిశ్రమకు తగులుతున్నది. ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రంలో జరుగుతున్న ఆందోళనలు.. చాలా టీ తోటల్లో ఉత్పత్తికి విఘాతం కలిగిస్తున్నాయి. చివరకు గువాహటి తేయాకు వేలం కేంద్రం వద్ద లావాదేవీలూ నిలిచిపోయాయి. తేయాకు సరఫరాలో సైతం ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని పరిశ్రమ వర్గాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. 'శీతాకాలంలో ఎక్కువ డిమాండ్ ఉండనప్పటికీ.. చాలా తోటల్లో ఆకు సేకరణ, ఇతరత్రా ఉత్పాదక కార్యకలాపాలు ఈ ఆందోళనల కారణంగా ప్రభావితమవుతున్నాయి' అని ఈశాన్య టీ అసోసియేషన్ సలహాదారు బైద్యనాద బార్కకోటి పీటీఐతో అన్నారు. నిజానికి గత కొన్నేండ్లతో పోల్చితే ఈ డిసెంబర్‌లో పరిస్థితులు టీ పరిశ్రమకు అనుకూలంగా ఉన్నాయి. నాణ్యమైన తేయాకు ఉత్పత్తి అవుతున్నది. కానీ బంద్‌లు, నిరసనలతో ఉత్పాదక కార్యకలాపాలకు ఆటంకం ఏర్పడుతున్నదన్నారు. 'మంగళవారం బంద్‌తో అన్ని తోటలు మూతబడ్డాయి. మళ్లీ శుక్రవారం ఆకు సేకరణ మొదలైంది. కానీ రవాణా వ్యవస్థ స్తంభించిపోవడంతో పూర్తిస్థాయిలో కార్మికులు రాలేకపోతున్నారు' అని అసోం చిన్నతరహా టీ తోటల నిర్వహణదారుల సంఘం ప్రధాన కార్యదర్శి కరుణ మహన్త పీటీఐకి తెలిపారు. పెద్ద ఎత్తున ఆందోళనలు చెలరేగుతుండటంతో పోలీసులు కర్ఫ్యూ విధిస్తున్న విషయం తెలిసిందే. కాగా, కార్మికుల కొరత కారణంగా ఈ నెల 19 వరకు ఆకు సేకరణ సమయాన్ని టీ బోర్డు పొడిగించినట్లు వ్యాపారులు చెబుతున్నారు. నిజానికి నాణ్యమైన తేయాకు కోసం ఈ నెల మధ్య నాటికే ఆకు సేకరణ ఆపేయాలని టీ బోర్డు స్పష్టం చేసింది. ఇదిలావుంటే నిలిచిపోయిన ఇంటర్నెట్ సేవలు కూడా తమ వ్యాపారాన్ని దెబ్బ తీస్తున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. హింసాత్మక ఘటనలు వ్యాపించకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఇంటర్నెట్ సర్వీసులను పోలీసులు ఆపేస్తున్నారు. దీంతో కార్మికులకు ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవల ద్వారా జీతాలు చెల్లించలేని పరిస్థితి ఉందని వ్యాపారులు అంటున్నారు. 'ప్రతీ వారం గువాహటి టీ వేలం కేంద్రంలో దాదాపు 40-45 లక్షల కిలోల తేయాకు అమ్ముడయ్యేది. కానీ ఈ వారంలో ఇప్పటిదాకా 15 లక్షల కిలోల అమ్మకాలే జరిగాయి' అని గువాహటి టీ వేలం కొనుగోలుదారుల సంఘం కార్యదర్శి దినేశ్ బిహానీ అన్నారు.

**అడ్డుకోవద్దు: ఆయిల్ ఇండియా**

చమురు, గ్యాస్ సరఫరాకు అంతరాయం కలిగించవద్దని ఆందోళనకారులకు ప్రభుత్వ రంగ చమురు సంస్థ ఆయిల్ ఇండియా లిమిటెడ్ (ఓఐఎల్) విజ్ఞప్తి చేసింది. దీనివల్ల సామాన్యులకూ సమస్యలు తప్పవని గుర్తుచేసింది. స్థానికంగా ఉన్న ఓ ప్రముఖ ఆంగ్ల దినపత్రికలో సంస్థ ఈ మేరకు బహిరంగ ప్రకటన ఇచ్చింది. రోజువారి కార్యకలాపాలు నిలిచిపోతే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కూడా దెబ్బతింటుందన్నది. ముఖ్యంగా సహజ వాయువు వినియోగదారులకు, రిఫైనరీలకు ముడి చమురు సరఫరా నిలిచి రిటైల్ మార్కెట్‌లో అన్ని రకాల ఇంధన ధరలు పెరిగే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేసింది. ఇప్పటికే పెట్రోల్ బంకుల వద్ద వాహనదారులు క్యూ కడుతుండగా, పరిస్థితులు ఇలాగే కొనసాగితే తీవ్ర సంక్షోభం ఖాయమని ఆయిల్ ఇండియా ఈ సందర్భంగా హెచ్చరించింది.

## బ్యాంకర్లకు లభించని ఊరట

కార్వీ కేసులో అభ్యర్థనల్ని తిరస్కరించిన సెబీ

**న్యూఢిల్లీ, డిసెంబర్ 14:** కార్వీ స్టాక్ బ్రోకింగ్ లిమిటెడ్ (కేఎస్‌బీఎల్) కేసులో బ్యాంకర్ల అభ్యర్థనను మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ తిరస్కరించింది. కార్వీ దగ్గర్నుంచి క్లయింట్లకు వారివారి సెక్యూరిటీలను తరలిస్తున్న అంశాన్ని సెబీతోనే తేల్చుకోవాలని సెక్యూరిటీస్ అప్పీలెట్ ట్రిబ్యునల్ బ్యాంకర్లకు సూచించిన విషయం తెలిసిందే. దీంతో కార్వీకి రుణాలిచ్చిన బజాజ్ ఫైనాన్స్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్‌లు సెబీ వద్దకు వెళ్లగా, బ్యాంకర్లకు నిరాశే మిగిలింది. రూ.2,300 కోట్ల విలువైన 95 వేలకుపైగా క్లయింట్ల సెక్యూరిటీలను నిబంధనలకు విరుద్ధంగా కార్వీ తమ సొంత ఖాతాలోకి తరలించినది విదితమే. అనంతరం వాటిని బ్యాంకులు ఇతర బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)ల వద్ద తనఖా పెట్టి వ్యక్తిగత, సంస్థాగత అవసరాల కోసం రూ.600 కోట్ల రుణాలను పొందినదీ తెలిసిందే. దీంతో ఈ సెక్యూరిటీలను మదుపరుల ఖాతాల్లోకి బదిలీ చేయాలని నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్‌ఎస్‌డీఎల్)కు సెబీ సూచించినదీ విదితమే. ఈ నేపథ్యంలో దాదాపు 83 వేల క్లయింట్ల సెక్యూరిటీలు ఇప్పటికే వారివారి ఖాతాల్లోకి వచ్చేశాయి. దీన్ని వ్యతిరేకిస్తూ రుణదాతలు ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు. సెబీ నిర్ణయం తమకు నష్టం కలిగిస్తున్నదని వాదించాయి. అయితే ఈ వ్యవహారంలో సెబీదే తుది నిర్ణయమని ట్రిబ్యునల్ తేల్చిచెప్పింది.

www.avinashreddy.com
రెడ్డి వధూవరుల వివాహ సంబంధాలకై సంప్రదించండి: 690, RoadNo.3, BanjaraHills, Hyd.
Tuesday Holiday, Timings: 10 AM to 5 PM, avinash11818@gmail.com
93933 11818

వధువు కావలెను
★ Reddy Residency Doctor, 29, 5'11", 20 Crores USA. Cont:Road-3, Banjara Hills, Hyd. 93933 11818. www.avinashreddy.com
★ Reddy Bengaluru, BE, MS, 28, 5'11", Business Very Rich. Cont:Road-3, Banjara Hills, Hyd. 93933 11818. www.avinashreddy.com
★ Reddy BE MS, 27, 6' SWE, H1, 80K, 15 Crores, USA. Cont:Road-3, BanjaraHills, Hyd. 93933 11818. www.avinashreddy.com
★ Reddy Divorce, Bengaluru, B.Tech., 32, 5'11", SWE, 9L P/A, Handsome. Cont:Road-3, BanjaraHills, Hyd. 93933 11818. www.avinashreddy.com
★ Reddy BE IIT, MS Ph.D, USA 28, 5'11", Rich. Cont:Road-3, BanjaraHills, Hyd. 93933 11818. www.avinashreddy.com
★ Reddy Canada, BE, MS, 29, 6'1", Engineer, 115 K. Cont:Road-3, BanjaraHills, Hyd. 93933 11818. www.avinashreddy.com

వరుడు కావలెను
★ Reddy MBBS MD 26, 5'5" Doctor 40 Crores Fair. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com
★ Reddy MCA, 31, 5'4", 10 Crores, Fair & Slim. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com
★ Reddy BE, 22, 5'2", 7L P/A, SWE, Hyderabad, Fair. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com
★ Reddy Bengaluru, MBBS, 22, 5'4", Rich. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com
★ Reddy BE, MBA, 27, 5'4", 43,000 P/M, Hyd. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com
★ Reddy BE,MS, 26, 5'5", Software, USA, 5 Crores, Fair & Slim.Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com



www.avinashreddy.com
అవినాష్ రెడ్డి మ్యారేజెస్
తెలంగాణ రెడ్డి వివాహ సంబంధాలకు సంప్రదించండి
690, Road No-3, BanjaraHills HYDERABAD
98480 11818
D.V. Koti Reddy

★ Reddy MS, 30, 5'11", Project Manager, 145K, H1, USA Rich. Cont:Road-3, BanjaraHills, Hyd. 93933 11818. www.avinashreddy.com
★ Reddy Chennai, BE, M.Tech, 28, 6'3", 2 Crores, Handsome. Cont:Road-3, BanjaraHills, Hyd. 93933 11818. www.avinashreddy.com
★ Reddy BE (IIT) MS Ph.D, MIT 28, 5'11", 5 Crores USA, Handsome. Cont:Road-3, BanjaraHills, Hyd. 93933 11818. www.avinashreddy.com
★ Reddy Bengaluru BE (NIT), MBA, 30, 5,9", 30L P/A, 10 Crores. Cont:Road-3, BanjaraHills, Hyd. 93933 11818. www.avinashreddy.com
★ Reddy Business, BE,MS (USA), 27, 5'7", 30 Crores, Handsome.Cont:Road-3, BanjaraHills, Hyd. 93933 11818. www.avinashreddy.com
★ Reddy BE, MS, 28, 5'11", Software, 100 K, USA. Cont:Road-3, BanjaraHills, Hyd. 93933 11818. www.avinashreddy.com
★ Reddy BE, MS, 26, 5'9", 90K, Software, 13 Crores. Cont:Road-3, BanjaraHills, Hyd. 93933 11818. www.avinashreddy.com
★ Reddy BE, MS, 30, 5'7", H1, Software, USA. Cont:Road-3, BanjaraHills, Hyd. 93933 11818. www.avinashreddy.com
★ Reddy BE, MS, 24, 5'5", SWE, 70K, H1, USA, 3 Crores. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com
★ Reddy BE (IIT), MS, 25, 5'2", 120K, SWE, 20 Crores Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com
★ Reddy BE, MBA, 24, 5'5", 10 Crores, Fair & Slim. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com
★ Reddy CA, 25, 5'5", Hyderabad, 2 Crores, Fair. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com
★ Reddy BE, NIT, MS, 25, 5'4", 5 Crores, Hyd, Fair. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com
★ Reddy Australia, BE, MS, 24, 5'5", Software, 3.5 Crores. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com
★ Reddy BE, MBA IIM, 27, 5'2", Manager, 10 L P/A, Fair. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com
★ Reddy BE, MBA, 25, 5'3", Hyderabad, Fair & Slim. Cont:Road-3, Banjara Hills, Hyd. 98480 11818. www.avinashreddy.com

వైష్ణవి ఆర్యవైశ్య మ్యారేజ్ బ్యూరో
అందమైన ఆర్యవైశ్య వధూవరులకు సంప్రదించండి:
G-7, B-Block, Alliance Building, Beside Natraj Theatre, Opp: Mahbub College, Secunderabad-500 003.
Ph: 040-66512299, Cell:98493 52215
9849234728, 9246182216, 9966002215
www.vaishnaviaryavysa.com
vaishnavi_marriage@yahoo.co.in
e-mail: srinivasguptaoo@gmail.com

వధువు కావలెను
★ ఆర్యవైశ్య: 27/ 5'10"/ B.Tech/ M.Tech/ MS (USA)/ Software-USA/ 110K PA/ H1B/ 10 Cr./ Fair/ Now in India/ Intelligent వరునికి వధువు కావలెను. Cont: Vyshnavi Marriage Bureau 9849352215, 9849234728
★ ఆర్యవైశ్య: 26/ 5'10"/ CA, CMA, B.Com/ Wipro Finance/ 80 Cr./ Very Fair/ Excellent in Skills వరునికి వధువు కావలెను. Cont: Vyshnavi Marriage Bureau 9849352215, 9849234728
★ ఆర్యవైశ్య: 32/ 5'6"/ MS in USA (CS)/ Software-USA/ 100K PA/ 6 Cr./ Fair/ Now in India వరునికి వధువు కావలెను. Cont: Vyshnavi Marriage Bureau 9849352215, 9849234728
★ ఆర్యవైశ్య: 30/ 5'8"/ B.Tech (CS)/ MBA/ Pyan India Tax-Hyd/ 9 Lakhs PA/ 5 Cr./ Fair వరునికి వధువు కావలెను. Cont: Vyshnavi Marriage Bureau 9849352215, 9849234728
★ ఆర్యవైశ్య: 31/ 5'5"/ MBBS, DMO/ Govt. Medical/ Doctor (Govt.)/ 15 Cr./ Fair/ Very Brilliant వరునికి వధువు కావలెను. Cont: Vyshnavi Marriage Bureau 9849352215, 9849234728
★ ఆర్యవైశ్య: 40/ 5'5"/ BS in Engineering/ J.T.O. in BSNL/ 3 Cr./ 65,000/- PM/ Fair వరునికి వధువు కావలెను. Cont: Vyshnavi Marriage Bureau 9849352215, 9849234728
★ ఆర్యవైశ్య: 31/ 5'8"/ CA (Vizag)/ 7 Laks PA/ 3 Cr./ Very Fair వరునికి వధువు కావలెను. Cont: Vyshnavi Marriage Bureau 9849352215, 9849234728
★ ఆర్యవైశ్య: 34/ 5'10"/ MBA/ Business/ Fair/ 2 Cr. వరునికి వధువు కావలెను. Cont: Vyshnavi Marriage Bureau 9849352215, 9849234728
★ ఆర్యవైశ్య: 30/ 5'8"/ B.Tech, LLB/ Advocate/ 20 Cr./ Fair వరునికి వధువు కావలెను. Cont: Vyshnavi Marriage Bureau 9849352215, 9849234728
★ ఆర్యవైశ్య:40/5'5"/Business/ Second Marriage/3 Cr./Fair వరునికి వధువు కావలెను. Cont: Vyshnavi Marriage Bureau 9849352215, 9849234728

వరుడు కావలెను
★ ఆర్యవైశ్య: 23/ 5'5"/ M.Sc, Maths/ Very Fair/ 2 Cr. వధువుకు వరుడు కావలెను. Cont: Vyshnavi Marriage Bureau 9849352215, 9849234728
★ ఆర్యవైశ్య: 27/ 5'4"/ M.Tech (CSE)/ Fair/ 1.5 Cr. వధువుకు వరుడు కావలెను. Cont: Vyshnavi Marriage Bureau 9849352215, 9849234728
★ ఆర్యవైశ్య: 22/ 5'3"/ B.Com (Computers)/ MBA/ Fair వధువుకు వరుడు కావలెను. Cont: Vyshnavi Marriage Bureau 9849352215, 9849234728
★ ఆర్యవైశ్య: 22/ 5'4"/ B.Tech (CSE)/ Govt. Job/5 Lakhs PA/Fair/VeryTallented వధువుకు వరుడు కావలెను. Cont: Vyshnavi Marriage Bureau 9849352215, 9849234728
★ ఆర్యవైశ్య: 26/ 5'3"/ B.Tech (CS)/ Software Hyd/ 4 Lakhs PA/ Very Fair/ Only USA Matches వధువుకు వరుడు కావలెను. Cont: Vyshnavi Marriage Bureau 9849352215, 9849234728
★ ఆర్యవైశ్య: 25/ 5'2"/ B.Tech/ Fair/ Kind Hearted వధువుకు వరుడు కావలెను. Cont: Vyshnavi Marriage Bureau 9849352215, 9849234728
★ ఆర్యవైశ్య: 24/ 5'3"/ MBBS, DGO/ Doctor/ Very Fair వధువుకు వరుడు కావలెను. Cont: Vyshnavi Marriage Bureau 9849352215, 9849234728
★ ఆర్యవైశ్య: 28/ 5'4"/ Pharma-D, MS (USA)/ Abroad/ 100K/ Very Fair/ Excellent in Skills వధువుకు వరుడు కావలెను. Cont: Vyshnavi Marriage Bureau 9849352215, 9849234728
★ ఆర్యవైశ్య: 23/ 5'1"/ B.Arch/ Architect/ Fair/ 2 Cr. వధువుకు వరుడు కావలెను. Cont: Vyshnavi Marriage Bureau 9849352215, 9849234728
★ ఆర్యవైశ్య: 40/ 5'2"/ Second Marriage/ Fair/ Job/ 4 Lakhs PA వధువుకు వరుడు కావలెను. Cont: Vyshnavi Marriage Bureau 9849352215, 9849234728

బాబురావు మ్యారేజ్ బ్యూరో

మాల, మాదిగ స్పెషల్: IAS, IPS, IRS, IES, Doctors, SWE, Govt.Job, విదేశీ, సంబంధాలకై సంప్రదించండి : H.No. 33-6-556, రంగశాయిపేట్, వరంగల్, జగిత్యాల, HYD. 7893013265, 9966621170.

వరుడు కావలెను
★ మాల హిందూ: Age: 25, Ht: 5'.4", B.Tech (IIT) MBA (IIM) SWE, 27 లక్షలు, Age: 25, Ht: 5'.4", MD.Pediatrics, వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 7893013265
★ మాదిగ హిందూ: Age: 27, Ht: 5'.3",B.Tech (NIT) Airport Officer, Age: 26, Ht: 5.4", B.Tech T.S. Transco A.E. వధువులకు తగిన వరులు కావలెను. ఫోన్: 7893013265.
★ మాదిగ క్రిష్టియన్: Age: 25, Ht: 5.4", MBBS, M.S. Gen. Surgeon, Age: 25, Ht: 5.3", B.Tech, RWS A.E.E. వధువులకు తగిన వరులు కావలెను. ఫోన్: 7893013265.
★ మాల హిందూ: Age: 25, Ht: 5'.4", RWS - A.E.E, Age: 26, Ht: 5.3", R&B A.E.E, Age: 25, Ht: 5.3", GHMC A.E.E, వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 7893013265
★ మాల హిందూ రెండ సంబంధం: Age: 32, Ht: 5.4", B.Tech, IRS Income Tax కమీషనర్, Age: 30, Ht: 5.4", SBI Manager వధువులకు తగిన వరులు కావలెను. ఫోన్: 7893013265.
★ మాదిగ హిందూ: Age: 29, Ht: 5'.4", MD. General Medicine, Age: 28, Ht: 5.4", B.Tech, MS USA H+1 Vissa, వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 7893013265
★ మాల హిందూ: Age: 28, Ht: 5'.4", MBBS, MS, OBG, Age: 29, Ht: 5'.4", M.Sc. Group-II Acto వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 7893013265
★ మాదిగ హిందూ : Age: 29, Ht: 5'.4", M.Sc. Group-I Officer, Age: 27, Ht: 5'.3", B.A., LL.B, LL.M, Civil Judge (Govt.) వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 7893013265.
★ మాల క్రిష్టియన్ : Age: 27, Ht: 5'.3", LIC-AAO, Age: 28, Ht: 5'.4", SBI PO, Age: 26, Ht: 5'.4", MD. Pediatric, వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 7893013265.
★ మాదిగ హిందూ : Age: 26, Ht: 5'.2", B.Tech (IIT) MBA (IIM) SWE, 27 లక్షలు, Age: 27, Ht: 5'.4", GHMC, AEE, వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 7893013265.

వధువు కావలెను
★ మాదిగ హిందూ : Age: 34, Ht: 5'.8", Group-I Officer, Age: 30, Ht: 5'.10", B.Tech (IIT) BHEL Manager, వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 7893013265.
★ మాల క్రిష్టియన్: Age: 29, Ht: 5.10", B.Tech(IIT), SWE 45 లక్షలు, Age: 28, Ht: 5.10", B.Tech (IIT) IRS, వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 7893013265.
★ మాదిగ హిందూ: Age: 27, Ht: 5.'6", B.Tech (IIT) IOCL Manager, Age: 29, Ht: 5.'10", B.Tech (IIT) MBA (IIM) USA, 7 లక్షలు, వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 7893013265.
★ మాల హిందూ:- Age: 27, Ht: 5'.6", B.Tech (IIT), IRS, Age: 33, Ht: 5'.10", IAS Collector, Age: 33, Ht: 5'.6", IRTS Railway కమీషనర్, వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 7893013265.
★ మాదిగ హిందూ : Age: 28, Ht: 5'.6", M.Tech, T.S. Transco A.E., Age: 30, Ht: 5'.8", IPS, SP, వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 7893013265.
★ మాల హిందూ: Age: 26, Ht: 5.9", B.Tech, (IIT) BPCL Manager, Age: 28, Ht: 5.9", M.Tech, T.S. Genco A.E. వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 7893013265.
★ మాల క్రిష్టియన్: Age: 29, Ht: 5.9", B.Tech(IIT), IES, Age: 28, Ht: 5.'9", B.Tech, (IIT) GAIL Manager, వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 7893013265.
★ మాదిగ హిందూ : Age: 29, Ht: 5'.10", MD, Gen. Medicine, Age: 29, Ht: 5.'8", MS Ortho, వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 7893013265.
★ మాల హిందూ:- Age: 29, Ht: 5'.10", MD. Gen. Medicine Super Speciality, Age: 29, Ht: 5'.8", MD Pediatrics వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 7893013265.
★ మాల క్రిష్టియన్: Age: 29, Ht: 5.9", MBBS, MS Ortho, Age: 29, Ht: 5.10", MD. Gen. Medicine, Age: 29, Ht: 5.8", MD. Pediatrics వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 7893013265.

OM SAI KRUPA MARRIAGE BUREAU
Registration Office, H.No. 1-8-604/2, Balasamudram, Beside: HDFC Bank Lane, Hanamkonda, Warangal. Prop: R. Ajay Kumar. Whatsapp No: 7382760670. H.O: Hyderabad: omsaikrupamb@yahoo.com
మమ్మల్ని సంప్రదించండం మీ వంతు, మీ యొక్క బాధ్యతలు మోయడం మా వంతు. అన్నికులముల, అన్ని మతముల దేశీ, విదేశ (డాక్టర్స్ స్పెషలిస్ట్) వివాహ సంబంధాలకై సంప్రదించండి.

వరుడు కావలెను
★ మాదిగ: Age: 30, Ht: 5'.4", MBA, Group కి Prepar అవుతున్న అమ్మాయి, Age: 29, Ht: 5'.4", MPT, Doctor చేస్తున్న అందమయిన వధువులకు Govt.Officers, Engg, SWE గల Well Settled వరులు కావలెను. Cell & Whatsapp: 9849943080.
★ మాదిగ హిందూ: Age: 30, Ht: 5'.7", MBBS MD Artho, Age: 28, Ht: 5'.5", MBBS, MD అందమైన వధువుకు MBBS/P.G./Well Settled వరుడు కావలెను. Cell & Whatsapp: 9849943080.
★ మాల: Age: 26, Ht: 5'.2", BDS, Age: 29, Ht: 5'.2", MBBS, PG, Age: 30, Ht: 5'.4", MBBS, PG, అందమైన వధువుకు MBBS,PG, Well Swttled వరులు కావలెను. Cell & Whatsapp: 9849943080.
★ మాల: Age: 28, Ht: 5'.4", MBBS, PG, Age: 29, Ht: 5'.3", MBBS, PG, Age: 30, Ht: 5'.2", MBBS, PG, Age: 34, Ht: 5'.6", MBBS, PG, అందమైన వధువులకు Well Settled వరులు కావలెను. Cell & Whatsapp: 9849943080.
★ మాల: Age: 28, Ht: 5'.4", Group-I Officer, Age: 32, Ht: 5'.5", Central Govt.Officer, Age: 27, Ht: 5'.2", Govt.Officer, Age: 30, Ht: 5'.2", Bank Manager, Age: 29, Ht: 5'.4", M.Tech, SWE, Well Settled వధువులకు తగిన వరులు కావలెను. Cell & Whatsapp: 9849943080.
★ ముదిరాజ్: Age: 23, Ht: 5'.4", M. Pharmacy, Private Job, Age: 23, 5.4, M.Tech, అందమైన వధువులకు M.Tech, MBA, MCA, Govt, Private , Software వరుడు కావలెను. Cell & Whatsapp: 9849943080.
★ గంగపుత్ర (బెస్త): Age: 30, Ht: 5'.4", MBA, ప్రైవేట్ ఉద్యోగి, Age: 30, Ht: 5'.4", గవర్నమెంట్ ఉద్యోగి, అందమైన అమ్మాయిలకు తగిన వరుడు కావలెను. Cell & Whatsapp: 9849943080.
★ బ్రాహ్మణ: Age: 22, Ht: 5'.1", B.Tech NIIT MBA అందమైన Well Settled వధువుకు Govt., Engg/Govt Officers/SWE, Well Settled తగిన వరులు కావలెను. Cell & Whatsapp: 9849943080.
★ ఎర్ర గొల్ల యాదవ: Age: 27, Ht: 5'.4", M.Pharm, Age: 28, Ht: 5'.2", MBA, Age: 26, Ht: 5'.2", B.Tech, MBA, Age: 21, Degree అందమైన Well Settled వధువులకు తగిన వరులు కావలెను. Cell & Whatsapp: 9849943080.
★ రెడ్డి : Age: 29, Ht: 5'.2", Bank Employee Age: 28, Ht: 5'.4", B.Tech, SWE, Age: 32, Ht: 5'.4", B.Tech, SWE, 30 Lakhs / P.A. అందమైన Well Settled వధువులకు తగిన SWE/Govt. Employee Well Settled వరుడు కావలెను. Cell & Whatsapp: 9849943080.

వధువు కావలెను
★ మాల: Age: 30, Ht: 5'.11", B.Tech, IPS Officer Well Settled వరుడికి, డాక్టర్స్, IPS (or) గ్రూప్ 1 ఆఫీసర్స్ స్టేట్ &సెంట్రల్ అందమైన వధువు కావలెను. Cell & Whatsapp: 9849943080.
★ బ్రాహ్మణ : Age: 25, Ht: 5'.10", BBM, MS కెనడాకు వెళ్ళే అబ్బాయి, Age: 27, Ht: 5'.6", B.Tech, MS, USA, SWE వరులకు అందమైన తగిన వధువులు కావలెను. Cell & Whatsapp: 9849943080.
★ మాల: Age: 30, Ht: 5'.8", B.Tech, MBA, IAS Officer వరుడికి, Age: 32, Ht: 5'10", MBBS IRS Officer, IAS, IRS, Group-I అందమైన వధువు కావలెను. Cell & Whatsapp: 9849943080.
★ మాల : Age: 32, Govt Doctor MBBS/PG, Age: 35, Ht: 5'.7", MBBS/PG Employee, Age: 32, Ht: 5.5, MBBS/ Central Govt Doctors/ Well Settled వరులకు తగిన అందమైన వధువులు కావలెను. Cell & Whatsapp: 9849943080.
★ మాల : Age: 32, Ht: 5'.6", DRDO Employee, Age: 29, Ht: 5'.10", MBA, Police-CP, Age: 39, Ht: 5.6, B.Tech, Govt.Engg, Age: 38, Ht: 5.5, B.Tech, Govt. Engg Well Settled వరులకు తగిన అందమైన వధువులు కావలెను. Cell & Whatsapp: 9849943080.
★ మాదిగ : Age: 33, Ht: 5'.5", Central Govt A.O., Age: 30, Ht: 5'.5", Govt Engg., Age: 30, Ht: 5.7, APSEP Govt Employee, Age: 35, Ht: 5.5., HAL-Engg, Well Settled వరులకు తగిన Only Govt అందమైన వధువులు కావలెను. Cell & Whatsapp: 9849943080.
★ మాదిగ : Age: 33, Ht: 5'.6", B.Tech/M.S London/Civil Contractor, Age: 30, Ht: 5'.6", MBA/Govt/Employee Well Settled వరులకు తగిన Govt Employees అందమైన వధువులు కావలెను. Cell & Whatsapp: 9849943080.
★ గౌడ్: Age: 32, Ht. 5.5, B.Tech, SWE, TCS-బెంగుళూర్ Age: 29, Ht. 5.10, B.Tech, SWE/Hyd. Well Setteled వరులకు తగిన అందమైన వధువులు కావలెను. Cell & Whatsapp: 9849943080.
★ రెడ్డి : Age: 29, Ht: 5'.8", B.Pharm, Govt Emp. Age: 29, Ht: 5'.6", B.Tech, Pvt Emp. Age: 29, Ht: 5'.10", B.Tech/SWE/Hyd., Well Settled గల వరులకు తగిన అందమైన వధువులు కావలెను. Cell & Whatsapp: 9849943080.
★ పద్మశాలి : Age: 32, Ht: 5'.6", B.Sc, Computer Web.Designer, Age: 30, Ht: 5'.6", B.Tech, SWE, Age: 28, Ht: 5'.6", B.Tech, MBA, SWE / Pune, Well Settled వరులకు తగిన అందమైన వధువులు కావలెను. Cell & Whatsapp: 9849943080.

నమస్తే తెలంగాణ
ఆట
8
[ కరీంనగర్ ]
ఆదివారం 15 డిసెంబర్ 2019
WWW.NTNEWS.COM

# పాలమూరు శుభారంభం

రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ టోర్నీ



**మహబూబ్‌నగర్ స్పోర్ట్స్ :** జిల్లా కేంద్రంలోని పాలమూరు స్పోర్ట్స్ అకాడమీ మైదానంలో రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ టోర్నీ ఉత్సాహంగా ప్రారంభమైంది. మహిళల విభాగంలో మహబూబ్‌నగర్ 17-3తో ఆదిలాబాద్‌పై గెలిచి శుభారంభం చేసింది. వరంగల్ 13-2తో ఆదిలాబాద్‌పై, హైదరాబాద్ 15-10తో రంగారెడ్డిపై, వరంగల్ 19-7తో నల్లగొండపై, వరంగల్ 19-7తో మహబూబ్‌నగర్‌పై, రంగారెడ్డి 23-15తో కరీంనగర్‌పై, నిజామాబాద్ 20-4తో మెదక్‌పై, నల్లగొండ 25-15తో ఖమ్మంపై విజయాలు నమోదు చేసుకున్నాయి. బాలుర విభాగంలో వరంగల్ 27-19తో ఆదిలాబాద్‌పై, రంగారెడ్డి 15-12తో కరీంనగర్‌పై, హైదరాబాద్ 18-9తో మెదక్‌పై, వరంగల్ 35-26తో నల్లగొండపై, హైదరాబాద్ 25-22తో మహబూబ్‌నగర్‌పై, నిజామాబాద్ 37-13తో మెదక్‌పై, వరంగల్ 42-27పై కరీంనగర్‌పై గెలిచాయి. అంతకు ముందు రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి వీ శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. టోక్యో (2020) ఒలింపిక్స్‌లో రాష్ట్ర క్రీడాకారులు పోటీపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సాట్స్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీరామ గ్రూపు అధినేత రాంరెడ్డి, సోమేశ్వర్ రావు, కోదండపాణి, కోచ్ రవికుమార్, తఖీయోద్దీన్, జియావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# ఎస్‌జీఎఫ్ క్రికెట్ చాంప్ హైదరాబాద్



**హైదరాబాద్, నమస్తే తెలంగాణ ఆట ప్రతినిధి:** గద్వాల్ వేదికగా జరిగిన 65వ ఎస్‌జీఎఫ్ అంతర్‌జిల్లాల అండర్-19 క్రికెట్ టోర్నీలో హైదరాబాద్ చాంపియన్‌గా నిలిచింది. ఆతిథ్య పాలమూరుతో జరిగిన ఫైనల్ పోరులో హైదరాబాద్ 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. మహబూబ్‌నగర్ నిర్దేశించిన 96 పరుగుల లక్ష్యఛేదనలో హైదరాబాద్ 12.3 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 97 పరుగులు చేసింది. జట్టులో తనయ్(47) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఆదిత్య(3/26)కు మూడు వికెట్లు దక్కాయి. తొలుత హర్ష్(2/18), సాకేత్(2/11) ధాటికి మహబూబ్‌నగర్ జట్టు 15 ఓవర్లలో 95/5 స్కోరుకు పరిమితమైంది. అభిలాష్(32) ఆకట్టుకున్నాడు. విజేత హైదరాబాద్ జట్టును ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ సయ్యద్ ఉమర్ జలీల్, జాయింట్ డైరెక్టర్ రాణి, జయప్రద, వాదిరాజ్ అభినందించారు.

# ఆసియా మాస్టర్స్ రోయింగ్ టోర్నీలో హైదరాబాద్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ ఆట ప్రతినిధి:** థాయ్‌లాండ్ వేదికగా ఈనెల 18 నుంచి మొదలవనున్న ఆసియా మాస్టర్స్ రోయింగ్ రెగెట్టా చాంపియన్‌షిప్‌లో హైదరాబాద్ జట్టు బరిలోకి దిగుతున్నది. పట్టాయాలోని మాబ్ పా చాన్ రిజర్వాయర్‌లో జరిగే ఈ పోటీల కోసం భారత రోయింగ్ సమాఖ్య ఆరుగురు సభ్యులతో కూడిన హైదరాబాద్ జట్టును శనివారం ఎంపిక చేసింది. మొత్తం 52 దేశాల నుంచి దాదాపు 700మందికి పైగా రోయర్లు పాల్గొనే అవకాశమున్న టోర్నీలో హైదరాబాద్ జట్టుకు భాస్కరన్ రెడ్డి కెప్టెన్‌గా వ్యవహరించబోతున్నారు. ప్రపంచ స్థాయి రోయింగ్ మాస్టర్స్ టోర్నీలో హైదరాబాద్ జట్టు ప్రాతినిధ్యం వహించడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఆరుగురు సభ్యుల బృందం లో భాస్కరన్‌తో పాటు థామస్, చంద్రశేఖర్ రెడ్డి, శివ కిషోర్, ఆదిల్, సత్యకాంత్ ఉన్నారు. వీరంతా జాతీయ రోయింగ్ చీఫ్ కోచ్, ద్రోణాచార్య ఇస్మాయిల్ బేగ్, రాష్ట్ర రోయింగ్ అసోసియేషన్ కోచ్‌ల దగ్గర శిక్షణ తీసుకున్నారు. టోర్నీలో ఎలాగైనా సత్తాచాటి పతకాలు సాధిస్తామన్న పట్టుదలతో ఉన్నామని తెలిపారు.

హైదరాబాద్ రోయింగ్ జట్టు



# వన్డే వార్

నేడు భారత్, వెస్టిండీస్ తొలి వన్డే

ఫేవరెట్‌గా కోహ్లీసేన

మ్యాచ్‌కు వర్షం ముప్పు

ప్రత్యక్ష ప్రసారం మధ్యాహ్నం 1.30 నుంచి స్టార్ స్పోర్ట్స్‌లో..



పొలార్డ్

**వెస్టిండీస్‌పై వరుసగా పదో ద్వైపాక్షిక వన్డే సిరీస్‌ను కైవసం చేసుకోవాలన్న లక్ష్యంతో టీమ్ఇండియా సంసిద్ధమైంది. చెన్నైలో ఆదివారం జరిగే తొలి వన్డేలో కరీబియన్లను ఓడించి టీ20 సిరీస్ జోరును కొనసాగించాలని పట్టుదలగా ఉంది. భారత యువ ఆల్‌రౌండర్ శివమ్ దూబే వన్డే అరంగేట్రం చేసే అవకాశాలుండగా.. స్పిన్ ట్విన్స్ చాహల్, కుల్దీప్ కలిసి మరోసారి మ్యాజిక్ చేయాలని భావిస్తున్నారు. ఇక ఆఫ్ఘన్‌పై గత సిరీస్‌ను చేజిక్కించుకున్న పొలార్డ్ నేతృత్వంలోని విండీస్ వన్డేల్లోనూ సత్తాచాటి భారత్‌కు షాకివ్వాలని అనుకుంటున్నది. చెపాక్ పిచ్ స్పిన్‌కు అనుకూలించే అవకాశమున్న నేపథ్యంలో మన స్పిన్నర్లను కరీబియన్లు ఎంతవరకు అడ్డుకుంటారో చూడాలి. మరోవైపు ఈ మ్యాచ్‌కు వరుణ గండం పొంచి ఉన్నది.**

**చెన్నై :** చివరి టీ20లో విశ్వరూపం చూపి వెస్టిండీస్‌పై సిరీస్ కైవసం చేసుకున్న టీమ్ఇండియా 50 ఓవర్ల పోరుకు సిద్ధమైంది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా చెన్నైలోని ఎంఏ చిదంబరం(చెపాక్) స్టేడియంలో ఆదివారం భారత్ - వెస్టిండీస్ మధ్య తొలి వన్డే జరుగనుంది. టీ20 సిరీస్ రెండో మ్యాచ్‌లో పరాజయం ఎదురైనా.. చివరి పోరు ఇచ్చిన ఉత్సాహంతో కోహ్లీసేన ఆత్మవిశ్వాసంతో చానాళ్ల తర్వాత వన్డే బరిలోకి దిగనుంది. రాహుల్ కూడా పొట్టి ఫార్మాట్ సిరీస్ ద్వారా గాడిలో పడడంతో టాపార్డర్ చింత తీరినట్టే అనుకోవచ్చు. కెప్టెన్ కోహ్లీ సూపర్ ఫామ్‌లో ఉండగా.. రోహిత్ సైతం చివరి టీ20లో దుమ్మురేపాడు. కొత్త సారథి పొలార్డ్ సారథ్యంలో విండీస్ కొత్తగా కనిపిస్తున్నది. టీ20 సిరీస్‌లో ఆ జట్టు బ్యాటింగ్‌లో అదరగొట్టినా.. బౌలింగ్‌లో మాత్రం ఆకట్టుకోలేకపోయింది. అయితే టీ20 స్పెషలిస్టులతో నిండిన విండీస్.. వన్డేల్లో భారత్‌కు ఏ మాత్రం పోటీనివ్వగలుగుతుందనేదే ప్రధానాంశం. అందునా చెపాక్ పిచ్ స్లోగా ఉండే అవకాశం ఉండడంతో మన స్పిన్నర్లను కరీబియన్ బ్యాట్స్‌మెన్ ఎంత వరకు అడ్డుకోగలరో చూడాలి. అయితే ఎప్పుడు ఎలా ఆడుతుందో తెలియని విండీస్ టీ20 ఫామ్‌ను కొనసాగిస్తే మాత్రం పోరు రసవత్తరమయ్యే అవకాశం ఉంది. ఇక ఈ మ్యాచ్‌పై వరుణుడు కూడా కన్నేశాడు. మ్యాచ్‌పై వర్షం ప్రభావం చూపే అవకాశాలు మెండు. వన్డే ప్రపంచకప్ తర్వాత టీమ్ఇండియాకు ఇది రెండో వన్డే సిరీస్ కాగా.. ఆ ఒక్కటి కూడా విండీస్ గడ్డపైనే ఆడింది.

**మయాంక్‌కు చాన్స్ కష్టమే..**

టీమ్ఇండియా రెగ్యులర్ వన్డే ఓపెనర్ శిఖర్ ధవన్ గాయం కారణంగా దూరమవడంతో టెస్టుల్లో దుమ్మురేపుతున్న యువ సంచలనం మయాంక్ అగర్వాల్ జట్టులోకి వచ్చాడు. అయితే, తుదిజట్టులో అతడికి స్థానం దక్కడం కష్టం. టీ20 సిరీస్‌లో విండీస్‌పై రెండు అర్ధ శతకాలు చేసి కేఎల్ రాహుల్(62, 11, 91) ఫామ్‌లోకి వచ్చాడు. దీంతో రోహిత్ శర్మతో కలిసి ఇన్నింగ్స్ ప్రారంభించే అవకాశం రాహుల్‌కే రానుంది. పరిమిత ఓవర్ల ఫార్మాట్ అరంగేట్రం కోసం అగర్వాల్‌కు ఎదురుచూపులు తప్పకపోవచ్చు.

**మళ్లీ కుల్చా జోడీ!**

చెపాక్ పిచ్ స్పిన్‌కు అనుకూలించనుడడంతో టీమ్ఇండియా స్పిన్నర్లు యజువేంద్ర చాహల్ - కుల్దీప్ యాదవ్ ద్వయం మరోసారి సందడి చేసే అవకాశం ఉంది. చివరిసారిగా వన్డే ప్రపంచకప్‌లో ఈ ఇద్దరూ కలిసి వన్డే మ్యాచ్ ఆడారు. ఆగస్టులో జరిగిన విండీస్ పర్యటనకు ఇద్దరూ ఎంపికైనా మూడు వన్డేల్లోనూ కలిసి ఆడే అవకాశం దక్కలేదు. దీంతో మరోసారి మ్యాజిక్ చేసి సత్తాచాటాలని కుల్చా జోడీ పట్టుదలగా ఉంది. అనుకున్నట్టుగా పిచ్ సహకరిస్తే వీరు విండీస్ పనిపట్టే అవకాశం ఉంది. గాయపడిన స్టార్ పేసర్ భువనేశ్వర్ స్థానంలో సిరీస్‌కు శార్దూల్ ఠాకూర్ ఎంపికైనా తుదిజట్టులో అతడికి చోటు కష్టమే. షమీ, చాహర్ పేస్ బాధ్యతలను భుజానికెత్తుకోనుండగా... దూబే సహకరించనున్నాడు. అయితే అదనపు స్పిన్నర్ కావాలని మేనేజ్‌మెంట్ అనుకుంటే ఆల్‌రౌండర్ స్థానం జడేజాకు దక్కనుంది.

**బ్యాటింగ్‌పైనే విండీస్ ఆశలు**

కీరన్ పొలార్డ్ సారథ్యంలోని వెస్టిండీస్ ఇటీవలే భారత గడ్డపైనే వన్డేల్లో ఆఫ్ఘనిస్థాన్‌ను క్లీన్‌స్వీప్ చేసిన ఉత్సాహంలో ఉంది. భారత్‌పై టీ20ల్లోనూ బ్యాటింగ్‌లో కరీబియన్లు అదరగొట్టారు. వన్డేల్లోనూ ఆ విభాగంపైనే ఆ జట్టు ఆశలు పెట్టుకోనుంది. స్పిన్‌కు సహకరించే చెపాక్ పిచ్‌పై భారత బౌలర్లను విండీస్ బ్యాట్స్‌మెన్ ఎలా ఆడతారో చూడాలి. ముఖ్యంగా రోస్టన్ చేజ్, హిట్మైర్, పూరన్, పొలార్డ్‌పైనే విండీస్ ఆశలు పెట్టుకుంది. కాట్రెల్ విండీస్ పేస్ దళాన్ని నడిపించనున్నాడు. టీ20ల్లో అదరగొట్టిన లెగ్ స్పిన్నర్ హేడెన్ వాల్ష్ జూనియర్ వన్డేల్లో కోహ్లీ అండ్ కోను ఎంతవరకు నిలువరిస్తాడో చూడాలి.



> వన్డే క్రికెట్ ఎలా ఆడాలనే దానిపై మాకు స్పష్టమైన ప్రణాళిక ఉంది. వ్యూహం ప్రకారమే ముందుకు సాగుతున్నాం. ప్రక్రియ సాగుతున్నది. హఠాత్తుగా ఫలితాలు రాకపోవచ్చు. విజయం ఎప్పుడైనా మంచి విషయం. కొన్ని సార్లు బాగా ఆడినా గెలువలేకపోవచ్చు. ఆఫ్ఘన్‌పై సిరీస్‌లో మంచి ఫలితాలను రాబట్టాం. దాన్నే కొనసాగించాలనుకుంటున్నాం. టీమ్ఇండియాతోనూ అత్యుత్తమ జట్టుగా తలపడతాం. విజయం సాధించాలన్నదే మా అంతిమ లక్ష్యం.
> **- పొలార్డ్, విండీస్ కెప్టెన్**

## కోహ్లీని ఆపగలరా..

టీమ్ఇండియా కెప్టెన్ విరాట్ కోహ్లీని ఆపడమే వెస్టిండీస్ ముందున్న అతిపెద్ద పరీక్ష. కోహ్లీ తిరుగులేని ఫామ్‌లో ఉన్నాడు. టీ20ల్లో కొత్త విరాట్‌ను పరిచయం చేస్తూ హిట్టింగ్‌లో రెచ్చిపోయి.. విండీస్‌కు బ్యాట్‌తోనూ ఆహార్యంతోనూ సమాధానం చెప్పాడు. మరోసారి ది బెస్ట్ అనిపించుకున్నాడు. అసలే విండీస్ అంటే కోహ్లీ రెచ్చిపోతాడు. ఆ జట్టుతో ఆడిన గత తొమ్మిది వన్డేల్లో 174 సగటుతో 870 పరుగులు చేశాడంటేనే విరాట్‌కు కరీబియన్లపై ఎంత ఘనమైన రికార్డు ఉందో అర్థం చేసుకోవచ్చు. అలాగే ఆ జట్టుపై వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మన్ రికార్డూ విరాట్ పేరిటే ఉన్నది. కోహ్లీ మరోసారి రెచ్చిపోతే మాత్రం విండీస్‌కు పగటిపూట చుక్కలు కనిపించడం ఖాయం. నాలుగో స్థానంలో శ్రేయాస్ అయ్యర్ చోటు ఖాయంగా కనిపిస్తున్నది. ఆ స్థానానికి అతడే సరైనోడని స్పిన్ దిగ్గజం అనిల్ కుంబ్లే కూడా అభిప్రాయపడ్డాడు.

**9** వెస్టిండీస్‌తో జరిగిన చివరి తొమ్మిది ద్వైపాక్షిక వన్డే సిరీస్‌లను టీమ్ఇండియానే కైవసం చేసుకుంది.

### పంత్ ఈసారైనా..

షరామామూలుగా ఈ సిరీస్‌లో కూడా అందరి దృష్టి యువ వికెట్ కీపర్ రిషభ్ పంత్‌పైనే ఉండనుంది. ఇప్పటికైనా అతడు ఫామ్‌లోకి రావాలని అభిమానులతో సహా టీమ్ మేనేజ్‌మెంట్ కోరుకుంటున్నది. ఒక్కసారి గాడిలో పడితే పంత్‌ను ఎవరూ ఆపలేరన్న బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్ మాటలను అతడు ఎంత వరకు నిజం చేస్తాడో చూడాలి. కీపింగ్‌లోనూ పంత్ మెరుగవ్వాల్సి ఉంది. అనూహ్యంగా చోటు దక్కించుకున్న కేదార్ జాదవ్ మెరుగైన ప్రదర్శన చేయక తప్పని పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో పాత ఫామ్‌ను పుణికిపుచ్చుకొని బ్యాట్‌తో పాటు బంతితోనూ రాణించాలని జాదవ్ పట్టుదలగా ఉన్నాడు. రెండో టీ20లో మెరిపించిన దూబే వన్డే అరంగేట్రం చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయి. 50ఓవర్ల ఫార్మాట్‌లోనూ తన మార్క్ చూపించాలని అతడు తహతహలాడుతున్నాడు.

### వాతావరణం


మ్యాచ్‌కు వరుణుడు ఆటంకం కలిగించే అవకాశాలు ఉన్నాయి. గత 48గంటల్లో చెన్నైలో తేలికపాటి వర్షాలు పడ్డాయి. పిచ్‌ను కవర్లతో కప్పి ఉంచారు. శనివారం విండీస్ ప్రాక్టీస్ చేయగా, టీమ్ఇండియా డ్రెస్సింగ్ రూమ్‌కే పరిమితమైంది. చెపాక్ పిచ్ స్లోగా ఉంటూ.. స్పిన్నర్లకు అనుకూలించే అవకాశం ఉంది.

### జట్లు అంచనా :

**భారత్:** కేఎల్ రాహుల్, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ(కెప్టెన్), శ్రేయాస్ అయ్యర్, రిషభ్ పంత్(వికెట్ కీపర్), కేదార్ జాదవ్, శివమ్ దూబే, దీపక్ చాహర్, కుల్దీప్ యాదవ్, యజువేంద్ర చాహల్, మహమ్మద్ షమీ

**వెస్టిండీస్ :** సునీల్ ఆంబ్రిస్, షాయ్ హోప్, రోస్టన్ చేజ్, హిట్మైర్, పూరన్(వికెట్ కీపర్), కీరన్ పొలార్డ్, రోమారియో షెఫర్డ్, కేరీ పెరీ, హేడెన్ వాల్ష్, కీమో పాల్, అల్జారీ జోసెఫ్

# ఆసీస్‌కు భారీ ఆధిక్యం



బర్న్స్ (53)

**పెర్త్:** న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో ఆస్ట్రేలియా భారీ ఆధిక్యాన్ని సాధించింది. మ్యాచ్ మూడో రోజైన శనివారం ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో ఆరు వికెట్లకు 167 పరుగులు చేసి.. 417పరుగుల ఆధిక్యంలో ఉంది. క్రీజులో మాథ్యూ వేడ్(7నాటౌట్), ప్యాట్ కమిన్స్(1నాటౌట్) ఉన్నారు. వార్నర్(19) త్వరగానే ఔట్ కాగా సూపర్ ఫామ్‌లో ఉన్న లబుషేన్(50), జో బర్న్స్ (53) అర్ధశతకాలు చేయడంతో ఓ దశలో ఆసీస్ 131/1 వద్ద పటిష్ఠ స్థితిలో నిలిచింది. అయితే, కివీస్ బౌలర్లు టిమ్ సౌథీ(4/63), వాగ్నర్(2/40) విజృంభించడంతో 29 పరుగుల వ్యవధిలో కంగారూ జట్టు ఐదు వికెట్లను కోల్పోయింది. అంతకు ముందు తొలి ఇన్నింగ్స్‌లో 109 పరుగులకు ఐదు వికెట్ల ఓవర్ నైట్ స్కోరుతో బరిలోకి దిగిన కివీస్ 166 పరుగులకే ఆలౌటైంది. లబుషేన్(143) శతకంతో అదరగొట్టడంతో ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 416పరుగులు చేసిన సంగతి తెలిసిందే.

**అంపైర్‌కు గాయం**

ఆసీస్ - కివీస్ మధ్య తొలి టెస్టులో గాయాల పరంపర కొనసాగింది. మొదటి రోజు కివీస్ ఆటగాడు ఫెర్గుసన్ గాయం పాలైతే.. రెండో



రోజు ఆసీస్ బౌలర్ హాజిల్‌వుడ్ వంతైంది. అయితే మూడో రోజు మాత్రం వెరైటీగా సీనియర్ ఫీల్డ్ అంపైర్ అలీమ్ దార్ గాయం పాలయ్యాడు. తన బౌలింగ్‌లో ఆసీస్ బ్యాట్స్‌మన్ లబుషేన్ డిఫెన్స్ ఆడి.. పరుగుకు ప్రయత్నించగా కివీస్ బౌలర్ సౌథీ నాన్ స్ట్రయికింగ్ ఎండ్ వైపు త్రో వేశాడు. బంతిని బ్యాకప్ చేసే ప్రయత్నంలో అంపైర్ దార్‌ను కివీస్ ఆల్‌రౌండర్ శాంట్నర్ ఢీ కొట్టాడు. దీంతో దార్ మోకాలికి గాయం కాగా.. చికిత్స అనంతరం మళ్లీ అంపైరింగ్ కొనసాగించాడు.

## దక్షిణాఫ్రికా కోచ్‌గా బౌచర్

**కేప్‌టౌన్ :** దక్షిణాఫ్రికా జట్టు హెడ్‌కోచ్‌గా మాజీ స్టార్ వికెట్ కీపర్ మార్క్ బౌచర్ శనివారం నియమితుడయ్యాడు. 2023 వరకు అతడు ఈ పదవిలో కొనసాగుతాడని దక్షిణాఫ్రికా తాత్కాలిక డైరెక్టర్ గ్రేమ్ స్మిత్ ప్రకటించాడు. దక్షిణాఫ్రికా తరఫున బౌచర్ 146 టెస్టులు, 290 వన్డేలు, 25 టీ20లు ఆడాడు.

**దెబ్బతిని ఉన్నాం.. జాగ్రత్త**

దక్షిణాఫ్రికా జట్టు దెబ్బతిని కసి మీద ఉన్నదని, జాగ్రత్తగా ఉండాలని తమ దేశ పర్యటనకు రానున్న ఇంగ్లండ్ జట్టుకు కొత్త కోచ్ బౌచర్ స్వీట్ వార్నింగ్ ఇచ్చాడు. పుంజుకునేందుకు తమకు మంచి అవకాశం వచ్చిందని అతడు అభిప్రాయపడ్డాడు. సెంచూరియన్‌లో ఈనెల 26 నుంచి ఇంగ్లండ్‌తో దక్షిణాఫ్రికా తొలి టెస్టు ఆడనుంది.

**డివిలియర్స్ మళ్లీ..**

మాజీ స్టార్ ఆటగాడు, మిస్టర్ 360 ఏబీ డివిలియర్స్‌ను జట్టులోకి మళ్లీ తెచ్చేందుకు బౌచర్ ప్రయత్నిస్తున్నట్టుగా సమాచారం. క్లిష్ట పరిస్థితుల్లో పటిష్టమైన ఆటగాళ్లు కావాల్సిన నేపథ్యంలో ఏబీతో పాటు రిటైర్మెంట్ తీసుకున్న మరికొందరిని తిరిగి జట్టులోకి రావాల్సిందిగా అతడు ఆహ్వానించే అవకాశం ఉంది.




# గంగూలీ అంటే చాలా గౌరవం

**న్యూఢిల్లీ :** బీసీసీఐ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీతో వివాదాలున్నాయన్న వాదనలను టీమ్ఇండియా హెడ్‌కోచ్ రవిశాస్త్రి మరోసారి కొట్టిపారేశాడు. గంగూలీ అంటే తనకు ఎనలేని గౌరవం ఉందని.. ఇది అర్థం చేసుకోలేని వాళ్లను తాను పట్టించుకోనని శాస్త్రి చెప్పాడు. శనివారం ఓ టీవీ ఛానెల్ కార్యక్రమంలో పాల్గొన్న రవిశాస్త్రి.. గంగూలీతో వివాదం సహా మరిన్ని అంశాలపై మాట్లాడాడు. 'క్రికెట్‌కు గంగూలీ చేసిన సేవ కారణంగా అతడిపై నాకు ఎంతో గౌరవం ఉంది. ఫిక్సింగ్ ఉదంతంతో జట్టు కష్టాల్లో ఉన్న సమయంలో సారథ్యం చేపట్టాడు. గంగూలీ బీసీసీఐ అధ్యక్షుడయ్యాడన్న వార్తను చూసిన క్షణం ఎంతో సంతోషించా' అని శాస్త్రి చెప్పాడు. సోషల్ మీడియాలో తనపై జరుగుతున్న దుష్ప్రచారంపై ఘాటుగా స్పందించాడు. 'నేనేం చేసేందుకు ఇక్కడ ఉన్నానో అదే చేస్తున్నా.. నా అభిమానులకు అదే చెప్పాలనుకుంటున్నా. విమర్శలు చేసే వాళ్లు ఎప్పుడూ ఊరికే ఉండలేదు. పని లేని వాళ్లే ఎక్కువ మాట్లాడుతుంటారు' అని శాస్త్రి అన్నాడు. 2016లో టీమ్ఇండియా కోచ్ ఎంపిక సమయంలో అప్పటి సీఏసీ సభ్యుడు గంగూలీకి, పదవికి దరఖాస్తు చేసుకున్న రవిశాస్త్రికి మధ్య వివాదం చెలరేగి, విభేదాలు ఏర్పడిన సంగతి తెలిసిందే.

**ధోనీకే తెలుసు**

విశ్రాంతి తర్వాత అంతర్జాతీయ క్రికెట్ ఆడేందుకు శరీరం సహకరిస్తుందో లేదో అది ఎంఎస్ ధోనీకి మాత్రమే తెలుసునని రవిశాస్త్రి చెప్పాడు. అయితే మహీ వన్డేలు ఆడకపోవచ్చని, టీ20లే అతడి ఆప్షన్‌గా ఉండొచ్చని అభిప్రాయపడ్డాడు. ధోనీ మళ్లీ ఆడేటప్పుడు చూసేందుకు ఇష్టపడతానని ఐపీఎల్‌ను దృష్టిలో ఉంచుకొని అన్నాడు. టీ20 ప్రపంచకప్ కోసం కేఎల్ రాహుల్‌ను తప్పకుండా పరిగణనలో ఉంటాడని స్పష్టం చేశాడు. పంత్ కాస్త ప్రశాంత చిత్తంతో ముందుకు సాగాలని రవిశాస్త్రి సూచించాడు.



రవిశాస్త్రి

## కోహ్లీ.. ఈ బుడ్డోడిని టీమ్‌లోకి తీసుకో

**లండన్:** డైపర్ వేసుకొని.. నాలుగేండ్లు కూడా నిండని ఓ బుడ్డోడి బ్యాటింగ్ టెక్నిక్ ఇంగ్లండ్ మాజీ ఆటగాడు కెవిన్ పీటర్సన్‌ను కట్టిపడేసింది. ఆ చిన్నోడి బ్యాటింగ్ స్టైల్ చూసిన కేపీ.. టీమ్ఇండియా కెప్టెన్ విరాట్ కోహ్లీకి ఓ విన్నపం చేశాడు. భారత జట్టులోకి ఆ బుడతడిని తీసుకోవాలంటూ ఇన్‌స్టా గ్రామ్‌లో వీడియో పోస్ట్ చేసి కోరాడు. వెంటనే కోహ్లీ స్పందించాడు. అసాధారణం.. ఈ పిల్లోడు ఎక్కడున్నాడు..? అంటూ రిప్లై ఇచ్చాడు. దక్షిణాఫ్రికా కెప్టెన్ డుప్లెసిస్, మాజీ స్టార్ ఆల్‌రౌండర్ జాక్వెస్ కలిస్ కూడా ఆ పిల్లాడి టెక్నిక్‌కు ఆశ్చర్యపోయారు. ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైకెల్ వాన్ గత నెల ఈ వీడియోను ట్విట్టర్‌లో పోస్ట్ చేయగా.. సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నది. ఆ పిల్లాడి బ్యాటింగ్ స్టైల్‌కి ఫిదా అయిన ప్రముఖులు, నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. తాజాగా పీటర్సన్ పోస్ట్‌తో ఈ వీడియో మరింత వైరల్ అయింది.



## లోకేశ్ రెడ్డి ఓటమి

**సురబయా (ఇండోనేషియా):** ఆసియా అండర్-15 జూనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో రాష్ట్ర యువ షట్లర్ లోకేశ్ రెడ్డి పోరాటం ముగిసింది. శనివారం జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో లోకేశ్, అంకిత్ జోడీ 17-21, 13-21తో జపాన్ ద్వయం ఒకిమోటో, దైగో తనోకా చేతిలో ఓటమిపాలైంది. ప్రత్యర్థికి దీటైన పోటీనివ్వడంలో విఫలమైన భారత జంట..వరస గేముల్లో మ్యాచ్‌ను చేజార్చుకుంది. మహిళల సింగిల్స్‌లో భారత షట్లర్లు తస్నిమ్ మీర్, తారా షా ఫైనల్లోకి దూసుకెళ్లారు. సెమీస్‌లో తస్నిమ్ 21-16, 21-11తో సోరా ఇషియోకా(జపాన్)పై గెలిచింది.

## అగ్రస్థానానికి గోవా

**మాడ్గోవా:** ఐఎస్‌ఎల్ ఆరో సీజన్‌లో నాలుగో విజయంతో గోవా ఎఫ్‌సీ జట్టు పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరింది. శనివారం ఇక్కడ జరిగిన మ్యాచ్‌లో గోవా 2-1తో అట్లెటికో డీ కోల్‌కతా(ఏటీకే)పై గెలిచింది. మ్యాచ్ తొలి అర్ధభాగం మొత్తం హోరాహోరీగా సాగగా.. ఏ జట్టు గోల్ చేయలేకపోయింది. రెండో అర్ధభాగంలో ఆరు నిమిషాల్లోనే మొత్తం మూడు గోల్స్ నమోదు కావడం విశేషం. 60వ నిమిషంలో గోవా ఆటగాడు మోర్తాదా ఫాల్ గోల్ చేసి ఖాతా తెరిచాడు. ఆ తర్వాత నాలుగు నిమిషాలకే ఏటీకే ప్లేయర్ జోబీ జస్టిన్ సమం చేశాడు. 66వ నిమిషంలో గోవా ఆటగాడు ఫెర్రన్ కోరోమినాస్ అద్భుత షాట్‌తో నిర్ణయాత్మక గోల్ కొట్టి జట్టును గెలిపించాడు.

## అంతర్జాతీయ అథ్లెటిక్స్ సదస్సుకు రాజేష్ కుమార్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ ఆట ప్రతినిధి:** వియత్నాంలోని టోన్‌డక్ థాంగ్ విశ్వవిద్యాలయంలో ఈనెల 17, 18 తేదీల్లో జరిగే అంతర్జాతీయ అథ్లెటిక్స్ క్రీడా అభ్యున్నతి సదస్సుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ రాజేశ్ కుమార్ హాజరు కాబోతున్నారు. ఇందులో ప్రధాన వక్తగా పాల్గొననున్న రాజేశ్ కుమార్.. విద్యారంగం, క్రీడా విజ్ఞాన శాస్త్రం, అథ్లెటిక్స్ అభివృద్ధిపై ప్రసంగించనున్నారు. నాలుగు దశాబ్దాల నుంచి అత్యుత్తమ శిక్షణనిస్తూ అనేక మంది క్రీడాకారులను తీర్చిదిద్దిన రాజేశ్..గతంలోనూ బ్రిటన్, వియత్నాం, ఇండోనేషియా, టర్కీ, థాయ్‌లాండ్, ఫిలిప్పీన్స్, మలేషియా, బహ్రెయిన్, మారిషస్‌లో జరిగిన సదస్సులకు హాజరై ప్రసంగించారు. ప్రస్తుతం హైదరాబాద్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా యువ అథ్లెట్లను మెరికల్లాగా తీర్చిదిద్దడంలో రాజేశ్ కుమార్ కీలక భూమిక పోషిస్తున్నారు.



# 26 వేల కేసుల పరిష్కారం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్రవ్యాప్తంగా అన్ని కోర్టుల పరిధిలో నిర్వహించిన జాతీయ లోక్అదాలత్‌లో 25,985 కేసులను పరిష్కరించినట్టు రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్య కార్యదర్శి జీవీ సుబ్రమణ్యం శనివారం తెలిపారు. ఇందులో 14,462 కేసులు ప్రీలిటిగేషన్ కేసులు కాగా.. 11,523 వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులని పేర్కొన్నారు. మొత్తం కేసుల్లో రూ.54.60 కోట్ల పరిహారం బాధితులకు అందజేసినట్టు తెలిపారు. హైకోర్టులో నిర్వహించిన లోక్అదాలత్‌లో చీఫ్ జస్టిస్ రాఘవేంద్రసింగ్ చౌహాన్, జస్టిస్ ఎంఎస్ రాంచంద్రరావు, జస్టిస్ నవీన్‌రావు ప్రత్యక్షంగా పాల్గొన్నారు.



**లోక్ అదాలత్ కేసులను పరిష్కరిస్తున్న హైకోర్టు చీఫ్ జస్టిస్ ఆర్ఎస్ చౌహాన్, జస్టిస్ ఎంఎస్ రాంచంద్రరావు, జస్టిస్ నవీన్‌రావు**

## అశోక్‌చక్రవర్తికి పాలస్తీనా శాంతి బహుమతి

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** పాలస్తీనా సాహిత్య అకాడమీవారి యాసర్ అరాఫత్ పీస్ అవార్డు-2019కి హైదరాబాద్‌లోని సైదాబాద్‌కు చెందిన కవి అశోక్‌చక్రవర్తి తలోనా ఎంపికయ్యారు. సాహిత్యం ద్వారా ప్రపంచశాంతికి కృషిచేసినందుకుగాను తనను ఈ అవార్డుకు ఎంపికచేసినట్టు సమాచారం వచ్చిందని ఆయన శనివారం 'నమస్తే తెలంగాణ'తో చెప్పారు. 'ప్రపంచ శాంతి- మానవత్వం- పర్యావరణం పరిరక్షణ' అనే అంశంపై పాతికేండ్లుగా వందల కవితలు రాశానని, ఈ బహుమతి రావటం ఆనందంగా ఉన్నదని పేర్కొన్నారు. అశోక్ చక్రవర్తి గతంలో టెస్కాబ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్‌గా పనిచేసి, రిటైరయ్యారు.

## సీఎం కేసీఆర్ దృష్టికి అంగన్‌వాడీ సమస్యలు

### యూనియన్ సమావేశంలో టీఆర్ఎస్కేవీ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషిచేస్తామని టీఆర్ఎస్కేవీ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబుయాదవ్ పేర్కొన్నారు. శనివారం తెలంగాణభవన్‌లో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు తీసుకొచ్చిన విధానాలతో ఎదురవుతున్న సమస్యలను సవరించడానికి సీఎం కేసీఆర్ కృషిచేస్తున్నారని చెప్పారు. ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్షురాలు నల్ల భారతి, టీఆర్ఎస్కేవీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీ నారాయణ పాల్గొన్నారు.

**సెక్యూరిటీ ఉద్యోగుల సమస్యల పరిష్కరిస్తాం**

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సెక్యూరిటీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని టీఆర్ఎస్కేవీ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్ పేర్కొన్నారు. శనివారం తెలంగాణభవన్‌లో జీ4ఎస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జీ4ఎస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మారుతిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంట్‌లో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టండి

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి టీఎస్ ఎమ్మార్పీఎస్ వినతి

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణబిల్లు ప్రవేశపెట్టాని టీఎస్ ఎమ్మార్పీఎస్ బృందం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కిషన్‌రెడ్డికి విన్నవించింది. శుక్రవారం పార్లమెంట్‌లో ఎమ్మార్పీఎస్ నాయకులు కిషన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. కిషన్‌రెడ్డిని కలిసిన వారిలో టీఎస్ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ, టీఎస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ, నాయకులు కోంండ్ర శంకర్, గుర్రాల శ్రీనివాస్, మల్లెపోగు శ్రీనివాస్, హుస్సేన్, పొట్టపెంజర రమేశ్ మాదిగ తదితరులు ఉన్నారు.



**కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న వంగపల్లి తదితరులు**

# శ్వాసకోశ వ్యాధులకు ఆధునిక వైద్యం

### యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో శ్వాసకోశ వ్యాధులపై అంతర్జాతీయ సదస్సు, లైవ్ వర్క్‌షాప్

**నమస్తే తెలంగాణ, హెల్త్ డెస్క్**

ప్రపంచవ్యాప్తంగా పెను సమస్యగా మారిన వాతావరణ కాలుష్యం శ్వాసకోశ వ్యాధుల రిస్కు పెంచుతున్నది. స్వైన్‌ఫ్లూ, ఇతర ఎయిర్ బోర్న్ ఇన్‌ఫెక్షన్లు, క్యాన్సర్, సీవోపీడీ వంటి సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ జబ్బులకు అందుబాటులోకి వచ్చిన ఆధునిక వైద్యం గురించి డాక్టర్లకు కూడా శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉన్నదని, అందుకోసమే అంతర్జాతీయ సదస్సును హైదరాబాద్‌లో రెండురోజులపాటు నిర్వహిస్తున్నామని యశోద గ్రూప్ హాస్పిటల్స్ ఎండీ డాక్టర్ జీఎస్ రావు తెలిపారు. శనివారం ప్రారంభమైన ఈ సదస్సులో ప్రపంచవ్యాప్తంగా 500మందికి పైగా పల్మనాలజీ వైద్య నిపుణులు, పరిశోధకులు పాల్గొంటున్నారు.

**ప్రతి ఏటా కొత్త చికిత్సావిధానాలు**

శ్వాసకోశ వైద్యంలో సాంకేతికంగా, వైద్యపరంగా అనేక రకాల కొత్త విధానాలు ప్రతి ఏడాది అందుబాటులోకి వస్తున్నాయని, వీటిపై వైద్యులకు అవగాహన కల్పించడానికి రెండేండ్లుగా సదస్సులు నిర్వహిస్తున్నామని యశోద దవాఖాన సీనియర్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ డాక్టర్ నాగార్జున మాటూరు తెలిపారు. రెండేండ్ల క్రితం అందుబాటులోకి వచ్చిన క్రయోథెరపీతో ఊపిరితిత్తుల్లో కణతులకు సర్జరీ లేకుండా చికిత్స చేయవచ్చని చెప్పారు. గతేడాది అందుబాటులోకి వచ్చిన బ్రాంకియల్ థర్మోప్లాస్టీ మొండిగా మారిన ఉబ్బసం వ్యాధికి మంచి పరిష్కారం చూపిస్తున్నదన్నారు. వర్చువల్ బ్రాంకోస్కోపికల్ నావిగేషన్ పద్ధతి ద్వారా ఊపిరితిత్తుల క్యాన్సర్‌ను తొలిదశలోనే కనిపెట్టవచ్చన్నారు. ఈ ఏడాది థర్మల్ వేపర్ అబ్లేషన్ అనే కొత్త చికిత్స మొదలుపెట్టబోతున్నామని, తీవ్రమైన ఎంఫసీమా ఉన్నప్పుడు ఈ కొత్త టెక్నిక్ ద్వారా తగ్గించవచ్చని తెలిపారు. ఈ చికిత్సలన్నింటి పట్ల డాక్టర్లకు అవగాహన కలిగించడానికి ఈ సదస్సు, లైవ్ వర్క్‌షాప్ దోహదపడుతుందని డాక్టర్ నాగార్జున చెప్పారు. భారతీయ డాక్టర్ల నుంచి నేర్చుకోవాల్సింది చాలా ఉందని మలేషియాలోని సారావాక్ దవాఖాన అధినేత డాక్టర్ టై సీప్ టెక్ అన్నారు.



**మీడియాతో మాట్లాడుతున్న యశోద దవాఖాన ఎండీ డాక్టర్ జీఎస్ రావు, డాక్టర్ టై సీప్ టెక్, డాక్టర్ నాగార్జున**

### ఊపిరికి సెగ.. ఎందుకు?

శ్వాసకోశ వ్యాధులు అధికమవడానికి ప్రధాన కారణం వాతావరణ కాలుష్యం పెరగడమే. కట్టెల పొయ్యి వాడేవాళ్లలో సీవోపీడీ సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. మనం పీల్చుకునే గాలి కలుషితం కావడంవల్ల ఉబ్బసం, సీవోపీడీ, ఇన్‌ఫెక్షన్లు, ఊపిరితిత్తుల క్యాన్సర్ లాంటివి పెరుగుతున్నాయి. క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ (సీవోపీడీ) సాధారణంగా పొగతాగేవాళ్లలోనే ఎక్కువగా కనిపిస్తున్నది. కాలుష్యం వల్ల పొగతాగని వాళ్లకు కూడా వస్తున్నది. ఇంట్లోనే పొగతాగటం వల్ల కుటుంబసభ్యులు కూడా ఈ వ్యాధి బారినపడతారు. 20 శాతం మంది యువకులు సిగరెట్‌కు బానిసలయ్యారని ఓ సర్వేలో తేలింది. అందుకని పొగతాగడం మానేయడం, ఇంట్లో వాతావరణం కలుషితం కాకుండా జాగ్రత్తపడడం, బయటికి వెళ్లినప్పుడు మాస్క్ ధరించాలని శ్వాసకోశ వైద్యులు సూచిస్తున్నారు.

# రైతు శ్రేయస్సే ముఖ్యం



**వర్క్‌షాపులో మాట్లాడుతున్న ఏకలవ్య ఫౌండేషన్ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి**

- ప్రపంచ బ్యాంకు ఒప్పందాలపై పునరాలోచించాలి
- పాలకుల నిర్ణయాలు అన్నదాతల ఆత్మాభిమానాన్ని పెంపొందించాలి
- ఎన్ఐఎన్ వర్క్‌షాప్‌లో నిపుణుల ఉద్ఘాటన

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ప్రపంచీకరణ విధానాలు భారత రైతులకు మేలుచేసేలా ఉండాలని, ప్రపంచ బ్యాంకుతో కుదుర్చుకొన్న ఒప్పందాలపై కేంద్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలని వ్యవసాయ, ఆర్థిక రంగాల నిపుణులు అభిప్రాయపడ్డారు. 'భారత వ్యవసాయం రంగం ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లు- ప్రపంచీకరణ నేపథ్యంలో పునరాలోచన' అనే అంశంపై శనివారం తార్నాకలోని జాతీయ పోషకాహార సంస్థ (ఎన్ఐఎన్)లో వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఏపీ అగ్రికల్చర్ మిషన్ వైస్‌చైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి మాట్లాడుతూ.. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంతోపాటు రైతులకు తగినన్ని రాయితీలు ఇవ్వాలన్నారు. దేశంలో వ్యవసాయం చేసేవారి సంఖ్య నానాటికీ తగ్గిపోతున్నదని, ఇలాంటి క్లిష్ట సమయంలో రైతుల ఆత్మాభిమానాన్ని పెంపొందించేలా పాలకులు నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. దేశంలో 18 శాతం ఆహారధాన్యాలు వృథా అవుతున్నాయని, దీన్ని నివారించేందుకు చర్యలు చేపట్టాలని సెస్ డైరెక్టర్ ఈ రేవతి పేర్కొన్నారు. 'అవేర్‌నెస్ ఇన్ యాక్షన్' అనే సంస్థ నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏకలవ్య ఫౌండేషన్ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, సైంటిస్ట్ బీ దినేశ్‌కుమార్, ప్రొఫెసర్ జే మనోహర్‌రావు, పెస్టిసైడ్ యాక్షన్ నెట్‌వర్క్ ఇండియా డైరెక్టర్ డీ నర్సింహారెడ్డి, కేంద్ర ఎగుమతులు, దిగుమతుల మండలి డైరెక్టర్ జనరల్ సంగీతా గోడ్బొలే, రైట్ ఫోలియో ఎండీ పరకాల ప్రభాకర్, ఐటీ కమిషనర్ వైవీఎస్టీ సాయి, ప్రొఫెసర్ అశ్వినీమహాజన్, పర్యావరణవేత్త డాక్టర్ చైత్ర తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్‌తోనే ప్రగతి

- 20 ఏండ్లకు సరిపడే రోడ్‌మ్యాప్‌ను సిద్ధంచేయాలి
- సైన్స్ అండ్ టెక్నాలజీ వృద్ధికి నిధులు కేటాయించాలి
- బిర్లా సైన్స్ సెంటర్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల్లో వక్తల సూచన





**బీఎం బిర్లా సైన్స్ సెంటర్‌లో జరిగిన ప్యానల్ చర్చలో పాల్గొన్న ప్రొఫెసర్ నారాయణ (టీసీఎస్), డాక్టర్ తివారి (ఎన్జీఆర్ఐ), ఉత్పల్ సేన్ (ఈసీఐఎల్), మీనా రవీంద్రన్ (ఎన్ఎఫ్‌సీ), బీజీ సిద్ధార్థ తదితరులు**

**హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ:** సైన్స్, వైజ్ఞానికతలపైనే మానవ మనుగడ, ప్రగతి ఆధారపడి ఉన్నదని, ప్రభుత్వాలు ఈ రంగాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. రాబోయే 20 ఏండ్ల కాలానికి సైన్స్, వైజ్ఞానికరంగాల్లో దేశం అనుసరించాల్సిన వ్యూహాన్ని ఖరారుచేసి, రోడ్‌మ్యాప్‌ను సిద్ధంచేయాలని సూచించారు. బిర్లా సైన్స్ సెంటర్ గోల్డెన్‌జూబ్లీ ఉత్సవాల్లో భాగంగా శనివారం బీఎం బిర్లా సైన్స్ సెంటర్‌లో 'భారత్, చైనా దేశాల్లో సైన్స్ అండ్ టెక్నాలజీ' అనే అంశంపై ప్యానల్ చర్చ నిర్వహించారు. ఈ చర్చల్లో పాల్గొన్న వక్తలంతా చైనా తరహాలో సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధికి ప్రభుత్వాలు చొరవచూపాలని, బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని కోరారు. ఎన్జీఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ వీఎం తివారి, ఈసీఐఎల్ స్ట్రాటజిక్ ఎలక్ట్రానిక్స్ విభాగం జనరల్ మేనేజర్ ఉత్పల్‌సేన్, న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ శాస్త్రవేత్త మీనా రవీంద్రన్, పిల్లల వైద్యుడు డాక్టర్ పీ సుదర్శన్‌రెడ్డి, టీసీఎస్ శాస్త్రవేత్త ప్రొఫెసర్ ఎంజీపీఎల్ నారాయణ, జీఎస్ఐ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎస్సీ త్రిపాఠి, డీఆర్డీఎల్ శాస్త్రవేత్త డాక్టర్ జేవీఆర్ సాగర్, బీఎం బిర్లా సైన్స్‌సెంటర్ డైరెక్టర్ డాక్టర్ బీజీ సిద్ధార్థ చర్చల్లో పాల్గొన్నారు. దేశ జీడీపీలో ప్రజల భాగస్వామ్యం తగ్గుతున్నదని, ఇది మంచి పరిణామం కాదని డాక్టర్ తివారీ పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న శాస్త్రవేత్తలు పదవీవిరమణ పొందితే దేశంలో పరిశోధనలు కుంటుపడే ప్రమాదకర పరిస్థితులు ఉన్నాయని త్రిపాఠి హెచ్చరించారు.

# దేశ భద్రతకు కేంద్రం చర్యలు

- శత్రుదేశాలకు మద్దతిచ్చేవారు దేశద్రోహులే
- భజరంగ్‌దళ్ శిబిరంలో ఆరెస్సెస్ తెలంగాణ చీఫ్ దేవేందర్‌జీ వ్యాఖ్య



**దేవేందర్‌జీ**

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** దేశ భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని, వీటిని తప్పుపడుతూ శత్రుదేశాలకు మద్దతిచ్చేవారంతా దేశద్రోహులేనని ఆరెస్సెస్ తెలంగాణ రాష్ట్ర చీఫ్ దేవేందర్‌జీ అన్నారు. శనివారం ఆయన రాయదుర్గంలో నిర్వహించిన భజరంగ్‌దళ్ రాష్ట్రస్థాయి శిబిరంలో మాట్లాడుతూ.. హిందువుల ఐక్యతతోనే దేశానికి భద్రత ఉంటుందన్నారు. పరాయి మతాల ఉచ్చులో పడినవారితో దేశానికి ముప్పు ఉన్నదని పేర్కొన్నారు. అక్రమంగా దేశంలోకి చొరబడిన బంగ్లాదేశ్, పాకిస్థాన్ ముస్లింలతోపాటు రోహింగ్యాల తరిమివేతకు కేంద్రం నిర్ణయించిందని చెప్పారు. పశ్చిమబెంగాల్, త్రిపుర, అసోం, ఈశాన్య రాష్ట్రాలన్నీ చొరబాటుదారులకు అడ్డాగా మారాయన్నారు. ప్రతి భజరంగ్‌దళ్ కార్యకర్త ఆయా గ్రామాల్లో హిందువులకు రక్షకులుగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భజరంగ్‌దళ్ రాష్ట్ర సంయోజక్ సుభాశ్‌చందర్, రాష్ట్ర కో కన్వీనర్లు శివరాం, కుమారస్వామి, వీహెచ్‌పీ నాయకులు రాజగోపాల్‌నాయుడు, పగుడాకుల బాలస్వామి, నాగేశ్వర్‌రావు, పాండురంగారెడ్డి, బ్రహ్మం, నాగరాజు, రాము, లక్ష్మణ్‌యాదవ్, గిరిధర్, వినోద్, చైతన్య, ప్రదీప్, జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



అమ్మ తాలూకు రక్తసంబంధానికి, అమ్మ ఇల్లు పంచిన ప్రేమానురాగాలకు ప్రతీక మేనమామ. తండ్రి భుజాలెక్కి మనందరం ప్రపంచాన్ని వీక్షిస్తే, మనం భుజం తట్టి నేనున్నానంటూ జీవితం ప్రతి మలుపులో భరోసా కలిగించే ఆత్మబంధం మామయ్యది. మన పుట్టు పూర్వోత్తరాలు మేనమామలకు తెలుసంటారు. అందుకే వాళ్లెప్పుడూ మన బతుకు వికాసాన్ని కోరతారు. తమ తోబుట్టువు పేగుబంధం ఎదిగితే తామే ఎదిగామని సంబరపడతారు. సీనియర్ కథానాయకుడు వెంకటేష్-నాగచైతన్యలది కూడా అలాంటి అపురూపమైన బంధమే. మేనల్లుడి విజయాల్ని చూసి ఉప్పొంగిపోతున్నారు వెంకీమామ. మావయ్యతో తెరను పంచుకోవడం ఓ జీవితకాల అనుభవమంటూ చైతూ మహానందపడుతున్నారు. ఇటీవలే 'వెంకీమామ'తో ప్రేక్షకుల్ని పలకరించిన ఈ మామాఅల్లుళ్లు 'నమస్తే తెలంగాణ'తో ప్రత్యేకంగా ముచ్చటించారు. ఆ సంగతులివి..



ప్రతి నటుడు సినిమాలు చేస్తున్న కొద్ది పరిణతి సాధించాలి. తప్పకుండా ఎదగాలి. లేకుంటే ఆ శ్రమ అంతా వృథా అయిపోతుంది. పాత్రల్లో కొత్తదనం చూపించకపోతే ప్రేక్షకులు రొటీన్‌గా ఫీలవుతారు. ఈ అంశాలన్నింటినీ దృష్టిలో పెట్టుకొని కథల్ని ఎంపిక చేసుకుంటున్నాను. అదృష్టం కొద్ది నాకు మంచి స్క్రిప్ట్‌లు దక్కుతున్నాయి. నాగచైతన్య ఏ క్యారెక్టర్ చేసినా ప్రేక్షకుల్ని కన్విన్స్ చేసేలా ఉండాలని నేను కోరుకుంటా. ప్రేక్షకుల్లో ఆ నమ్మకాన్ని గెలుచుకోవడానికే కృషి చేస్తున్నా.

నా కెరీర్ విషయంలో ఇద్దరి మావయ్యల సలహాలు తీసుకుంటా. ఎప్పుడైనా లంచ్, డిన్నర్ సందర్భాల్లో కలిసినప్పుడు నేను చేసే సినిమాల గురించి మావయ్యలిద్దరూ అడిగి తెలుసుకుంటుంటారు. వారి అభిప్రాయాల్ని చెబుతుంటారు. ప్రతి విషయంలో పాజిటివ్‌గా రియాక్ట్ అవుతారు. ఎప్పుడూ నన్ను ఎంకరేజ్ చేస్తుంటారు.

# మా మౌనమే మాట్లాడుతుంది!

చైతూ ఎలాంటి సందర్భంలోనైనా ప్రశాంతంగా కనిపిస్తాడు. వృత్తిపట్ల నిజాయితీ, పెద్దలంటే గౌరవం చైతూలోని బెస్ట్ క్వాలిటీస్. 'సక్సెస్‌ఫెయిల్యూర్ ముఖ్యం కాదు..మనం క్రమశిక్షణగా ఉంటూ బాధ్యతల్ని సక్రమంగా నిర్వహిస్తున్నామన్నది ముఖ్యం' అని నాన్నగారు ఎప్పుడు చెప్పేవారు. చైతూలో నాన్న కోరుకున్న లక్షణాలన్నీ ఉన్నాయి.

సినిమాల విషయంలో భిన్నాభిప్రాయాలు సహజం. అయితే మెజారిటీ ప్రేక్షకుల్ని మెప్పిస్తే విజయం సాధించినట్లే. వసూళ్లు బాగా ఉంటే ఆ సినిమా అనుకున్న ఫలితం సాధించినట్లేనని అనుకుంటాను. సురేష్ ప్రొడక్షన్స్ సంస్థ ఎవరో ఒక్కరి వ్యక్తిగత అభిరుచుల కన్నా క్రౌడ్ అందరి సమిష్టి నిర్ణయానికి ప్రాధాన్యమిస్తుంది.

- **మామాఅల్లుళ్లిద్దరికి కంగ్రాట్స్.. తొలి కలయికలోనే మంచి హిట్ కొట్టారు?**
**వెంకటేష్ :** ఈ సినిమాకు అపూర్వ విజయాన్ని అందించినందుకు తెలుగు ప్రజలందరికీ కృతజ్ఞతలు. మా ఇద్దరి కాంబినేషన్‌ను ప్రేక్షకులు అద్భుతంగా స్వీకరించారు. మా కెరీర్‌లో అత్యధిక ప్రారంభవసూళ్లు వస్తున్నాయి. సాయంత్రం ఆటలన్నీ ఫ్యామిలీ ఆడియెన్స్‌తో కళకళలాడుతున్నాయి. మారుమూల గ్రామాల నుంచి అభిమానులు ఫోన్ చేసి సినిమా సూపర్‌గా ఉందని చెబుతున్నారు. వారి అభిప్రాయాలు నిజాయితీగా ఉంటాయని నేను నమ్ముతాను.
**చైతన్య :** సినిమాకు అంతటా పాజిటివ్ టాక్ వస్తున్నది. మావయ్యతో కలిసి తొలిసారి చేసిన చిత్రం ఈ స్థాయిలో ఆదరణ పొందడం మహానందంగా అనిపిస్తున్నది. మా ఫ్యామిలీకి ఈ సినిమా ఎంతో ప్రతిష్ఠాత్మకమైంది. మా అందరి హృదయాలకు దగ్గరైంది. అందుకే నేను చేసిన సోలో మూవీస్ కంటే ఈ సినిమా విషయంలో ఎక్కువ టెన్షన్ పడ్డాను. మావయ్యతో ఫస్ట్‌టైమ్ సినిమా చేస్తున్నా కాబట్టి అభిమానులు ఎలా రిసీవ్ చేసుకుంటారో అని ఉత్సుకతతో ఎదురుచూశాను.

- **మావయ్యతో కలిసి మిమ్మల్ని తెరపై చూసుకున్నప్పుడు చిన్ననాటి జ్ఞాపకాలు ఏమైనా గుర్తుకొచ్చాయా?**
**చైతూ :** మావయ్య, నేను కలిసి తెరను పంచుకోవడం ఓ మరపురాని అనుభూతిగా అనిపించింది. నా చిన్ననాటి జ్ఞాపకాలు కళ్లముందు మెదిలాయి. అయితే కథానుగుణంగా ఈ సినిమాలో మా ఇద్దరి పాత్రలు ఫుల్‌జోష్‌తో సాగుతాయి. నిజజీవితంలో మాత్రం మేమిద్దరం చాలా ప్రశాంతంగా ఉంటాం. ఏదైనా సందర్భంలో కలిస్తే సరదాసంగతులు చెప్పుకుంటూ సంతోషంగా గడుపుతాం. మావయ్యతో ఉన్న అనుబంధం కారణంగా నాకు తెలియకుండానే మా బంధంలోని గాఢత తెరపై కనిపించింది.

- **సినిమాలో మీ లవ్‌సక్సెస్ కావడానికి మావయ్య సహాయం తీసుకుంటారు. మరి సమంతతో ప్రేమ విషయాన్నిఆయన దగ్గర ప్రస్తావించేవారా?**
**చైతూ :** నా ప్రేమ విషయంలో మావయ్యలిద్దరూ మొదటి నుంచి సపోర్ట్ ఇచ్చారు. ఏ సందర్భంలోనూ నన్ను నిరుత్సాహపరచలేదు.

- **నాగచైతన్య నటన విషయంలో గమనించిన పాజిటివ్ అంశాలేమిటి?**
**వెంకటేష్ :** యువకథానాయకులందరూ కష్టపడి పనిచేస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమదైన స్టైల్‌ను సృష్టించుకుంటున్నారు. విభిన్న పాత్రల్ని ఎంచుకుంటూ విజయం కోసం తపిస్తున్నారు. ఇక చైతన్య విషయానికొస్తే అతని మోములో ప్రతిఫలించే ప్రశాంతత నాకు బాగా నచ్చుతుంది. అందరితో గౌరవంగా ఉంటూ హుందాగా వ్యవహరించడం చైతూకున్న గొప్ప లక్షణం. ప్రతి విషయంలో చైతూ ఆశావహదృక్పథంతో కనిపిస్తాడు. జయాపజయాలకంటే ఆ గుణం చాలా ముఖ్యమని నేను నమ్ముతాను.

- **మనస్తత్వం, ఆలోచనాధోరణి విషయాల్లో మీకు, చైతన్య మధ్య కనిపించే సారూప్యతలేమిటనుకుంటున్నారు?**
**వెంకటేష్ :** చైతూలో కొన్ని నా లక్షణాలు కూడా కనిపిస్తాయి. ఏదైనా పనిపూర్తి చేసిన తర్వాత దాని ఫలితం గురించి నేను ఎక్కువగా ఆలోచించను. ఏదో మునిగిపోతున్నట్లు ఆందోళన చెందను. అచ్చం నాలాగే చైతూ కూడా ఆలోచిస్తాడు. ఆ క్వాలిటీ చైతూ ఉన్నత శిఖరాల్ని అధిరోహించడానికి దోహదపడుతుందని నమ్ముతున్నా. నా పక్కవాళ్లు బాగుండాలి. నేనూ బాగుండాలి అన్నదే చైతన్య మనస్తత్వం. మేమిద్దరం జీవితంలో ఏ విషయాన్నీ సీరియస్‌గా తీసుకోము. ఎప్పుడూ కూల్‌గా ఉంటాం.

- **ఈ సినిమా గురించి తెలిసినప్పుడు మీ అమ్మగారు ఎలా ఫీలయ్యారు?**
**చైతన్య :** అమ్మ చాలా సంతోషపడింది. నిన్న సాయంత్రం చెన్నైలో తను సినిమా చూసింది. మావయ్యతో నేను కలిసి చేసిన సీన్స్ అద్భుతంగా ఉన్నాయని చెబుతూ అమ్మ హ్యాపీగా ఫీలయింది. సినిమాలోని కామెడీని కూడా బాగా ఎంజాయ్ చేశానని చెప్పింది.

- **మీ నాన్నగారు సినిమా చూసి ఏమన్నారు?**
**చైతూ :** నాన్న ప్రస్తుతం సిటీలో లేరు. తిరిగి వచ్చిన తర్వాత వెంటనే సినిమా చూస్తానని చెప్పారు.

- **సినిమాకు ఈ స్థాయిలో ప్రేక్షకాదరణ లభిస్తుందని ఊహించారా?**
**వెంకటేష్ :** కథ విన్నప్పుడే తప్పకుండా మెజారిటీ ఆడియెన్స్‌కు నచ్చుతుందని అనుకున్నా. ఎందుకంటే ఈ సబ్జెక్ట్‌లోనే మామాఅల్లుళ్ల అనుబంధం, ఫ్యామిలీ ఎమోషన్స్ మిళితమైన ఉన్నాయి. కాబట్టి తప్పకుండా అందరికీ నచ్చుతుందని ఊహించాం. ఆల్‌రౌండ్ కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్నాయి కాబట్టే ఈ కథను ఎంచుకున్నాం. లేకపోతే ఏదైనా ప్రయోగాత్మకమైన కాన్సెప్ట్‌ను ఎంపిక చేసుకునేవాళ్లం. మొత్తం మీద మా అందరి అంచనాలకు మించి సినిమాకు ఆదరణ లభిస్తున్నది. నిజాయితీగా ప్రయత్నిస్తే తప్పకుండా విజయం సిద్ధిస్తుందని ప్రేక్షకులు మరోసారి నిరూపించారు.

- **చైతూ చిన్నతనంలో మీ దగ్గర ఎలా ఉండేవారు?**
**వెంకటేష్:** చిన్నప్పుడు చైతూ ముద్దుగా ముచ్చటగా ఉండేవాడు. వాడిని కౌగిలించుకోవడానికి ఒక్కోసారి ఇంట్లో వాళ్లందరం పోట్లాడుకునేవాళ్లం (నవ్వుతూ). అంత క్యూట్‌గా ఉండేవాడు. మా ఫ్యామిలీలో మోస్ట్ క్యూటెస్ట్ కిడ్ చైతూ. అలాంటి క్యూట్ కిడ్ ఇప్పుడు వండర్‌ఫుల్ పర్సన్‌గా ఎదిగిపోయాడు. పరిణతితో ఆలోచిస్తూ మంచి సినిమాలు చేస్తున్నాడు.

- **సినిమాలో తొలిసారి మేనల్లుడిని చేతిలో తీసుకునే సన్నివేశంలో హృదయాన్ని తాకే ఉద్వేగాలు పండాయని అంటున్నారు?**
**వెంకటేష్:** కథ నరేట్ చేస్తూ ఆ సీన్ చెప్పినప్పుడే నాకు కన్నీళ్లొచ్చాయి. షూటింగ్ టైమ్‌లో ఆ సీన్ ఎప్పుడెప్పుడు చేద్దామా అని ఎదురుచూశాను. ఆ సన్నివేశాన్ని హృదయాన్ని స్పృశించే ఆర్ద్రతతో దర్శకుడు తెరకెక్కించాడు. మహిళల్ని ఆ సీన్ బాగా కదిలిస్తున్నది. క్లైమాక్స్‌లో నేను చెప్పే సంభాషణలు కూడా ఉద్వేగంగా ఉన్నాయని అంటున్నారు.

- **షూటింగ్ రోజుల్లో మీ మావయ్యతో కలిసి చేసిన ప్రయాణం ఎలా ఉంది?**
**చైతూ:** అసలు షూటింగ్‌లా అనిపించలేదు. ఇద్దరు మావయ్యలతో కలిసి చాలా సమయం గడిపే అవకాశం దక్కింది. అయితే షూటింగ్ తొలిరోజుల్లో మావయ్యతో కలిసి యాక్ట్ చేయబోతున్నాననే ఆలోచన కాస్త టెన్షన్ పెట్టించింది. బెటర్‌గా ఫర్‌ఫార్మ్ చేయాలనే ఆలోచన వల్ల కొంచెం కంగారుపడ్డాను. ఆ తర్వాత అంతా సర్దుకుంది. చిత్రీకరణ టైమ్‌లో ఇద్దరు మావయ్యల నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నా. కెమెరా ముందు ఒక మామయ్య, వెనక ఓ మాయయ్య...ఇలా ఇద్దరి పనితీరు, వృత్తిపట్ల వారి నిబద్ధత ఏమిటో తెలుసుకునే అవకాశం దక్కింది.

- **రొమాంటిక్ సన్నివేశాలు చేసేముందు ఇదరూ ఏమైనా ఇబ్బందిపడ్డారా?**
**చైతూ:** అలాంటిదేమీ లేదు. మరో టేక్ తీసుకోకుండా సింగిల్ టేక్‌లో ఆ సీన్ ఓకే చేయాలనే టెన్షన్ ఉండేది (నవ్వుతూ).
**వెంకటేష్:** ఫస్ట్ ఒకటి రెండు టేక్స్‌లోనే అలాంటి సీన్స్ పూర్తి కావాలని అనుకునేవాడిని. ఎందుకంటే ఎక్కువ టేక్స్ తీసుకుంటే నటన కృత్రిమం అయిపోయిన భావన కలుగుతుంది. ఏదిఏమైనా 'వెంకీమామ' మా ఇద్దరి కెరీర్‌లో అందమైన ప్రయాణం. ఈ సినిమా ద్వారా అన్నయ్య, నేను, చైతూ కలిసి ఎన్నో అందమైన అనుభూతుల్ని పంచుకున్నాం. 'ఈ రోజు చైతన్య బాబుతో షూటింగ్ అట కదా' అంటూ మా ఫ్యామిలీ మెంబర్స్ కూడా చాలా ఎక్సైట్ అయ్యేవారు. అలాగే ఫ్యాన్స్ కూడా మా ఇద్దరి కాంబినేషన్‌ను ఎంజాయ్ చేస్తున్నారు. ఇప్పుడు సినిమా అయిపోయింది కాబట్టి ఇక ఎవరి షూటింగ్స్‌లో వాళ్లం నిమగ్నమైపోతాం (నవ్వుతూ).

- **సినిమాలో మామాఅల్లుళ్లిద్దరూ మీదైన మార్క్ కామెడీతో నవ్వులు పండించారని ప్రశంసలు వస్తున్నాయి?**
**వెంకటేష్:** నా కెరీర్ ఆరంభం నుంచి చక్కటి వినోదాన్ని పండించే కథాంశాలు లభించాయి. సుందరకాండ, కలిసుందాం రాం, నువ్వు నాకు నచ్చావు, ఆడవారి మాటలకు అర్థాలే వేరులే, ఎఫ్2 సినిమాల్లో అద్భుతమైన వినోదాన్ని పండించే అవకాశం దక్కింది. నా కామెడీ టైమింగ్‌ను ప్రేక్షకులు కూడా ఇష్టపడ్డారు. ప్రస్తుతం ఆడియెన్స్ వినోదాన్ని బాగా ఇష్టపడుతున్నారు. వారి అభిరుచుల మేరకు ఈ సినిమాను కూడా మంచి కామెడీ ఎపిసోడ్స్‌తో తీర్చిదిద్దాం.
**చైతూ:** కామెడీ పండించడం నిజంగా ఓ ఛాలెంజ్‌లాంటిది. అయితే ఏడెనిమిది నెలలుగా స్క్రిప్ట్ మీద పనిచేశాం కాబట్టి కథలోని వినోదాన్ని అవగతం చేసుకునే టైమ్ దొరికింది. అయితే సెట్స్‌మీదకు వచ్చేసరికి మావయ్య టైమింగ్ అందుకోవడం అంత ఈజీగా అనిపించేది కాదు. ఒక్కోసారి ఆయన కామెడీ టైమింగ్ చూసి నేను నవ్వు ఆపుకోలేకపోయేవాడిని. అయితే కామెడీని పర్‌ఫెక్ట్‌గా పండించాలంటే ఏం చేయాలనే విషయాల్ని ఈ సినిమా ద్వారా తెలుసుకున్నా.



మాట కంటే నిశ్శబ్దంలోనే ఎన్నో నిగూఢమైన భావాలు ఉంటాయి. ప్రతి సందర్భంలో మనం ఎక్కువగా మాట్లాడాల్సిన అవసరం లేదు. నేను, చైతన్య ఎక్కువగా మౌనాన్ని ఇష్టపడతాం. మా మౌనంలోనే ఎన్నో సమాధానాలు దొరుకుతాయి. మౌనంలోంచే అత్యుత్తమమైన సమాధానం దొరుకుతుందని నా విశ్వాసం.

## చైతూ నటించిన సినిమాల్లో మీకు బాగా ఇష్టమైనవి ఏమిటి?

**వెంకటేష్:** నా ఉద్దేశంలో చైతూ ఎలాంటి పాత్రకైనా న్యాయం చేయగలడు. సరైన స్క్రిప్ట్ దొరికితే ఏ జోనర్‌లోనైనా ఇమిడిపోతాడు. ముఖ్యంగా ఎమోషనల్ సీన్స్‌లో చైతూ అభినయం మెచ్యూర్డ్‌గా అనిపిస్తుంది. అదే విధంగా యాక్షన్ కూడా బాగా చేస్తాడు. దర్శకులు మంచి కథలతో వస్తే ఎలాంటి సవాళ్లతో కూడుకున్న పాత్రలకైనా చైతన్య కుదురుతాడు. 100 పర్సంట్ లవ్, మనం, ఏమాయ చేసావే, మజిలీ...ఇలా విభిన్న కథలతో చైతూ కెరీర్‌ను తీర్చిదిద్దుకుంటున్నాడు. క్రమంగా యువతతో పాటు కుటుంబప్రేక్షకులకు కూడా చేరువవుతున్నాడు.



## మావయ్య సినిమాల్లో బాగా ఇష్టమైనవి? రీమేక్‌గా ఏ సినిమాను ఎంచుకుంటారు?


మావయ్య నటించిన సినిమాల్లో ఇష్టమైనవి చాలా ఉన్నాయి. ముఖ్యంగా నా స్కూల్ రోజుల్లో వచ్చిన 'ఘర్షణ' బాగా నచ్చింది. 'కలిసుందాం రా' సినిమా నాకు బాగా గుర్తుంది. 'బొబ్బిలిరాజా' కూడా చాలా ఇష్టం. అయితే 'ఘర్షణ' సినిమాలోని హీరోయిజం, టేకింగ్ నన్ను బాగా ఇంప్రెస్ చేశాయి. మావయ్య డిఫరెంట్ జోనర్స్‌లో సినిమాలు చేశారు. ఎంటర్‌టైన్‌మెంట్ అందించే సినిమాలు ఇంకా చేయాలనుకుంటున్నా.

## పూర్తి వైవిధ్యమైన సినిమాలు చేస్తున్నారు. అనుకొని తీసుకున్న నిర్ణయమా ఇది?

కొన్నిసార్లు కథలు బాగా కుదురుతాయి. వినగానే స్క్రిప్ట్ నచ్చుతుంది. దృశ్యం, గురు సినిమాలు అలా చేసినవే. అయితే ఎలాంటి అవకాశాలు వస్తాయో మన చేతిలో లేదు. అయితే నా వ్యక్తిగత అభిప్రాయం ప్రకారం నటుడిగా ఈ స్టేజ్‌లో వినూత్నమైన కథల్నే ఎంచుకోవాలనుకుంటున్నా. ఆ ఉద్దేశ్యంతోనే నా తదుపరి సినిమాగా తమిళ 'అసురన్' రీమేక్ చేయబోతున్నా. తెలుగు నేటివిటీకి అనుగుణంగా ఆ సినిమా కథలో కొన్ని మార్పులు చేయబోతున్నాం.

... మడూరి మధు, కళాధర్ రావు · సిఎం. ప్రవీణ్

## వంటింటి చిట్కాలు



- వంకాయ ముక్కలు నల్లబడకుండా ఉండాలంటే ఆ ముక్కలు కట్ చేసి వేసే నీటిలో కొన్ని పాలు వేస్తే చాలు.
- బ్లీచింగ్ పౌడర్ ముగ్గు సమపాళ్లలో కలిపి వాష్‌బేసిన్ టాయిలెట్‌లోని పరికరాలు కడిగితే మెరుస్తాయి.
- టీ డికాషన్‌లో పాలు పోసినప్పుడు నారింజ రంగులోకి మారితే కల్తీ పొడి అని గుర్తించాలి. మంచి టీ పొడి గోధుమ రంగు ఇస్తుంది.
- వాష్ బేసిన్‌లో కొంచెం వాషింగ్ సోడా వేసి ఆ తర్వాత కొంచెం వెనిగర్ వేస్తే మూసుకు పోయిన వాష్ బేసిన్ శుభ్రం అవుతుంది.
- తెల్ల బెల్లంలో సల్ఫర్ ఎక్కువగా ఉంటుంది. ఇది చాలా ప్రమాదకరం. కాబట్టి నల్లబెల్లం వాడడం మంచిది.

# మిల్లెట్ అమ్మ రుచిక

**కల్తీ లేని ఆహారం కోసం ఆమె వెతికింది. దొరకలేదు. తానే చిరుధాన్యాలతో పోషక ఆహారం తయారు చేసి భర్తకు అందించింది. ఆయన ఆరోగ్యం కుదుట పడింది. అదే పోషకాహారాన్ని ఎంతోమందికి అందించి, ఉపాధి పొందాలనుకున్నది.**




రుచికది బెంగళూరు. భర్త అనారోగ్యం తర్వాత కుంగిపోయింది. ఉద్యోగానికి రాజీనామా చేసి ఇంటి వద్దే ఉండిపోయింది. పోషక విలువలున్న ఆహారం కోసం బెంగళూరులో తిరిగింది. అక్కడక్కడా అలాంటి ఆహారం దొరికినా కల్తీ అవుతుందని గ్రహించింది. నేరుగా రైతుల వద్దకే వెళ్లింది. చిరుధాన్యాలు సేకరించి భర్తకు వంట చేసి ఇచ్చేది. చిరుధాన్యాలతో రోజుకో కొత్త వంటకం ప్రాక్టీస్ చేసేది. అలా భర్త ఆరోగ్యం బాగుపడింది. ఆ తర్వాత 'నా మాదిరిగానే పోషక విలువలున్న ఆహారం కోసం తిరిగిన వారు కొందరైనా ఉండే ఉంటారు. వారికి ఆహారాన్ని అందించి ఉపాధి పొందాలి' అనుకున్నారు. కొంతమంది రైతుల వద్దకు వెళ్లి వారి దగ్గర్నుంచి రసాయనాలు లేకుండా పండించిన చిరుధాన్యాలు, తృణధాన్యాలను కొనుగోలు చేసింది. వంటింటినే కేంద్రంగా చేసుకొని తన వ్యాపారాన్ని ప్రారంభించింది. వంటల్లో వేసే పొడులు, పచ్చళ్లతో వ్యాపారం మొదలెట్టింది. సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసింది. గిరాకీ పెరగడంతో వ్యాపారాన్ని విస్తరించింది. 2017లో 'మిల్లెట్ అమ్మ' పేరుతో రెస్టారెంట్‌ను ప్రారంభించింది. మిల్లెట్స్‌తో నాణ్యమైన, పోషకాలున్న టిఫిన్స్, భోజనం అందిస్తూ ఉపాధి పొందుతున్నది. ప్రస్తుతం ఆమె రెస్టారెంట్‌లో రోజుకు 4000 మంది భోజనం చేస్తారు. 300 మంది ఫుడ్ డెలివరీ బాయ్స్ రోజూ ఆ రెస్టారెంట్ నుంచి పార్శిల్స్ తీసుకెళ్తూ ఉంటారు. మిల్లెట్ అమ్మ ఉత్పత్తులు వాడిన వారు ఖాళీ డబ్బాలను ఈ రెస్టారెంట్‌లో తిరిగి ఇచ్చేస్తే 10 శాతం రాయితీ కూడా పొందవచ్చు. ప్లాస్టిక్ రహిత రెస్టారెంట్‌గా కూడా మిల్లెట్ అమ్మ పేరు తెచ్చుకుంది. మిల్లెట్స్ అమ్మ పేరుతో లభించే పచ్చళ్లు, పొడులు, పాపడాలు, టిఫిన్స్, ఇన్‌స్టంట్ దోశ మిక్స్, ఇడ్లీ మిక్స్, తేనె అన్నీ సహజసిద్ధమైనవే. ఇవే కాకుండా హెల్త్ డైరీస్ పేరిట రుచిక ఆరోగ్య కార్యక్రమాన్ని కూడా కొనసాగిస్తున్నది. ఖాళీ సమయాల్లో కర్ణాటకలోని గ్రామాల్లో తిరిగి సేంద్రియ వ్యవసాయం చేయాలని రైతులకు అవగాహన కల్పిస్తున్నది.

# ఓమ ఒంటికి మంచిది!



- జలుబు మైగ్రేన్ తలనొప్పికి ఓమ దివ్య ఔషధం. ఓమ పొడిని ఒక గుడ్డలో కట్టి వాసన చూస్తే జలుబు సమస్య తీరిపోతుంది. తరచూ ఓమ తింటుంటే గుండె పనితీరు సక్రమంగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. అజీర్ణం సమస్య ఉన్నవారు ఓమ, ఉప్పు, మిరియాలు సమభాగాలుగా తీసుకొని చూర్ణం చేసి ప్రతిరోజూ భోజనానికి ముందు తీసుకుంటే ఆ సమస్య నుంచి విముక్తి పొందుతారు.
- వయసు మళ్లిన వారికి సహజంగా వచ్చే కీళ్ల నొప్పులను తగ్గించడానికి కూడా ఓమ ప్రముఖ పాత్ర పోషిస్తుంది. ఓమ నూనెతో కీళ్లపై మర్దన చేస్తే నొప్పుల నుంచి ఉపశమనం పొందవచ్చు. వాంతులు, వికారాన్ని నియంత్రించడంలోనూ ఓమ ప్రముఖ పాత్ర వహిస్తుంది.
- ఓమను చప్పరిస్తూ తింటే గొంతులో నొప్పి తగ్గుతుంది. రోజూ ఆహారంలో ఓమను భాగం చేసుకుంటే మూత్రపిండాల్లో రాళ్లు రాకుండా ఉంటాయి. వేయించిన ఓమను జీలకర్ర నీటిలో మరిగించి ఆ నీటిని తాగితే ఎసిడిటీ తగ్గుతుంది.

II.
నమస్తే తెలంగాణ
చింతన
[ కరీంనగర్ ]
ఆదివారం 15 డిసెంబర్ 2019

# మరో మహోపకారం మహతి

ధార్మిక మార్గం

**ఉత్కృష్టమైన** మానవజన్మను సార్థకం చేసే రీతిలో సమాజాన్ని నడిపించడానికి, ప్రజలను ప్రభావితం చేయడానికి ఉత్తమ పాలకులు తప్పనిసరి. ఆ మార్గదర్శకుల మార్గమే అందరికీ శిరోధార్యం అవుతుంది, కావాలి కూడా. యావత్ ప్రపంచం గర్వించదగ్గ రీతిలో ఎదుగుతున్న మన తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు నేతృత్వంలో ధార్మికబాటలో ప్రయాణిస్తున్నదనడానికి అనేక ఉదాహరణలు. తాజాగా గజ్వేలులో ప్రారంభమైన ఒక ఆదర్శవంతమైన సమావేశ మందిరాని (ఆడిటోరియం)కి 'మహతి' అని పేరు




పెట్టడం ద్వారా ఆయన మరో చారిత్రిక, ఆధ్యాత్మిక మహోపకారం చేసిన వారయ్యారు. తమ హయాంలలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు తమ పార్టీలు, కుటుంబపెద్దల పేర్లు మాత్రమే పెడుతూ ఒక అపసవ్యపు, అవాంఛనీయ సంప్రదాయం కొనసాగుతున్న వేళ.. దీనికి భిన్నంగా, మన రాష్ట్రంలోని అనేక పథకాలు, కార్యక్రమాలకు కేసీఆర్ భారతీయ ధార్మికతను ప్రతిబింబించే మహానుభావులు, దేవతల పేర్లు పెడుతున్న సంగతి మనకు తెలిసిందే. హైందవ మతంలో ఎంతో ప్రసిద్ధి నొందిన మహా విష్ణుభక్తుడు, సంగీత విద్వాంసుడైన నారదమహర్షి వీణ పేరు అయిన 'మహతి'ని తానే స్వయంగా పెట్టానని, అంత గొప్ప ఖ్యాతి మన సిద్దిపేట కేంద్రంగా విలసిల్లుతున్న తెలంగాణ సారస్వత వైభవానికి రావాలని ఆయన మనసారా ఆకాంక్షించారు. వైదిక పౌరాణిక సాహిత్యంలో అత్యంత అరుదైన విశిష్టతను ఆపాదించుకొన్న మహోన్నత వీణా విద్వాంసుల (తొలుత సృష్టికర్త బ్రహ్మదేవుని సతీమణి, నారదుని తల్లి సరస్వతీదేవి, తర్వాత గంధర్వుడు తుంబురుడు)లో నారదుడు ఒకరు. మొత్తం 100 తంతుల (తీగలు)తో కూడిన అద్భుత వీణ 'మహతి'. పౌరాణిక విజ్ఞానం ప్రకారం త్రిలోక (భూమి, స్వర్గం, పాతాళం) సంచారి అయిన నారదుడు అంటేనే చాలామందికి ఎల్లవేళలా ఆయన పలికే 'నారాయణ! నారాయణ!!' మంత్రమే గుర్తొస్తుంది. అంతటి గొప్ప సంగీత విద్వాంసుడు అన్ని తంతులతో ఆలపించే శ్రీ మహావిష్ణువు వీణాగానాలకు పులకించి పోని వారుంటారా!



ప్రత్యేక వ్యాసం

## 'భాగవత సప్తాహం' సందర్భంగా..

# భగవంతుని లీలా రహస్యం



■ భక్తి యోగ మార్గాన్ని బోధించే భాగవత సారం ■ ఈతరం వారికి తెలియని ఎన్నో కొత్త సంగతులు ■ లోతైన అనేక ధార్మిక సందేహాలకు నివృత్తి



**శ్రీమహావిష్ణువుకు ప్రీతికరమైన మాసం, శ్రీకృష్ణ భగవానుని ప్రబోధాత్మక సందేశం 'భగవద్గీత' అవతరించిన నెల మార్గశిరంలో జంటనగర ప్రజలకు భగవంతుని లీలా రహస్యాలను, భాగవతంలోని మౌలిక తత్వాన్ని తెలుసుకొనే అపురూప అవకాశం తాజాగా లభించింది. ప్రసిద్ధ ఆధ్యాత్మిక వేత్త, ప్రవచన చక్రవర్తి చాగంటి కోటేశ్వరరావు వినిపించే 'భాగవత సప్తాహం' లోయర్ ట్యాంక్‌బండ్, ఇందిరాపార్క్ సమీపంలోని తెలంగాణ కళాభారతి (ఎన్టీఆర్ స్టేడియం)లో నిన్నటి (శనివారం: 14వ తేది) నుంచి ఉత్సాహభరితంగా, ఘనంగా ప్రారంభమైంది. నేడు రెండవ రోజు కాగా, 20వ తేది (శుక్రవారం)తో కార్యక్రమం ముగియనున్న వేళ ప్రస్తుత సామాజిక నేపథ్యంలో 'భాగవత గాథల విశిష్టత, అందులోని భక్తియోగ ప్రాధాన్యాన్ని' తెలియజేసే ప్రత్యేక వ్యాసం చదువండి.**

మానవాళికి మహోన్నత భగవంతుణ్ణి ప్రసాదించిన అపురూప గ్రంథం శ్రీమద్భాగవతం. సకల వేదాంత సారాన్ని, సమస్త భారతీయ ధార్మికతను నిక్షిప్త పరచుకొన్న ఈ మహత్‌గ్రంథం పరమాత్మను సాక్షాత్కరింపజేసిన తీరు అద్భుతం. ఇందులో సంస్కృత, తెలుగు మహాకవులు (వ్యాసుడు, బమ్మెర పోతన) ఆ సర్వాంతర్యామిని భక్తులకు అనుసంధానం చేసిన విధానం అమోఘం. ఈ భగవంతుని కథ ఈతరం వారిలో ఎందరికి తెలుసు? దేవుడే లేడని వాదించేవారు, ముఖ్యంగా నిరాకారుడైన పరమాత్మకు ఒక సాకార(భౌతిక) రూపమే లేదనుకొనే వారు విధిగా తెలుసుకోదగ్గ విశేషాలే ఇక్కడ. ధనుర్మాసం కూడా ప్రారంభమవుతున్న ఈ శుభ సందర్భంలో శ్రీమన్నారాయణ మూర్తి అవతార చరితను నగరప్రజలకు వినిపింపజేయాలన్న సత్సంకల్పం, ఆలోచనలోనే ఒక గుణాత్మక సామాజిక, ధార్మిక ప్రయోజనం, లక్ష్యం దాగి ఉన్నాయి. ఈ ప్రవచనాలలోని ఆధ్యాత్మిక విలువలను విని, తదనుగుణంగా అందరూ తమ జీవన విధానాలను మార్చుకోగలిగితే మన మహామహులు కలలు కన్న ఉదాత్త సమాజం తప్పక ఆవిష్కృతమవుతుంది. నిర్వాహకులకూ అంతకంటే కావలసిందేముంటుంది!



ఇంతటి ఆధునిక కాలంలో కూడా ఇలాంటి ఆధ్యాత్మిక ప్రవచనాలు అవసరమా? ప్రత్యేకించి ప్రస్తుత మన దేశకాలమాన పరిస్థితులు భగవంతుని వృత్తాంతాన్ని తెలుసుకొనే సందర్భంతోనే ఉన్నాయా? ముఖ్యంగా ఈతరం వారు, సామాన్యులు భారతీయ ధార్మిక గ్రంథాల సారాన్ని ఎందుకు తెలుసుకోవాలి? తద్వారా వారికేం లభిస్తుంది? ఇలాంటి ప్రశ్నలు ఎంత అమాయకత్వంతో కూడినవో అంత అజ్ఞానమైనవని కూడా వేద విజ్ఞానులు అంటారు. ఇటీవలి 'దిశ' ఉదంతానికి దారి తీసిన నైతిక లోపాలు ఈతరహా వైజ్ఞానిక దృష్టి ప్రజలలో లోపించడం వల్లనే అని వారంటారు. భాగవత గాథను లోకానికి వినిపించిన శుక మహర్షి జీవితం ఒక్కటి చాలు, మానవాళి కంతటికీ జ్ఞానోదయం కలిగించడానికి! కానీ, ఎంతమందికి శుకుని గురించి తెలుసు? అంతెందుకు, 'చేత వెన్నముద్ద చెంగల్వ పూదండ, బంగారు మొలతాడు పట్టుదట్టి, సందిట తాయెత్తులు సిరి మువ్వ గజ్జెలు, చిన్నికృష్ణా నిన్ను చేరి కొలుతు'. ఇప్పటి పిల్లలకేకాదు, యువతరానికికూడా ఈ పద్యం ఎందరికి తెలుసు? అసలు, ఇలాంటి నీతిపద్యాలు, విలువలను గురించి బోధిస్తున్న పరిస్థితులు మన సమాజంలోంచి కనుమరుగైపోయి ఎన్నాళ్లయింది? హరికథలు, పురాణ కాలక్షేపాలు విస్తృతంగా జరిగే కాలం ఏమైపోయింది?

దేవుడు ఉన్నాడని ఒకసారి, లేడేమో అని మరొకసారి కొందరికి అనిపించడానికి కారణమేమై ఉంటుంది? తిరుగులేని భక్తి మార్గ సృష్టికి శ్రీమద్భాగవతం ఎలా ఉద్భవించింది? భారతీయ వైదిక ప్రపంచంలో అత్యంత ప్రభావశీలురైన దేవుళ్లలో ఒకరైన శ్రీకృష్ణుడే జగదోద్ధారకుడైన 'పరమాత్మ' అనడానికి భాగవతంలో ఆయన ప్రబోధించిన మహోన్నత జ్ఞానసంపదే నిట్టనిలువు నిదర్శనం. శ్రీకృష్ణునిది ఎంత సంపూర్ణ శ్రీమహావిష్ణువు అవతారమో చెప్పడానికి అనేకానేక సందర్భాలు, సన్నివేశాలు అడుగడుగునా తారసపడుతై. ఒక్క కృష్ణునికి అంతమంది (రుక్మిణి, సత్యభామ, జాంబవతి, నాగ్నజితి, లక్ష్మణ, కాళింది, భద్ర, మిత్రవిందతో సహా 16,000 మంది రాజకన్యలు) భార్యలా? అంతటి విస్తృత సాంగత్యం ఆయనకెలా సాధ్యమైంది? మహాపతివ్రత ద్రౌపది అయిదుగురు అన్నదమ్ములకు భార్య ఎందుకు, ఎలా అయ్యింది? బ్రహ్మదేవుడు వెయ్యేండ్లు తపస్సు చేసికూడా పరమాత్మ శక్తిని తెలుసుకోలేక పోయాడా? ధర్మరాజుకూ ధర్మసందేహాలు కలుగుతాయా? ఇవేకాదు, ఇలాంటి మరెన్నో ప్రశ్నలకు భాగవతంలో నిస్సంకోచ సమాధానాలు లభిస్తాయి.

ద్వాపరయుగం ముగిసే వేళ, కలిపురుషుడు అవతరించడమే తరువాయి ధర్మదేవతను కాలితో తన్నాడంటే అది దేనికి సంకేతమో వేదవ్యాసునికి తెలిసి వచ్చిన క్షణాలవి. లోకానికి మహాభారతం ద్వారా ఏం చెప్పాలో అదంతా చెప్పేశాడు. అయినా, మానవాళికి జన్మసార్థకతను, మోక్షమార్గాన్ని చూపించే అత్యంత సరళతరమైన భక్తి మార్గం ఏది? అదెలా ఉంటుంది? జ్ఞానయోగం సిద్ధించినంత మాత్రాన భక్తియోగం మాటేమిటి? ఎటూ కర్మయోగం తప్పదు. మరి, 'భక్తి లేని జ్ఞానం వృథా' అని కూడా సాక్షాత్తు శ్రీకృష్ణపరమాత్మే ప్రకటించాడు. వేదవ్యాసుని ఈ మనోవేదనను పోగొట్టడానికే దేవర్షి అయిన నారదుడే స్వయంగా భగవంతుని కథకూడా తానే అందించాలని ఉద్బోధించాడు. ఈ పర్యవసానంగానే వ్యాసుడు శ్రీమద్భాగవతాన్ని ఆవిష్కరించినట్లు మూలగ్రంథాలు చెబుతున్నాయి. మొత్తం 18,000 సంస్కృత శ్లోకాలతో కూడిన ఈ మహాభాగవతాన్ని మన పోతనామాత్యుడు మృదుమధురమైన తెలుగులో అత్యంత ముగ్ధమనోహరంగా ఆవిష్కరించాడు.

మొత్తం 12 స్కంధాలలో భగవంతుని కథ ఆసాంతం మహోన్నతంగా, మహాద్భుతంగా సాగుతుంది. అసలు ఈ సృష్టి అంతా ఎక్కడిది? ఎవరు భగవంతుడు? దేవుడి అవసరం మనకేమిటి? ఎందుకు ఆయనకిన్ని అవతారాలు? మనుషులు ధర్మం తప్పితే ఏమవుతుంది? మానవజన్మకు సార్థకత ఎప్పుడు? దాని అవసరం దేనికి?- ఇప్పటి యువతరం ఒక సినిమా కథ పట్ల చూపించే శ్రద్ధను ఇలాంటి దైవికాంశాల పట్ల చూపించకపోవడానికి కారణాలేమిటో తెలిస్తే ఆ లోటును పూడ్చుకోగలం. అంత హృద్యంగా, వాస్తవికంగా, జీవన దృశ్యాలు కళ్లముందు కట్టేలా చిత్రీకరింపజేయడంలో భాగవత మూలకథకులైన వ్యాసుడు, పోతన పూర్తిగా విజయవంతమయ్యారు. ఇదే పంథాలో ఇప్పటికీ అనేకమంది ప్రముఖులు ఆ విశేషాలను అంతే ఉద్విగ్నభరితంగా, ఉత్తేజకరంగా ప్రజలకు అందిస్తున్నారు. ప్రస్తుతం అలా ఎన్నదగిన వారిలో ఒకరే చాగంటి!

మనసుకు హత్తుకొనేలా, పూర్తి యథార్థభరితంగా, జనరంజకంగా, ప్రస్తుత సమాజానికి, వ్యక్తుల జీవితాలకు వర్తింపజేసే అంశాలను మేళవింపజేస్తూ ఆధ్యాత్మిక విలువలను వినిపించడంలో చాగంటి కోటేశ్వరరావు వారిది ఎంత అందె వేసిన చేయో పని కట్టుకొని చెప్పక్కర్లేదు. వారి ప్రసంగాలను విన్న వారెందరో ప్రత్యక్షసాక్షులు. అలాంటి వారికి ఇప్పటి 'భాగవత సప్తాహ' ప్రవచనాలు మరింత లోతైన వివేక, విచక్షణా సంపదను అందిస్తూనే, ఎన్నడూ వినని వారికి కొండంత కొత్త జ్ఞానాన్ని ప్రసాదిస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు.

**దోర్బల బాలశేఖరశర్మ**

### ఏడు రోజులు ఎందుకంటే?

ఒక్క మహాభాగవతాన్ని మాత్రమే 'సప్తాహం'గా ప్రవచిస్తుంటారు. దీనికి కారణం, మూలకథలోనే ఉన్నది. ప్రాణాంతక స్థితిలో పడిన పరీక్షిత్ మహారాజు (మహాభారతంలో అర్జునుని మనవడు, అభిమన్యుని కొడుకు, ధర్మరాజు తదనంతరం రాజ్యపాలన చేసిన రాజు)కు శుకుడు ఏడు రోజుల్లోనే మొత్తం భాగవతాన్ని వివరించాడు. ఇద్దరూ తిండి తిప్పలూ మాని ఈ బృహత్ కార్యాన్ని పూర్తి చేశారు. ఇదే ఆనవాయితీగా కావచ్చు, 'సప్తాహం' పేరుతో ఏడు రోజుల్లో భాగవతంలోని పన్నెండు స్కంధాల సారాన్ని వినిపించడం ప్రవచనవేత్తల విధానంగా మారింది.

● శుకునిలోని భక్తియోగ నిష్ఠ గురించి తెలిస్తే మనకు ఆశ్చర్యమేస్తుంది. ఒకసారి శుకుని వెంట పరుగెత్తే తండ్రి వ్యాసుడిని చూసిన అప్సరసలు (అప్పటికే వివస్త్రలుగా ఉన్నవారు) వెంటనే బట్టలు ధరిస్తారు. వ్యాసుడు 'అదేమిటి? శుకుని ముందు అలా వున్న మీరు నేను రాగానే వస్త్రాలు ధరించారు?' అని అడిగితే, వారు చెప్పిన సమాధానం భాగవతంలోనిదే. 'నీ కుమారునికి స్త్రీ పుంభేదం లేదు. నీవలా కాదుగా?'. అందుకే, శుక్రుడు వారు నగ్నంగా ఉన్నా పెద్దగా పట్టించుకోలేదు. కారణం, అతనిలోని దృష్టి అంతా పరమాత్మపైనే. చెక్కుచెదరని హరిభక్తికి ఇదీ నిదర్శనం. ఇవ్వాళ్టి మానవుల్లోనేకాదు, అసలు పౌరాణికుల్లోనూ ఇంతటి స్థితప్రజ్ఞుడు మరొకడు కనిపించరు.

వేళా విశేషం

### మహా పుణ్యకాలానికి స్వాగతం చెబుదాం..

# మహిమాన్విత మాసం!

ఏటా వచ్చే ధనుర్మాసం ప్రత్యేకత, గొప్పతనం, పవిత్రత తెలిస్తే మనలో చాలామందికి ఆశ్చర్యమేస్తుంది. 'ఇంత మహిమాన్వితమైన మాసాన్ని ఎందుకు సద్వినియోగం చేసుకోలేకపోతున్నామా' అనిపిస్తుంది. మహా పుణ్యకాలంగా భావించే ఈ ముప్పయి రోజుల ప్రాధాన్యాన్ని తెలిపే ప్రస్తావన ఇది.



**సూర్యుని** ఆధారంగా (సౌరమానం) సంభవించే 12 రాశుల సంక్రమణ కాలానికి భారతీయ ప్రాచీన ఋషులు ఏర్పరిచిన పవిత్రత మానవాళి భక్తిమార్గానికి మార్గదర్శకమైంది. సూర్యభగవానుడు వృషభ, సింహ, వృశ్చిక, కుంభ రాశుల్లోకి వచ్చినప్పుడు ఆ సంక్రమణ కాలాన్ని 'విష్ణుపద పుణ్యకాలం'గా భావిస్తే, మిథున, కన్య, ధనుస్సు, మీన రాశుల సంక్రమణ సమయాన్ని 'షడశీతి పుణ్యకాలమ'ని అంటారు. అలాగే, మేష, తుల రాశుల్లోకి వచ్చినప్పుడు 'విషువత్తు'గా, కర్కాటక, మకరం రాశుల్లోకి ప్రవేశిస్తే 'దక్షిణ- ఉత్తర ఆయనాలు'గా వ్యవహరిస్తారు. ధనుస్సు తర్వాత వచ్చేదే మకరం. ఇది అదివరకటి కర్కాటక (దక్షిణాయనం) రాశి తదనంతర ఆయనానికి తలుపులు తెరుస్తుంది. అదే ఉత్తరాయన పుణ్యకాలం. ధనూరాశిలో సూర్యుడు ఉండగా, 'షడశీతి పుణ్యకాలం' కొనసాగే నెలరోజులనే 'ధనుర్మాసం' అంటారు.

సంవత్సరంలో వచ్చే రెండు ఆయనాలు (సూర్యుని ప్రయాణాలు) దేవతాలోకంలో దేవతలకు 'ఒక పగలు- ఒక రాత్రి'గా చెప్తారు. దక్షిణాయనం (దక్షిణం వైపు సూర్యుని యానం) రాత్రి అయితే, ధనుర్మాసంతో అది ముగిసి, ఉత్తరాయనం (ఉత్తరం వైపు సూర్యుని యానం) లోకి ప్రవేశిస్తుంది. కాబట్టే, ఈ నెల్లాళ్లు దేవతలకు బ్రాహ్మీముహూర్తంగా భావిస్తారు. ఈ కారణంగానే దీనికింతటి ప్రాధాన్యం సంతరించుకున్నది. ధనుర్మాసంలో జరిపే పుణ్యకార్యాలన్నీ ఒక ఎత్తయితే, నెల రోజుల పాటు శ్రీమహావిష్ణువు సేవతో చేసే వ్రతమొక్కటి మరొక ఎత్తు. ఇదే సమయంలో వచ్చే 'ముక్కోటి ఏకాదశి' విశిష్టత అందరికీ తెలిసిందే. శ్రీహరి పాలకడలిలో యోగనిద్ర చాలించి ఉత్తరద్వారం గుండా ఇదే రోజు దర్శనమిస్తాడని ప్రతీతి. దేవతలతోపాటు మానవులకూ ఇది మోక్షదాయకం.

'మార్గశిర మాసం' అంటేనే సాక్షాత్తు శ్రీమహావిష్ణు స్వరూపకాలం. సాధారణంగా ఈ నెలలోనే 'ధనుర్మాసం' మొదలవుతుంది. ఈ 30 రోజులూ శ్రద్ధగా శ్రీమన్నారాయణునికి చేసే పూజలతో అనంత పుణ్యం లభిస్తుందని ప్రామాణిక భారతీయ గ్రంథాలు చెబుతున్నాయి. ధనుర్మాసమన్ని రోజులూ ఆచరించే ఈ వ్రతం వల్ల పన్నెండేండ్ల ఆరాధనా ఫలం లభిస్తుందనీ అంటారు. ఎన్నో యజ్ఞాల ఫలితంతోపాటు పితృదేవతలూ శాంతిస్తారని, భూప్రదక్షిణ చేసినంత పుణ్యమని కూడా చెప్తారు. 'ధనుర్మాస వ్రతాన్ని' త్రేతాయుగంలో భరతుడు, ద్వాపరలో గోపికలు (కాత్యాయిని వ్రతం) చేసి విశేష ఫలాన్ని పొందినట్లుగానే, ఈ కలియుగంలో 1,244 సంవత్సరాల కిందట, తమిళనాడులోని శ్రీవిల్లి పుత్తూరులో జన్మించిన గోదాదేవి 'తిరుప్పావై' (సిరినోము) పేరున ఆచరించిన ఈ వ్రతంతో ఏకంగా శ్రీరంగనాథుని దివ్యసన్నిధిని పొందినట్లు చరిత్ర చెబుతున్నది. ఆమె ఆలపించిన అద్భుతమైన పాశురాలనే ఇలవైకుంఠపురమైన తిరుమలలో శ్రీవేంకటేశ్వర స్వామికి ఈ నెల్లాళ్లూ సుప్రభాతంగా ఆలపించడం మరొక విశేషం.

## కాలభైరవ కటాక్షం కోసం..

ఇలా చేద్దాం



**కాలాన్ని** శాసించే కాలభైరవుడంటే సాక్షాత్తు పరమేశ్వరుడే. అష్టరూపాల (కాల, అసితాంగ, సంహార, రురు, క్రోధ, కపాల, రుద్ర, ఉన్మత్త)తో దుష్టశిక్షణే ధ్యేయంగా అవతరించిన మహాశివుని క్రోధాంశ స్వరూపం ఆయనది. సమస్త సృష్టి అంతటా వ్యాపించిన కాలం కలిసి రావడానికి ఎంతటి వారికైనా కాలుని అనుగ్రహం తప్పనిసరి. ఆయనది చూడడానికి ఉగ్రరూపమే అయినా భక్తుల కోసం ప్రశాంత హృదయాన్ని ప్రదర్శించే స్వభావమని వేదపండితులు చెప్తారు. వచ్చే 'కాలభైరవాష్టమి' సందర్భంగా ఈ స్వామిని ఆరాధించడం అంటే సమస్త కాలాన్ని కొలవడమే. 'ప్రకృతి-శక్తి'నే పరమాత్మ ప్రతీకగా భావించే వైదిక సంస్కృతిలోని ఉత్తమ సంస్కారాలలో కాలభైరవ పూజ ఒకటి. కాలభైరవునికి పైన పేర్కొన్నవేకాక మరిన్ని (భీషణ, స్వర్ణాకర్షణ, శంబర, మహా, చండ) వంటి రూపాలూ ఉన్నట్లు వివిధ ప్రామాణిక గ్రంథాలు చెబుతున్నాయి. సిరిసంపదల నుంచి మోక్షం వరకూ అన్నింటినీ ప్రసాదించే అత్యంత శక్తివంతమైన దైవం కాలభైరవుడు! మృత్యుభయాన్ని తొలగిస్తూనే స్వర్గతుల్యమైన పరమేశ్వర కటాక్షాన్ని అందించే ఈ అపురూప ఆరాధనను అందరం సద్వినియోగం చేసుకొందాం.

# పవిత్ర పరిక్రమలు!

తీర్థయాత్రలు

**సంస్కృతంలో** 'పరిక్రమ' అంటే 'ప్రదక్షిణ' (చుట్టూ తిరిగి రావడం) అనే అర్థం. సాధారణంగా గుళ్ల చుట్టూ ప్రదక్షిణలు చేయడం పరిపాటి. పూజలలో 'ఆత్మప్రదక్షిణ' పేరుతో మనం ఉన్న చోటే చుట్టూ గుండ్రంగా తిరిగి, దేవునికి నమస్కారం పెట్టే తంతుకూడా ఉన్నది. అలాగే, అగ్నికి, ఆవుకు, తులసికి, రావిచెట్టుకు.. ఇలా పలు రకాల ప్రదక్షిణలూ ఉంటాయి. పరిక్రమ (ప్రదక్షిణ)కు వైదిక సంప్రదాయంలో అత్యంత ప్రాధాన్యమిస్తారు. నర్మద పరిక్రమ యాత్రా కథనం ముగిసిన నేపథ్యంలో భారతదేశంలోని మరిన్ని ప్రసిద్ధ, పవిత్ర పరిక్రమలను గురించి తెలుసుకొందాం.

**గోవర్ధన గిరి:** మధురకు 24 కి.మీ. దూరంలోని గోవర్ధన గిరి (కొండ) ఇది. దీని చుట్టూ ప్రదక్షిణ చేయడానికి 38 కి.మీ. దూరం నడవాల్సి ఉంటుంది. ఇంద్రుడు కురిపించిన వర్షం నుంచి ప్రజలను రక్షించడానికి శ్రీకృష్ణుడు దీనిని చిటికెన వేలు మీద పైకి గొడుగులా ఎత్తి పట్టుకొన్నాడని శ్రీమద్భాగవతంలో ఉన్నది. ప్రసిద్ధ కృష్ణ భక్తులు చైతన్య మహాప్రభు ఈ పరిక్రమను ప్రారంభించారు.

**అరుణాచలం:** తిరువన్నామలైలోని అరుణాచలం కొండకు చేసే ఈ ప్రదక్షిణని తెలుగులో 'గిరి ప్రదక్షిణ' అని, తమిళంలో 'గిరి వలం' అనీ అంటారు. పౌర్ణమి రోజు ఈ గిరి ప్రదక్షిణ ప్రశస్తంగా భావించి, వేలమంది చేస్తారు. దీనికి సుమారు 6-8 గంటల సమయం పడుతుంది. భగవాన్ రమణ మహర్షి వల్ల ఇది తమిళేతరులకూ తెలిసి వచ్చింది.

**లిలి:** గుజరాత్‌లో జునాగఢ్ జిల్లాలోని గిర్నార్ పర్వతానికి చేసే పరిక్రమ ఇది. కొండచుట్టూ వున్న 4,000 మెట్లు ఎక్కుతూ చేసే ప్రదక్షిణ ఇది. పూర్తయిన తర్వాత అక్కడి దత్త పాదుకలను దర్శిస్తారు.

**ఓంకార పర్వతం:** ఉజ్జయిని దగ్గర ఓంకార ఆకారంలోని 'ఓంకార పర్వతాని'కి చేసే ప్రదక్షిణ ఇది. (మరో ఓంకార పర్వతం ఉత్తరాంచల్‌లోని హిమాలయాలలోనూ ఉన్నది).

**చిత్రకూట పర్వతం:** భరతుడికి శ్రీరాముడు పాదుకలు ఇచ్చిన చిత్రకూట పర్వతమిదే. ఇది ప్రయాగలో ఉన్నది.



**ఇంద్రకీలాద్రి పర్వతం:** విజయవాడలోని కనకదుర్గ తల్లి ఆలయం వెలసిన ఇంద్రకీలాద్రి పర్వతానికి పక్కనే ప్రవహించే కృష్ణానదిలో స్నానం చేసి ప్రదక్షిణ చేస్తారు. అయిదారు గంటల్లో ఇది పూర్తవుతుంది.

**పంచకోశి పరిక్రమ:** అయోధ్యలోని సరయు నదిలో స్నానం చేసి 15 కి.మీ.దూరం, రెండు రోజులపాటు ఈ పరిక్రమ చేస్తారు.

**బృందావనం:** కృష్ణుడు కొద్దికాలం నివసించిన బృందావనం ఇది.

**కైలాస పర్వతం:** టిబెట్‌లోని కైలాస పర్వత శిఖరానికి జరిపే ప్రసిద్ధ ప్రదక్షిణ ఇది. రెండు రోజుల్లో ముగిసే ఈ పరిక్రమ మంచురాళ్ల మధ్య సాగుతుంది. ఇదెంతో కష్టతరమైంది.

**కాశీ నగరం:** కాశీ నగరానికి చేసే ప్రదక్షిణను 'పంచకోశ యాత్ర' అనీ అంటారు. సుమారు 15 కి.మీ. దూరం నడవాలి. ఒక్క రోజులో కాలి నడకన కాని, ఆటో లేదా ట్యాక్సీలో కాని పూర్తి చేస్తారు.

**బ్రహ్మ సరోవరం:** కురుక్షేత్రంలోని బ్రహ్మ సరోవరమిది. దీనికిగాను 4 కి.మీ. దూరం నడవాలి.

**ఓంకారేశ్వర ద్వీపం:** ఓంకారేశ్వర ఆలయం ఉన్న మాంధాత పర్వతం చుట్టూ చేసే పరిక్రమ ఇది. దీనికి కొన్ని గంటల సమయం పడుతుంది.

**మల్లాది వెంకట కృష్ణమూర్తి**

# నిపుణ — విద్య ఉద్యోగ సమాచారం

డిఫెన్స్ రిసెర్చ్&డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీవో)-సెంటర్ ఫర్ పర్సనల్ టాలెంట్ మేనేజ్‌మెంట్ (సెప్టం) ఎంటీఎస్ భర్తీ కోసం ప్రకటన విడుదల చేసింది.

## నీరిలో

**సీఎస్ఐఆర్- నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (నీరి)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **పోస్టు:** ప్రాజెక్ట్ అసిస్టెంట్ (లెవల్-1,2)
- **మొత్తం ఖాళీల సంఖ్య:** 95
- **వయస్సు:** 30 ఏండ్లు మించరాదు.
- **జీతం:** నెలకు రూ.25,000/15,000
- **అర్హతలు:** ఎమ్మెస్సీ కెమిస్ట్రీ/ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ లేదా మైక్రోబయాలజీ/బయోటెక్నాలజీ, బీఎస్సీ ఫిజిక్స్/కెమిస్ట్రీ లేదా తత్సమాన కోర్సు ఉత్తీర్ణత.
- **దరఖాస్తు:** నిర్ణీత నమూనాలో
- **చివరితేదీ:** డిసెంబర్ 23 (కొన్ని పోస్టులకు డిసెంబర్ 31)
- **వెబ్‌సైట్:** http://www.neeri.res.in

## డీఆర్‌డీవో సెప్టం 1817 ఖాళీలు

- **పోస్టు:** మల్టీటాస్కింగ్ స్టాఫ్ (ఎంటీఎస్)
- **మొత్తం ఖాళీలు:** 1817. వీటిలో ఎస్సీ-163, ఎస్టీ-114, ఓబీసీ-503, ఈడబ్ల్యూఎస్-188, జనరల్-849 ఉన్నాయి.
- **పేస్కేల్:** నెలకు రూ.18,000-56,900 (లెవల్-1)
- **వయస్సు:** 18-25 ఏండ్ల మధ్య ఉండాలి.
- **అర్హతలు:** పదోతరగతి లేదా ఐటీఐ లేదా తత్సమాన కోర్సు ఉత్తీర్ణత.
- **ఎంపిక విధానం:** టైర్-1 (స్క్రీనింగ్), టైర్-2 (ఫైనల్ సెలక్షన్)
- **టైర్-1 (స్క్రీనింగ్):** జనరల్ ఇంటెలిజెన్స్&రీజినింగ్ ఎబిలిటీ, జనరల్ అవేర్‌నెస్ నుంచి ప్రశ్నలు ఇస్తారు. పరీక్ష కాలవ్యవధి 90 నిమిషాలు. దీనిలో అర్హత సాధించినవారిని టైర్-2కు ఎంపిక చేస్తారు.



- **టైర్-2 (ఫైనల్ సెలక్షన్):** జనరల్ సైన్స్, జనరల్ మ్యాథ్స్, జనరల్ ఇంగ్లిష్ నుంచి ప్రశ్నలు ఇస్తారు. పరీక్ష కాలవ్యవధి 90 నిమిషాలు.
- **పరీక్ష కేంద్రం:** దేశవ్యాప్తంగా 42 పట్టణాలలో పరీక్ష నిర్వహిస్తారు. రాష్ట్రంలో హైదరాబాద్‌లో ఉంది.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో డిసెంబర్ 23 నుంచి ప్రారంభం
- **చివరితేదీ:** 2020, జనవరి 23
- **వెబ్‌సైట్:** www.drdo.gov.in.

## ఇస్రోలో

**ఇస్రో పరిధిలోని వీఎస్ఎస్‌సీలో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **పోస్టు:** సైంటిస్ట్/ఇంజినీర్-ఎస్‌డీ (లెవల్-11)
- **ఖాళీల సంఖ్య:** 19
- **పేస్కేల్:** రూ.67,700-2,08,700/-
- **అర్హతలు:** పీహెచ్‌డీ (ఫిజిక్స్, స్పేస్‌సైన్స్, ప్లానిటరీ సైన్స్/మెటలర్జీ/అట్మాస్ఫియరిక్ సైన్స్ లేదా కెమిస్ట్రీ లేదా తత్సమాన సబ్జెక్టులు)
- **పోస్టు:** సైంటిస్ట్/ఇంజినీర్-ఎస్‌సీ (లెవల్-10)
- **ఖాళీల సంఖ్య:** 59
- **అర్హతలు:** ఎంఈ/ఎంటెక్ లేదా ఎమ్మెస్సీ మ్యాథ్స్/అప్లయిడ్ మ్యాథ్స్/కెమిస్ట్రీ లేదా పాలీమర్ కెమిస్ట్రీ, బీఈ/బీటెక్ కెమికల్ ఇంజినీరింగ్/ఆటోమొబైల్ ఇజింనీరింగ్ లేదా మెటీరియల్ సైన్స్.



- **పోస్టు:** మెడికల్ ఆఫీసర్-ఎస్‌డీ (లెవల్-11)-1 ఖాళీ
- **పోస్టు:** మెడికల్ ఆఫీసర్-ఎస్‌సీ (లెవల్-10)- 1 పోస్టు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** 2020, జనవరి 3
- **వెబ్‌సైట్:** http://www.vssc.gov.in

- **పోస్టులవారీగా ఖాళీలు:** టెక్నికల్ అసిస్టెంట్-56, సైంటిఫిక్ అసిస్టెంట్-4, లైబ్రేరీ అసిస్టెంట్-3 ఉన్నాయి.
- అర్హతలు, వయస్సు, ఎంపిక తదితరాల కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.
- **చివరితేదీ:** 2020, జనవరి 1

# నగదు, నగలతో వధువు పరార్

## పెండ్లైన నాలుగురోజులకే.. యూపీలో ఘటన

**బదౌన్:** పెండ్లయిన నాలుగురోజులకే ఓ వధువు.. నగదు, నగలతో అత్తింటి నుంచి పారిపోయింది. ఈ ఘటన ఉత్తరప్రదేశ్‌లోని బదౌన్ జిల్లాలో చోటు చేసుకున్నది. ఈ నెల 9న అజాంగఢ్‌కు చెందిన రియా అనే యువతికి డాటాగంజ్ కొత్వాలి పోలీస్‌స్టేషన్ పరిధిలోని చోటా పారా ప్రాంతానికి చెందిన ప్రవీణ్‌తో పెండ్లి జరిగింది. రియా.. శుక్రవారం రాత్రి భోజనంలో మత్తుమందు కలిపి మెట్టింటి కుటుంబసభ్యులందరికీ వడ్డించింది. ఆపై రూ.70 వేల నగదు, రూ.3 లక్షల విలువైన బంగారు నగలను తీసుకొని పారిపోయిందని పోలీసులు తెలిపారు. బాధిత కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి, దర్యాప్తు చేపడుతున్నామని ఎస్పీ జితేంద్రకుమార్ శ్రీవాస్తవ శనివారం చెప్పారు.

# వైద్యులు సేవాభావంతో పనిచేయాలి

**హుజూరాబాద్ దవాఖానను రాష్ట్రంలో తొలిస్థానంలో నిలుపాలి**

**వైద్యారోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్**

**హుజూరాబాద్, నమస్తే తెలంగాణ:** వైద్యులు సేవాభావంతో పనిచేయాలని వైద్యారోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్ సూచించారు. శనివారం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ ఏరియా దవాఖానలో పలువిభాగాల్లో నూతన పరికరాలు, ఆరోగ్యశ్రీ కేంద్రం ప్రారంభోత్సవం, జమ్మికుంటలో రూర్బన్ పథకం కింద మంజూరైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ఇల్లందకుంట మండలంలో ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హుజూరాబాద్ దవాఖానను రాష్ట్రంలోనే మొదటిస్థానంలో నిలుపాలని ఆకాంక్షించారు. త్వరలోనే ప్రభుత్వ దవాఖానల్లో పూర్తిస్థాయి వైద్యులను, ఉద్యోగులను, సిబ్బందిని నియమిస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వాలు పేదల బాగోగులు విస్మరించాయని, టీఆర్‌ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నదని చెప్పారు. అత్యాధునిక ఎక్స్‌రే యంత్రం రాష్ట్రంలోని ప్రభుత్వ దవాఖానల్లో మరెక్కడా లేదని సూపరింటెండెంట్ రవిప్రవీణ్‌రెడ్డి మంత్రికి వివరించగా, దాని పనితీరును మంత్రి అడిగి తెలుసుకున్నారు. తర్వాత హుజూరాబాద్‌లో జరిగిన మానవ వికాస వేదిక మూడో రాష్ట్ర మహాసభలో మంత్రి పాల్గొన్నారు. దవాఖానలోని రోగులకు అందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి వెంట డీఎంహెచ్‌వో రాంమనోహర్‌రావు, ఆర్‌ఎంవో పీ శ్రీకాంత్ రెడ్డి, జెడ్పీటీసీ పడిదం బక్కారెడ్డి, ఎంపీపీ ఇరుమల్ల రాణి-సురేందర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ ఏ కొండల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ దవాఖానలో ఆరోగ్యశ్రీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ఈటల





మోడల్‌స్కూల్ టీచర్లకు సర్వీస్ రూల్స్ ఉత్తర్వులు జారీ చేయడాన్ని హర్షిస్తూ వరంగల్ రూరల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని అమీనాబాద్ మోడల్ స్కూల్‌లో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ శేఖర్, మోడల్ స్కూల్స్ టీచర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దామెర రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. - చెన్నారావుపేట

# 180 ఎకరాల భూమి కబ్జా


- రూ.900 కోట్ల విలువైన ఇనామ్ భూమి ఆక్రమణ
- రంగారెడ్డి జిల్లా తమ్ములూరులో వెంచర్లు చేసి విక్రయం
- కోర్టు ఆదేశాలూ బేఖాతర్ ▪ భూ బకాసురులకు రెవెన్యూ అండ
- 'ధర్మగంట'ను ఆశ్రయించిన బాధితుడు

**'ఇనామ్ భూమి ఇనామ్‌దారుల చేతుల్లో ఉండాలి.. లేదంటే పట్టాదారు ఆధీనంలో ఉండాలి.. కాదంటే ప్రభుత్వ స్వాధీనంలో ఉండాలి'.. కానీ ఇందుకు విరుద్ధంగా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని తమ్ములూరులో 180 ఎకరాలు భూ బకాసురుల చేతుల్లోకి వెళ్లింది. ఈ భూమి విలువ రూ.900 కోట్లు! శ్రీశైలం- హైదరాబాద్ జాతీయ రహదారిపై ఉన్న ఈ భూమిని రెవెన్యూయంత్రాంగం, పోలీసుల అండదండలతో కబ్జాచేశారు. భూ బకాసురులు యథేచ్ఛగా వెంచర్లు చేసి అడ్డగోలుగా విక్రయిస్తున్నారు. ఈ భూమిపై రంగారెడ్డి జిల్లా కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చినా ఖాతర్‌చేయడం లేదు. ఫలితంగా 180 ఎకరాల భూ యజమాని వెంకయ్య నేడు బికారిగా న్యాయం కోసం తిరుగుతున్నారు. చివరికి న్యాయం కోసం 'ధర్మగంట'ను ఆశ్రయించారు.**

## ధర్మగంట

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలో తమ్మాలూరులో సర్వే నంబర్ 247లోని 838 ఎకరాల 20 గుంటల భూమిని కావలి వెంకయ్యకు దశాబ్దాల కిందట అప్పటి భూ యజమానులు ఇనామ్ ఇచ్చారు. ఇందులో కావలి వెంకయ్య మనుమడు వెంకయ్యకు 180 ఎకరాలు వాటాగా వచ్చింది. ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం ఈ భూమి ఎకరం కనీసంగా రూ.5 కోట్ల వరకు ఉంటుంది. ఈ లెక్కన దాదాపు రూ.900 కోట్లు పలుకుతుంది. ఈ భూమికి రెవెన్యూశాఖ 1998లోనే ఆక్యుపెన్సీ రైట్ సర్టిఫికెట్ (ఓఆర్సీ) ఇచ్చింది. ఇంతవరకు ఎలాంటి వివాదం లేదు. అయితే ఈ భూమి శంషాబాద్ విమానాశ్రయానికి కొద్దిదూరంలో ఉన్నది. ఇక్కడే ఫార్మాసిటీ కూడా వచ్చింది. దీంతో భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం బాగా పుంజుకున్నది. ఇంకేముంది హైవేకు అతి సమీపంలో ఉన్న వెంకయ్య భూమిని రియల్ రాబందులు కబ్జాచేశాయి. భూమి కబ్జా అవుతుండగా వృద్ధుడైన వెంకయ్య తన కుమార్తెలతో కలిసి అధికారుల చుట్టూ తిరిగారు. తాసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్లకు అర్జీలు పెట్టినా స్పందన కనిపించలేదు. తన భూమిని కబ్జా చేస్తున్నారని పోలీస్‌స్టేషన్‌కు వెళ్లినా ఎవరూ పట్టించుకోలేదు. చేసేదేమి లేక చివరి అవకాశంగా కోర్టును ఆశ్రయించారు. పరిశీలించిన రంగారెడ్డి జిల్లా న్యాయస్థానం ఓఎస్ నంబర్1129/2019లో నవంబర్ 20న ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చింది. ఇంజక్షన్ ఆర్డర్ వచ్చిన తర్వాత భూయజమాని తరపు న్యాయవాది పలు పేపర్లలో ఇంజక్షన్ ఆర్డర్‌లో చెప్పిన విషయాన్ని ప్రకటించారు. ఈ మేరకు ఈ భూమిని ఎవరూ కబ్జా చేయడకూడని కోర్టు ఆదేశించిన విషయాన్ని పేపర్ల ద్వారా ప్రకటించినా భూ బకాసురులు పట్టించుకోకపోవడం గమనార్హం.

### నాకు న్యాయంచేయండి



కబ్జాదారులు ఇంజక్షన్ ఆర్డర్‌ను ఏమాత్రం ఖాతర్‌చేయడంలేదు. అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ భూమి కోసం పోరాడి పోరాడి అలిసి పోయా. నా బిడ్డలైన లక్ష్మమ్మ, శారద కూడా న్యాయం కోసం కోర్టుకు వెళ్లారు. రెవెన్యూ అధికారులే ఉల్టాపల్టా మాట్లాడుతున్నారు. ఎలాగైనా నా భూమిని కబ్జాదారుల చెర నుంచి విడిపించి అప్పగించండి. నా వద్ద ఓఆర్సీ సర్టిఫికెట్, సేత్వార్ కూడా ఉన్నది. మా వద్ద ఉన్న అన్ని రికార్డులు చూపించినా రెవెన్యూ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఇంజక్షన్ ఆర్డర్ వచ్చిన తర్వాత స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌శాఖ మాత్రం భూముల రిజిస్ట్రేషన్ల నిషేధిత జాబితాలో చేర్చింది. కబ్జాదారులతో కుమ్మక్కైన రెవెన్యూ, పోలీస్ అధికారుల తీరు వల్ల నా భూమి నాకు కాకుండా పోతున్నది. నాకు న్యాయంచేయండి. **- వెంకయ్య, బాధితుడు**

# ప్రశాంత్‌కిశోర్‌తో ఆప్ జట్టు

- వెల్లడించిన అరవింద్ కేజ్రీవాల్
- వచ్చే ఏడాది ప్రారంభంలో ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 14:** వచ్చే ఏడాది ప్రారంభంలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో మరోసారి అధికారం దక్కించుకునేందుకు అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రణాళికలు రచిస్తున్నది. ఇందులో భాగంగా ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశ‌ర్‌కు చెందిన రాజకీయ కన్సల్టెన్సీ 'ఇండియన్ పొలిటికల్ యాక్షన్ కమిటీ (ఐ-ప్యాక్)'తో ఆ పార్టీ జట్టు కట్టింది. ముఖ్యమంత్రి కేజ్రీవాల్ శనివారం స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. 'ఐ-ప్యాక్ మాతో కలిసి పనిచేసేందుకు రావడం సంతోషంగా ఉన్నది. వారికి స్వాగతం' అని ఆయన ట్వీట్‌చేశారు. దీనికి ఐ-ప్యాక్ స్పందిస్తూ.. పంజాబ్ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పనిచేస్తూ ఆప్‌కు వ్యతిరేకంగా వ్యూహాలు రచించిన సంగతిని ప్రస్తావించింది. 'మేం ఎదుర్కొన్న అత్యంత కఠిన ప్రత్యర్థి మీరు. పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో ఈ విషయం మాకు అర్థమైంది. కేజ్రీవాల్, ఆప్‌తో చేతులు కలుపడం సంతోషంగా ఉన్నది' అని ట్వీట్‌చేసింది. 70 అసెంబ్లీ స్థానాలున్న ఢిల్లీలో ఆప్, బీజేపీ, కాంగ్రెస్ మధ్య త్రిముఖ పోటీ నెలకొంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఏకంగా 67 స్థానాలు సాధించి ఆప్ అధికారం కైవసం చేసుకుంది. కాగా, 2014 సాధారణ ఎన్నికల్లో 'చాయ్ పే చర్చా' వంటి తన వినూత్న ప్రచార పద్ధతులతో బీజేపీ ప్రధాని అభ్యర్థి నరేంద్రమోదీ విజయంలో కీలకపాత్ర పోషించడంతో ప్రశాంత్ కిషోర్ పేరు దేశవ్యాప్తంగా మారుమోగిపోయింది. అనంతరం 2015లో బీహార్ సీఎం నితీశ్‌కుమార్ రెండోసారి అధికారంలోకి రావడంలోనూ ఆయన కీలకపాత్ర పోషించారు. ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి (వైఎస్సార్‌సీపీ) తరపున కూడా గత అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పనిచేశారు. ప్రస్తుతం పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కోసం ప్రశాంత్ కిశోర్ టీం పనిచేస్తున్నది. ప్రస్తుతం జేడీయూ జాతీయ ఉపాధ్యక్షుడిగా ఉన్న ప్రశాంత్ కిశోర్.. పౌరసత్వ సవరణ బిల్లుకు తమ పార్టీ మద్దతివ్వడంపై పార్టీ అధినేత నితీశ్‌కుమార్‌పైనే నేరుగా విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే.

# ఉత్తరకొరియా మరో 'కీలక ప్రయోగం'

- వివరాలు వెల్లడించని అధికారిక మీడియా
- అమెరికాకు 'క్రిస్మస్ బహుమతి' ఇస్తామంటూ ఇటీవల హెచ్చరికలు



**సియోల్:** ఉత్తర కొరియా మరో 'కీలక ప్రయోగం' ను విజయవంతంగా చేపట్టింది. సోహే ఉపగ్రహ ప్రయోగ ప్రాంతం నుంచి ఈ ప్రయోగం నిర్వహించినట్టు అధికారిక మీడియా శనివారం వెల్లడించింది. 'ఈ నెల 13వ తేదీన అర్ధరాత్రి సమయంలో సోహే ఉపగ్రహ ప్రయోగక్షేత్రం నుంచి మరొక కీలక ప్రయోగాన్ని విజయవంతంగా చేపట్టాం' అని ఉత్తర కొరియా డిఫెన్స్ సైన్సెస్ జాతీయ అకాడమి అధికార ప్రతినిధి ఒకరు తెలిపారు. ఉత్తర కొరియా వ్యూహాత్మక అణు నిరోధకతను మరింత పెంచేందుకు ఈ ప్రయోగాలు ఉపయోగపడుతాయని చెప్పారు. ఇంతకుమించి ప్రయోగానికి సంబంధించిన మరే విశేషాలను ఉత్తర కొరియా వెల్లడించలేదు. గతంలో ఇక్కడి నుంచే పలు క్షిపణులను ఉత్తర కొరియా ప్రయోగించింది. బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించకుండా ఉత్తర కొరియాపై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి నిషేధం విధించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మూడు శిఖరాగ్ర సమావేశాల తర్వాత కూడా ఆంక్షల ఉపశమనం లేకపోవడంతో విసుగుచెందిన ఉత్తర కొరియా.. ఈ ఏడాది చివరికల్లా రాయితీలు ఇవ్వనిపక్షంలో అమెరికాకు 'క్రిస్మస్ బహుమతి' ఇస్తామంటూ హెచ్చరికలు జారీచేసింది. ఈ నేపథ్యంలోనే ఉత్తర కొరియా తాజా ప్రయోగాన్ని నిర్వహించింది. అమెరికా, ఉత్తరకొరియా మధ్య ప్రస్తుతం అణు చర్చలు నిలిచిపోయాయి. అమెరికా ప్రత్యేక రాయబారి స్టీఫెన్ బీగన్.. దక్షిణ కొరియాలో మూడురోజుల పర్యటన కోసం ఆ దేశ రాజధాని సియోల్ చేరుకోవడానికి ఒకరోజు ముందు, పసిఫిక్ మహాసముద్రంలో మధ్యతరహా బాలిస్టిక్ క్షిపణిని అమెరికా గురువారం పరీక్షించిన తర్వాత ఈ కీలక ప్రయోగం చేపట్టినట్టు ఉత్తర కొరియా ప్రభుత్వం నుంచి ప్రకటన రావడం విశేషం.



కరీంనగర్‌లో నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి గంగుల కమలాకర్

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

- మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు 30 ఫీట్ల మేరకు విస్తరించాలి
- కొత్తపల్లి మున్సిపాలిటీపై సమీక్షలో మంత్రి గంగుల

**కరీంనగర్ కార్పొరేషన్, నమస్తే తెలంగాణ:** కరీంనగర్ జిల్లాలో కొత్తగా ఏర్పాటయిన మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని బీసీ సంక్షేమ, పౌరసరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్ సూచించారు. శనివారం కొత్తపల్లి మున్సిపాలిటీల్లో వివిధ పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొత్తపల్లిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో అన్నిరోడ్లు 30 ఫీట్ల మేరకు విస్తరించాలని, ఎల్‌ఆర్‌ఎస్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. పట్టణమంతా ఎల్‌ఈడీ బల్బులను వినియోగించేలా చర్యలు చేపట్టాలని, పారిశుద్ధ్య పనులను మెరుగుపరిచేందుకు స్పెషల్‌డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు. కొత్తపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ.3 కోట్లు కేటాయించామని, ఆ నిధులతో చేపట్టే పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. సమావేశంలో కొత్తపల్లి మున్సిపాలిటీ ప్రత్యేకాధికారి వేణుగోపాల్‌రెడ్డి, ఇంచార్జి కమిషనర్ శ్రీనివాస్, బల్దియా సిబ్బంది పాల్గొన్నారు.

# కరంట్ ఆదాతో పర్యావరణ పరిరక్షణ

- విద్యుత్ పొదుపు వారోత్సవాల్లో టీఎస్‌ఈఆర్సీ చైర్మన్ తన్నీరు శ్రీరంగారావు
- సోలార్ విద్యుత్‌ను విస్తృతం చేయాలి: సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ నవీన్‌మిట్టల్





శనివారం ఖైరతాబాద్‌లో జాతీయ విద్యుత్ పొదుపు వారోత్సవాల సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న నవీన్‌మిట్టల్, తన్నీరు శ్రీరంగారావు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ప్రజలకు విద్యుత్ పొదుపుపై అవగాహన కల్పిస్తూ, కరంట్ ఆదాకు ప్రణాళికలు రూపొందించుకోవాలని టీఎస్‌ఈఆర్సీ చైర్మన్ తన్నీరు శ్రీరంగారావు పేర్కొన్నారు. శనివారం ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్యభవన్‌లో ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్ ఆధ్వర్యంలో జాతీయ విద్యుత్ పొదుపు వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గృహ వినియోగదారులు విద్యుత్ పొదుపుచేసే పరికరాలు వినియోగించాలని సూచించారు. విద్యుత్ పొదుపు వల్ల పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు. సౌర విద్యుత్ వాడకం పెరుగుతుండటం మంచి పరిణామమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ నవీన్‌మిట్టల్ మాట్లాడుతూ.. చౌకగా లభించే సోలార్ విద్యుత్‌ను మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఉన్నదన్నారు. కాలేజీలు, పలు ఇన్‌స్టిట్యూట్లలో సోలార్ విద్యుత్‌ను వాడుతున్నారని, రాబోయేరోజుల్లో డిగ్రీ కళాశాలలు, టెక్నికల్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో విద్యుత్ పొదుపు వారోత్సవాలు నిర్వహించి, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు విద్యుత్‌ను ఆదాచేసే గృహోపకరణాలు మాత్రమే కొనుగోలుచేయాలని టీఎస్ రెడ్కో వైస్ చైర్మన్ జానయ్య సూచించారు. విద్యుత్ పొదుపుచేసే సంస్థలకు ఈ నెల 20వ తేదీన రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అవార్డులను అందజేస్తామన్నారు. విద్యుత్ పొదుపు వారోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం నెక్లెస్‌రోడ్ నుంచి ఖైరతాబాద్ వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ చైర్మన్ డాక్టర్ జీ రామేశ్వరరావు, వైస్ చైర్మన్ శ్రీనివాసాచారి, సెక్రటరీ డాక్టర్ టీ అంజయ్య, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బల్కాపూర్ నాలా ఆక్రమణలు తొలిగించాలి

హైకోర్టులో పిల్ దాఖలు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రంగారెడ్డి జిల్లాలోని పుప్పాల్‌గూడ, వట్టినాగులపల్లి, కోకాపేట తదితర గ్రామాల్లో ప్రవహిస్తున్న బల్కాపూర్ నాలా ఆక్రమణలు తొలిగించాలని హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఆయా గ్రామాల రెవెన్యూ రికార్డుల్లో నాలా భూములను స్పష్టంగా గుర్తించినప్పటికి అన్యాక్రాంతం అవుతున్నాయని పిటిషనర్ పేర్కొన్నారు. ఈ ఏడాది అక్టోబర్‌లో కురిసిన భారీవర్షాలకు వరద నీరు వెళ్లే మార్గాలు లేక పుప్పాల్‌గూడ తదితర ప్రాంతాలు మునిగిపోయాయని తెలిపారు. ఈ మేరకు నీటిపారుదలశాఖ అధికారులు చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీచేయాలని కోరారు. స్థలాలకు కంచెలువేసి ఆక్రమించుకుంటున్నారని.. దీంతో వరదనీరు రహదారులపైకి వస్తున్నదని చెప్పారు. నాలాకు కేటాయించిన సర్వేనంబర్ల భూముల నుంచి ఆక్రమణలు తొలిగించాలని.. వరద నీరు సక్రమంగా వెళ్లేలా దీర్ఘకాలిక ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కేసు సోమవారం విచారణకు రానున్నది.


# అఫిలియేషన్ నిబంధనలు పాటించండి

- ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలకు ఏఐసీటీఈ సూచన
- జనవరిలో నోటిఫికేషన్ విడుదలకు వర్సిటీల సన్నాహాలు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్ర యూనివర్సిటీల నుంచి అనుబంధ గుర్తింపు పొందడానికి అన్ని నిబంధనలు పాటించాలని అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలకు ఆదేశాలు జారీచేసింది. దేశవ్యాప్తంగా సాంకేతిక విద్యలో నాణ్యమైన విద్యావిధానం, ప్రమాణాలు మెరుగుపర్చడం కోసం యూనివర్సిటీలు కూడా పనిచేయాలని సూచించింది. 2020-21 విద్యాసంవత్సరానికి యూనివర్సిటీల నుంచి అనుబంధ గుర్తింపు (అఫిలియేషన్) పొందడానికి రాష్ట్రంలోని 238 ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలు సిద్ధమవుతున్నాయి. కాలేజీల్లో అఫిలియేషన్ తనిఖీలకు జేఎన్టీయూహెచ్, ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీలు కార్యాచరణ రూపొందిస్తున్నాయి. ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలు జనవరిలో అఫిలియేషన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి వీలుగా నోటిఫికేషన్ విడుదలకు యూనివర్సిటీలు సిద్ధమవుతున్నాయి. ఈ క్రమంలో సబ్జెక్టు, సాంకేతిక నిపుణులతో త్వరలోనే అఫిలియేషన్ తనిఖీల కమిటీలను ఏర్పాటుచేయబోతున్నాయి.

**ప్రతియేటా ఏఐసీటీఈ అనుమతులు అనివార్యం**

దేశవ్యాప్తంగా ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలు కొనసాగాలంటే.. ప్రతి ఏడాది తప్పనిసరిగా ఏఐసీటీఈ నుంచి అనుమతులు తీసుకోవాలి. యూనివర్సిటీల కమిటీలు ఆయా కాలేజీల్లో తనిఖీలు నిర్వహించి.. నిబంధనల ప్రకారం అవి నడుస్తున్నాయా లేదా అనేది పరిశీలిస్తాయి. కమిటీలు ఇచ్చిన నివేదికల ఆధారంగా ఏయే కాలేజీలకు అఫిలియేషన్లు ఇవ్వాలనేది నిర్ణయిస్తారు. ఆ తర్వాత ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల యాజమాన్యాలతో అఫిలియేషన్‌కు సంబంధించిన అంశంపై సంప్రదింపులు జరుపుతారు. ఈ క్రమంలో ఏఐసీటీఈ, యూనివర్సిటీ నిబంధనలు పాటించిన ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలకు తప్పనిసరిగా అఫిలియేషన్లు మంజూరుచేసి, వాటిని వెబ్ కౌన్సెలింగ్ ద్వారా చేపడుతున్న అడ్మిషన్ల జాబితాలో చేర్చుతారు. ఆ కాలేజీల్లో మాత్రమే విద్యార్థులు అడ్మిషన్లు పొందేందుకు అవకాశం ఉంటుంది.



శనివారం నిర్మల్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ప్రజ్ఞాపరాండే

# బాలల హక్కుల అమలుకు చర్యలు

- అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ప్రజ్ఞాపరాండే సూచన

**నిర్మల్ టౌన్:** బాలల హక్కులను హరించే వారిపై కఠినచర్యలు తీసుకునేలా బాలల హక్కుల రక్షణ చట్టం పకడ్బందీగా అమలుచేయాలని జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ప్రజ్ఞాపరాండే చెప్పారు. శనివారం నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిధశాఖల అధికారులతో బాలల హక్కుల పరిరక్షణపై నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆమె మాట్లాడారు. బాలల హక్కుల పరిరక్షణకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బాలల రక్షణ కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విశేషంగా కృషి చేస్తున్నాయని తెలిపారు. హక్కులు, రక్షణ కోసం పోక్సో చట్టం, విద్యాహక్కు చట్టం అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు వివరించారు. జాతీయ బాలల హక్కుల కమిషన్ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా 115 వెనుకబడిన జిల్లాలను గుర్తించిందని తెలిపారు. 50 జిల్లాల్లో బాలల హక్కులపై సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. దేశంలోని మారుమూల మంచుకొండల్లో ఉన్నటువంటి జిల్లాల్లో బాలల హక్కుల పరిరక్షణ కోసం పర్యటిస్తున్నామని తెలిపారు. జిల్లాల్లో పర్యటించి పిల్లల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. హక్కులు, చట్టాలు అమలు జరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు. దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు 48 శిబిరాలు నిర్వహించానని, 20 వేల ఫిర్యాదులు రాగా.. వాటిని పరిష్కరించేలా అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆసిఫాబాద్‌లో శుక్రవారం నిర్వహించిన క్యాంపుల్లో 562 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. బాలల హక్కుల అమలులో విధానపరమైన నిర్ణయాలు అమలుచేయడమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యురాలు ఏ శోభారాణి మాట్లాడుతూ పిల్లల సమస్యలను పరిస్కరించేందుకు అధికారులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. కళాశాలలు, పాఠశాలల్లో బాలల సమస్యల పరిషారంపై ప్రత్యేక దృష్టిసారించినట్టు ఆమె తెలిపారు.

# మాతో పెట్టుకోవద్దు!

- బ్రిటన్ ఎన్నికల్లో లేబర్‌పార్టీకి చుక్కలు చూపిన భారత సంతతి
- జమ్ముకశ్మీర్‌పై మోదీ సర్కారును విమర్శించినందుకు ఆ పార్టీకి వ్యతిరేకంగా ఓట్లు
- కన్జర్వేటివ్ పార్టీకి మద్దతు

**లండన్, డిసెంబర్ 14:** పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి పుట్టినిల్లయిన బ్రిటన్‌లో తాజాగా జరిగిన సాధారణ ఎన్నికలు సర్వత్రా ఆసక్తిని రేకెత్తించాయి. యూరోపియన్ యూనియన్ (ఈయూ)తో బ్రిటన్ విడాకుల (బ్రెగ్జిట్) వ్యవహారం ఎటూ తేలని నేపథ్యంలో.. వచ్చే ఏడాది జనవరి 31లోగా బ్రెగ్జిట్ ప్రక్రియను ముగిస్తామన్న బోరిస్ జాన్సన్ నేతృత్వంలోని అధికార కన్జర్వేటివ్ పార్టీకి ప్రజలు పట్టం కట్టారు. జెరెమీ కోర్బిన్ సారథ్యంలోని ప్రతిపక్ష లేబర్ పార్టీ ఘోర పరాజయం పాలైంది. ఈ ఎన్నికల్లో బ్రిటన్‌లోని భారత సంతతి ప్రజలు కీలకపాత్ర పోషించారు. భారత్‌కు వ్యతిరేకంగా వ్యవహరించిన లేబర్‌పార్టీకి తమ సత్తా చూపించారు. జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేకప్రతిపత్తిని రద్దు చేస్తూ భారత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా లేబర్‌పార్టీ ఆ దేశ పార్లమెంట్‌లో అత్యవసర తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. జమ్ముకశ్మీర్‌లో మానవ హక్కులను హరిస్తున్నారని, కశ్మీర్‌లోయలో భారత ప్రభుత్వం వ్యవస్థీకృత లైంగిక దాడులకు ఆదేశిస్తున్నదని ఆ తీర్మానంలో ఆరోపించడం బ్రిటన్‌లోని భారతీయులకు తీవ్ర ఆగ్రహం కలిగించింది. తీర్మానంపై నిరసన వ్యక్తం చేస్తూ సుమారు 130 భారతీయ సంఘాలు లేబర్‌పార్టీకి లేఖలు రాశాయి. ఎన్నికల ప్రకటన వెలువడ్డాక సంప్రదాయంగా లేబర్‌పార్టీకి మద్దతునిస్తున్న భారతీయులను ఆ పార్టీకి మద్దతు ఉపసంహరించుకునేలా ప్రచారం ప్రారంభించాయి. దీనిపై కన్జర్వేటివ్ పార్టీ నేత రామిరేంజర్ స్పందిస్తూ.. 'ఇలా ఎప్పుడూ జరుగలేదు. ఈ ఎన్నికల్లో బ్రిటన్‌లోని భారతీయులు రాజకీయశక్తిగా ఎదిగారు'అని పేర్కొన్నారు. ఎన్నికలకు కొద్ది వారాల ముందు గ్రూప్ ఇండియా ఇంక్ నిర్వహించిన సర్వేలో పెద్ద ఎత్తున భారతీయులు లేబర్‌పార్టీకి మద్దతు ఉపసంహరించుకున్నట్లు తేలింది. భారతీయ ఓట్లతో కనీసం 10 స్థానాల్లో కన్జర్వేటివ్ అభ్యర్థులు విజయం సాధించారని ఆ పార్టీ ఎంపీ బాబ్ బ్లాక్‌మ్యాన్ అభిప్రాయపడ్డారు. ఇంతకుముందు భారతీయులు గంపగుత్తగా ఏపార్టీకి ఓటేసిన దాఖలాలు లేవు. తమకు నచ్చినపార్టీకి ఓటేసేవారు. ఈసారి భారత రాజకీయ దృక్కోణంలోనే ఓటువేశారు. మరోవైపు, కన్జర్వేటివ్ పార్టీ అధినేత, ప్రధాని బోరిస్ జాన్సన్ భారతీయులను ఆకర్షించేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరించారు. తన క్యాబినెట్‌లో కీలకమైన హోంశాఖ మంత్రిగా వ్యవహరిస్తున్న భారత సంతతికి చెందిన ప్రీతీపటేల్‌తో కలిసి వాయవ్య లండన్‌లో ప్రసిద్ధ స్వామి నారాయణ్ ఆలయాన్ని సందర్శించారు. నవభారత్ నిర్మాణం కోసం ప్రధాని మోదీతో కలిసి పనిచేస్తానని హామీ ఇచ్చారు. దీంతో ప్రవాస భారతీయులు కన్జర్వేటివ్ పార్టీకి మద్దతుగా నిలిచారు.

# పరశురామ్ దర్శకత్వంలో..


పరశురామ్, నాగచైతన్య

నాగచైతన్య కథానాయకుడిగా పరశురామ్ దర్శకత్వంలో ఓ చిత్రం రూపొందనుంది. 14రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మించనున్నారు. నాగచైతన్య 20వ చిత్రంగా తెరకెక్కించబోతున్నామని, ఈ సినిమాకు సంబంధించిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాల్ని త్వరలో తెలియజేస్తామని చిత్రబృందం ప్రకటించింది. 'గీతగోవిందం' వంటి భారీ విజయం తర్వాత పరశురామ్ దర్శకత్వం వహించబోతున్న సినిమా ఇదే కావడం విశేషం.

# చావు కబురు చల్లగా


కార్తికేయ

కార్తికేయ కథానాయకుడిగా 'చావు కబురు చల్లగా' పేరుతో గీతా ఆర్ట్స్2 సంస్థ ఓ చిత్రాన్ని రూపొందించనుంది. కౌశిక్ పెగళ్లపాటి దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. వచ్చే ఏడాది సెట్స్‌మీదకు వెళ్లనుంది. ఈ చిత్రంలో కార్తికేయ బస్తీ రాజుగా విభిన్నమైన పాత్రలో కనిపించబోతున్నాడని దర్శకుడు తెలిపారు. ఈ చిత్రానికి సమర్పణ: అల్లు అరవింద్, నిర్మాత: బన్నీవాసు, సహనిర్మాత: సునీల్‌రెడ్డి.


రాజ్‌కుమార్, లావణ్యత్రిపాఠి, ఠాగూర్ మధు, నిఖిల్, సంతోష్, సత్య

# నిజం చెప్పడం విప్లవం

'మా సినిమా ఎన్నోసార్లు వాయిదా పడ్డప్పటికీ చివరకు అంతా మంచికే జరిగింది. గొప్ప విజయాన్ని అందుకున్నాం. 14రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా 21.6కోట్ల గ్రాస్‌ను రాబట్టింది' అని అన్నారు యువహీరో నిఖిల్. ఆయన కథానాయకుడిగా నటించిన 'అర్జున్ సురవరం' ఇటీవలే ప్రేక్షకులముందుకొచ్చింది. టి.సంతోష్ దర్శకుడు. రాజ్‌కుమార్ నిర్మాత. శుక్రవారం సక్సెస్ పార్టీని నిర్వహించారు. నిఖిల్ మాట్లాడుతూ 'ఈ సినిమా విషయంలో చిరంజీవిగారు అందించిన సహకారం మరువలేనిది. సినిమాకు తొలి ప్రేక్షకుడు, సమీక్షకుడు, ప్రమోటర్ ఆయనే. మీడియా కూడా చక్కటి పబ్లిసిటీతో తోడ్పాటునందించింది. దర్శకుడు సంతోష్‌తో త్వరలో మరో సినిమా చేయాలనుకుంటున్నా' అన్నారు. 'మోసం విశ్వవ్యాప్తం అయినప్పుడు నిజం చెప్పడం విప్లవాత్మకమైన చర్య' అని జార్జ్ ఆర్వెల్ చెప్పిన కొటేషన్ ఈ సినిమాకు స్ఫూర్తి. మా టీమ్ అందరికి కృతజ్ఞతలు' అని నిర్మాత తెలిపారు. తమ కష్టం ఫలించిందని, విజయంలో భాగమైన అందరికి కృతజ్ఞతలని దర్శకుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిత్ర సమర్పకులు ఠాగూర్ మధు, కథానాయిక లావణ్య త్రిపాఠి, నిర్మాతలు సుధాకర్‌రెడ్డి, సునీల్‌నారంగ్, అభిషేక్ నామా, అభిషేక్ అగర్వాల్‌తో పాటు చిత్రబృందం పాల్గొన్నారు.







